

RNI NO. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY
నిజం మా విజన్

తెలుగు దినపత్రిక

17వ వసంతంలోకి దిగ్విజయంగా..



**అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను...**

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణ పత్రిక"కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : 9177006871 - 8919586239



కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 263 | ఎడిటర్ : బి. వెంకటేశం | గురువారం,డిసెంబర్, 26, 2024 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-





## కావాలనే బీజేపీ కుట్రలు చేస్తుంది : అతిషి

న్యూఢిల్లీ, డిసెంబర్ 25 : కావాలనే బీజేపీ కుట్రలు చేస్తుందని, పత్రికల్లో వచ్చిన పబ్లిక్ నోటీసులు తప్పుడువని, అదంతా బీజేపీ కుట్ర అని ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషి అన్నారు. ఆప్ ప్రభుత్వాన్ని బ్లేమ్ చేయడం కోసం బీజేపీ నేతలు కొంతమంది అధికారులపై ఒత్తిడి తెచ్చి ఆ పబ్లిక్ నోటీస్లు వచ్చేలా చేశారని ఆమె ఆరోపించారు. మహిళా సమ్మాన్ యోజన, వృద్ధులకు ఉచిత వైద్యం అందించే సంజీవని యోజన పథకాలను నోటిపై చేయలేదని ఇవాళ ఢిల్లీ ప్రభుత్వం పబ్లిక్ నోటీస్ రిలీజ్ చేసింది. ఆ నోటీస్ ఢిల్లీలోని అన్ని ప్రధాన పత్రికల్లో అచ్చయ్యింది. దాంతో ఎన్నికల్లో ఓట్ల కోసం హామీలు ఇచ్చిన కేజ్రీవాల్.. ఇప్పుడు వాటిని తుంగలో తొక్కుతున్నారని, మహిళా సమ్మాన్ యోజన పథకాన్ని నోటిపై చేయలేదని ఆప్ సర్కారు పబ్లిక్ నోటీస్ ఇవ్వడం ద్వారా ప్రజలకు ఇచ్చిన మాట తప్పిందని బీజేపీ నేతలు విమర్శించారు. ఈ నేపథ్యంలో ఈ అంశంపై ఢిల్లీ సీఎం అతిషి స్పందించారు. బుధవారం వార్తా పత్రికల్లో అచ్చయిన పబ్లిక్ నోటీస్లు తప్పుడువి.




## అటల్ బిహారీ వాజ్‌పేయి నాణెన్ని విడుదల చేసిన ప్రధాని మోదీ

### వాజ్‌పేయికి ఘన నివాళులర్పించిన రాష్ట్రపతి, ప్రధాని ప్రముఖులు

న్యూఢిల్లీ, డిసెంబర్ 25 : దివంగత ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి 100వ జయంతి ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రత్యేక నాణేన్ని విడుదల చేశారు. వాజ్‌పేయి వందవ జయంతి సందర్భంగా రూ.100 స్మారక నాణే న్ని రిలీజ్ చేశారు. అంతేకాకుండా స్టాంప్‌ను కూడా మోదీ విడుదల చేశారు. మరోవైపు వాజ్‌పేయి 100వ జయంతి సందర్భంగా ఇవాళ ఢిల్లీలోని సదైవ్ అటల్ స్మారకం వద్ద నేతలు పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళి అర్పించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము,ఉపరాష్ట్రపతి ధన్‌కడ్, స్పీకర్ ఓం బిర్లా , ప్రధాని మోదీ,అమిత్ షా,జేపీ నడ్డా, హెచ్‌డీ కుమారస్వామి ఇతర కేంద్ర మంత్రులు, కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే, ఏపీ సీఎం చంద్రబాబు సహా పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, బీజేపీ నేతలు వాజ్‌పేయికి నివాళి అర్పించారు.




## మొజాంబిక్‌లో చెలరేగిన హింస

### –21 మంది మృతి

మ్యాపుటు (మొజాంబిక్) : తూర్పు ఆఫ్రికా దేశమైన మొజాంబిక్‌లో హింస చెలరేగింది. ఈ హింసాత్మక ఘనటల్లో 21మంది వరకు మృతి చెందారు. పదుల సంఖ్యలో గాయపడ్డారు. ఈ ఏడాది అక్టోబర్ 9వ తేదదీన జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో ఫ్రీలిమో పార్టీ అధ్యక్ష అభ్యర్థి డేనియల్ చాపో ఘన విజయం సాధించారు. ఈ ఎన్నిక వివాదాస్పదమైంది. దీనిపై ఓటమి చెందిన అధ్యక్ష అభ్యర్థి వెనాన్సియో సుప్రీం కోర్టుకు వెళ్లారు. కోర్టు చాపో ఎన్నిక సరైనదేనంటూ తాజాగా తీర్పునివ్వడంతో వెనాన్సియో మద్దతుదారులు హింసకు పాల్పడ్డారు. మొత్తం 236 హింసాత్మక ఘటనలు జరిగాయి. మృతిచెందిన 21 మందిలో ఇద్దరు పోలీసులున్నారు. ఆందోళనకారులు చాలా వాహనాలకు నిప్పంటించడంతో ఉద్రిక్తత నెలకొంది. రాజధాని మ్యాపుటులో అల్లరిమూకలు షాపులు దోచుకున్నారు. హింసకు భయపడి రాజధాని నగరం నుంచి ప్రభుత్వ అధికారులు పారిపోయినట్లు తెలుస్తోంది. కోర్టు తీర్పు నేపథ్యంలోనే %౫% ఆందోళనలతోపాటు దోపిడీలు జరుగుతున్నాయని మొజాంబిక్ తాత్కాలిక మంత్రి పాస్కోల్ రోండా ధ్రువీకరించారు.

## మాది పేదల సంక్షేమ ప్రభుత్వం..



### మెదక్ చర్చి తెలంగాణకే గర్వకారణం
### ఆకలి తీర్చిన ఆలయ స్ఫూర్తిగా పథకాల అమలు
### ఇందిరమ్మ ఇళ్లలో దళిత, గిరిజన, క్రైస్తవులకు ప్రాధాన్యం
### - ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

మెదక్,డిసెంబర్, 26,తెలంగాణ పత్రిక : కాంగ్రెస్ పేదల సంక్షేమ ప్రభుత్వం అని, ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ రాష్ట్రాన్ని సంక్షేమ పథంలో ముందుకు తీసుకెళ్తున్నట్లు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దామోదర్ రాజనర్సింహ, కొండా సురేఖ, ఎమ్మెల్యేలు మైనంపల్లి రోహిత్ రావు, లక్ష్మీకాంతరావు, సంజీవరెడ్డిలతో కలిసి మెదక్ జిల్లాలో పర్యటించారు. క్రిస్మస్ పర్వదినాన్ని, మెదక్ చర్చి శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని మెదక్ చర్చిని సందర్శించారు. చర్చి నిర్వాహకులు రెడ్ కార్పెట్ వేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించగా, ఇంచార్జి బిషప్ రెవరెండ్ రుబెన్ మార్క్, ప్రిస్బిటర్ ఇంచార్జి శాంతయ్య గురువులు ప్రార్థన చేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. క్రిస్మస్ పండుగను, ఆలయ శతాబ్దిఉత్సవాలను పురస్కరించుకుని మెదక్ చర్చి ప్రాంగణానికి పార్టీ అధ్యక్షుడు, మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి విచ్చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. క్రిస్మస్ వేడుకల్లో భాగంగా మెదక్ చర్చికి వేలాదిగా తరలివచ్చిన ప్రతీ ఒకరికి శుభాకాంక్షలు తెలియజేశారు.

వందేళ్ల క్రితం కరువును నిర్మూలించేందుకు, పనికి ఆహార పథకంతో ప్రజలకు పని కల్పించి భోజనం పెట్టాలనే గొప్ప ఆలోచనతో దేవాలయం నిర్మించినట్లు తెలిపారు. దేశంలోనే గొప్పదేవాలయంగా ఫరిడవిలుతున్న మెదక్ చర్చి తెలంగాణకే గర్వకారణం అని కొనియాడారు. దేశ స్థాయిలో గుర్తింపు తీసుకువచ్చిన ఆలయాన్ని భవిష్యత్లో మరింత అద్భుతంగా తీర్చిదిద్దడానికి సహకరించాలని స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మైనంపల్లి హన్మంతరావు చెప్పడంతో అభివృద్ధికిఅవసరమైన నిధులను విడుదల చేయడం జరిగిందన్నారు. చర్చిలో మంచిఅనుబంధం ఉందని, పీసీసీఅధ్యక్షుడి హెూదాలో ఉన్నప్పుడు మెదక్‌చర్చిని దర్శించు కొని మళ్ళీ ఏడాదికి సీఎం హెూదాలోచర్చికి వస్తాను అని చెప్పడం జరిగిందన్నారు. అప్పుడేరాష్ట్రంలో పేదల ప్రభుత్వం వస్తుందని చెప్పడం జరిగిం దని గుర్తు చేశారు. వందేళ్ల ఉత్సవాలు, క్రిస్మస్ సందర్భంగా భక్తులతో కలిసి పండుగ జరుపుకో వాలని ఇక్కడికి రావడం జరిగిందన్నారు. పేదల ప్రభుత్వంలో రైతులకు ఉచిత కరెంట్, ఇందిరమ్మ ఇల్లుదళిత క్రైస్తవులు,గిరిజనులకుఇవ్వడం జరుగుతుందన్నారు. ఉచిత వైద్యాన్ని 10లక్షలతో, 200 యూనిట్ల ఉచిత క రెంట్, 500 బోనస్ ఇస్తున్నట్లు తెలిపారు.

## శబరిమలకు పోటెత్తుతున్న భక్తులు...

### మకరజ్యోతి నాటికి పెరగనున్న సంఖ్య




తిరువనంతపురం,డిసెంబర్25 : శబరిమలలో అయ్యప్ప భక్తులు హరిహర సుతుడు అయ్యప్ప దర్శనం కోసం పోటెత్తుతున్నారు. రోజులో వేలాది మంది స్వాములు అయ్యప్పను దర్శనం కోసం బారులు తీరుతున్నారు. మకరజ్యోతికి ముందే దర్శనాలకు భక్తులు పోటెత్తారు. దీంతో పంబాతీరం భక్తజనసంద్రంగా మారింది. శబరిమలకు రికార్డు స్థాయిలో అయ్యప్ప భక్తులు పోటెత్తుతున్నారు. శరణుఘోషతో శబరిమల ప్రతిధ్వనిస్తోంది. కిలో మీటర్ల మేర క్యూ లైన్లు కిక్కిరిసిపోతున్నాయి. అయ్యప్ప దర్శనం కోసం 12 గంటలకు పైగా సమయం పడుతోంది.

## ఇస్రో మరో కీలక ప్రయోగం..!

### ఈ ఏడాది ఇదే ఆఖరి మిషన్..!





**ఢిల్లీ:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ మరో కీలక ప్రయోగం చేపట్టబోతున్నది. ఈ నెల 30న రాత్రి 9.30 గంటలకు పీఎస్ఎల్వీ సీ–60రాకెట్‌ని నింగిలోకి పంపనున్నది. సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్లోని తొలి ప్రయోగ వేదిక నుంచి ప్రయోగం చేపట్టనున్నది. ఈ రాకెట్ ద్వారా 400 కిలోల బరువుతో రూపొందించిన స్పాడెక్స్ అనే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన జంట ఉపగ్రహాలను నిర్దిష్ట కక్ష్యలో ప్రవేశపెట్టబోతున్నది. ఈ నెల 5న ఇస్రో విజయవంతంగా ప్రోబా–3 మిషన్‌ని విజయవంతంగా ప్రయోగించిన విషయం తెలిసిందే. పీఎస్ఎల్వీ సీ–59 రాకెట్ యూరోపియన్ స్పేస్ ఏజెన్సీకి చెందిన ప్రోబా–3 ఉపగ్రహాలను నిర్దేశిత కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. ఈ విజయవంతమైన ప్రయోగం తర్వాత, ఇస్రో ప్రస్తుతం పీఎస్ఎల్వీ సీ–60 ప్రయోగానికి పూర్తి స్థాయి సిద్ధమైంది. ప్రయోగంలో భాగంగా రాకెట్ అనుసంధాన పనులను ఇస్రో పూర్తి చేసింది. పీఎస్ఎల్వీ ఇంటిగ్రేషన్ ఫెసిలిటీ బిల్డింగ్‌లో అనుసంధాన పనులు పూర్తి చేసుకున్న రాకెట్‌ని షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చి.. ప్రయోగ వేదిక వద్దనున్న మొబైల్ సర్వీస్ టవర్కి తరలించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత రాకెట్ ఎంఎస్టీ వద్దకు చేర్చారు. రాకెట్ శిఖర భాగాన ఉపగ్రహాన్ని అమర్చి ప్రయోగానికి సిద్ధం చేయనున్నారు.

## అన్నిమతాలకు ప్రాధాన్యత పెంచిన ఘనత కేసీఆర్‌దే : ఎమ్మెల్యే జగదీశ్

సూర్యాపేట : యేసుక్రీస్తు బోధనలు అందరికీ ఆదర్శనీయమని.. అందరి ప్రార్థనలు ఫలించి ప్రశాంతంగా జీవించాలని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని నిర్మల మాతా చర్చ్, సిల్వి సిలోయం చర్చ్, గ్రేస్ చర్చ్, మన్నా చర్చ్, సెయింట్ బాప్టిస్ట్ చర్చిలలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలకు ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ.. అన్ని మతాల ప్రధాన పండగలను అధికారికంగా నిర్వహిస్తూ వాటి ప్రాధాన్యత పెంచిన ఘనత కేసీఆర్‌దే అని స్పష్టం చేశారు. గత పదేండ్లుగా ఆయా మతాల ప్రధాన పండుగలను అధికారికంగా నిర్వహించుకుంటూ మరింత ఐక్యతను పెంచుకున్నామన్నారు. క్రిస్మస్, రంజాన్, దసరా పండుగలకు ప్రత్యేక విందులు, దుస్తులు, సామాగ్రిని పంచుతూ గంగా, జమున, తహజీబ్‌లకు నిలయంగా తెలంగాణ సమాజాన్ని తయారు చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. అన్ని మతాల ఆశీర్వాదాలు ప్రజలందరిపై ఉండి తెలంగాణ సమాజం మరింత అభివృద్ధి పథంలో నడవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

## అబద్ధాల్లో కాంగ్రెస్ కు ఆస్కార్ అవార్డు ఇవ్వొచ్చు



### అంబేద్కర్ ను అవమానించిన పార్టీ కాంగ్రెస్సే కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్

హైదరాబాద్,డిసెంబర్, 26,తెలంగాణ పత్రిక : రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ ను అడుగడుగునా అవమానించిన పార్టీ కాంగ్రెస్, నేడు ఆయన పై మొసలి కన్నీరు కార్చడం విడ్డూరమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ విమర్శించారు. అబద్దాలను ప్రచారం చేయడంలో కాంగ్రెస్ గోబెల్స్ ను మించి పోయిందని, అబద్దాల్లో ఆస్కార్ అవార్డు ఇవ్వాల్సి వస్తే.. అది కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని ఎద్దేవా చేశారు. అంబేద్కర్ గురించి మాట్లాడుతున్న కాంగ్రెస్ హయాంలో భారతరత్న అవార్డు అంబేద్కర్ కు ఎందుకు ఇవ్వలేదో సమాధానం చెప్పాలన్నారు. పార్టీ 1954 నుండి 1988 వరకు నెహ్రూ, ఇందిరా, కామరాజ్ సహా 21 మందికి భారతరత్న అవార్డును ప్రకటించారు. కానీ రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ కు మాత్రం ఇవ్వలేదు. ఆయన ఎందులో తక్కువ. ఆయన చేసిన తప్పేంది? అని ప్రశ్నించారు. వాజ్ పేయి జయంతి సందర్భంగా హైదరాబాద్ లోని నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు, బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ కె.లక్ష్మణ్, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్. కుమార్ తదితరులతో కలిసి మాజీ ప్రధాని వాజ్ పేయి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారితో కలిసి బీజేవైఎం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ ఏమన్నారంటే. మాజీ ప్రధానమంత్రి, భారతరత్న అటల్ బిహారీ వాజ్ పేయి జయంతి సందర్భంగా ఘనంగా కార్యక్రమాలు నిర్వహించుకోవడం సంతోషం. భారతదేశ వైభవాన్ని, నైతిక విలువలను ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పిన నేత వాజ్ పేయి. దేశ ప్రజలకు స్ఫూర్తి ప్రదాత వాజ్ పేయి. ప్రోక్రాన్ అణుపరీక్షలు, స్వర్ణ చతుర్భుజీ, గ్రామీణ సడక్ యోజన వారి చలువే. పార్లమెంట్ లో బలనిరూపణ విషయంలో అనేక మంది ఇతర పార్టీలో ప్రభుత్వానికి మద్దతిచ్చేందుకు సిద్ధంగా ఉన్నా, నీతి, నిజాయితీగా వ్యవహరించి పదవిని కోల్పోయిన మహనీయుడు వాజ్ పేయి. అంబేద్కర్ స్ఫూర్తితోవాజ్ పేయి నడిచారు. వాజ్ పేయి అడుగుజాడల్లో ఆయన ఆశయాలను తూ.చ తప్పకుండా అమలు చేస్తున్న వ్యక్తి ప్రధాని నరేంద్రమోదీజీ. అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న నాయకుడు. నాటి కేసీఆర్, నేటి రేవంత్‌డ్డి తెలంగాణ ప్రజలకు 70 ఎంఎం సినిమాలు, గ్రాఫిక్స్ చూపుతూ ప్రజలను మోసం చేస్తోందే తప్ప ఇచ్చిన హామీలను మాత్రం అమలు చేయడం లేదు. అంబేద్కర్ విషయంలో అబద్దాలను ప్రచారం చేస్తున్నారు. అబద్దాలను ప్రచారంచేయడంలో ఆస్కార్ ను మించి అవార్డు ఇవ్వాల్సి వస్తే అది కాంగ్రెస్ పార్టీకే దక్కుతుంది. అంబేద్కర్ ను అడుగడుగునా అవమానించి కాంగ్రెస్ పార్టీ. రెండు సార్లు లోక్ సభ ఎన్నికల్లో ఓడించేందు కు స్వయంగా నెహ్రూ ప్రచారం చేశారు. పార్లమెంట్ సెంట్రల్ హాల్లో అంబేద్కర్ చిత్ర పటాన్ని ఏర్పాటు చేసేందుకు కూడా అంగీకరించని దుర్మార్గపు పార్టీ కాంగ్రెస్ పార్టీ.

# గోపాలపురం డబ్ల్యు ఎమ్ ఈ చర్చి నందు ఘనంగా క్రిస్మస్ వేడుకలు




సూర్యాపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 25(తెలంగాణ పత్రిక ):ఏసుక్రీస్తు భోధనలు సర్వమానవాళికి ఆదర్శనీయమని గోపాలపురం డబ్ల్యు ఎమ్ ఈ చర్చి పాస్టర్ డాక్టర్ రెవరెండ్ జాన్ మార్క్ అన్నారు. ఏసుక్రీస్తు దావీదు నగరంలో ఊరి బయట గొడ్లపాక నందు జన్మించారని, ఆయన జననం ప్రపంచానికి శుభ సందేశాన్ని పంపించిందని ఆయన చెప్పారు. ఏసుక్రీస్తు తనను నమ్ముకుని జీవించే వారికి ఎటువంటి కష్టాలు రాకుండా కాపాడుతారని అన్నారు. ఈ సందర్భంగా పేదలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో క్రైస్తవులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 25 (తెలంగాణ పత్రిక) మీర్ పేట హౌసింగ్ బోర్డు కాలనీ డివిజన్ లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో భాగంగా చర్చ్ నీ సందర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు, క్రైస్తవ సోదర, సోదరీమణులకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రేమా భావాన్ని, సేవాతత్పరతను , క్షమా గుణాన్నీ బోధించిన క్రీస్తు జన్మదినం క్రైస్తవులకు అత్యంత సంతోషకరమైన రోజు అని పేర్కొన్నారు. కుటుంబ సమేతంగా సుఖసంతోషాలతో క్రిస్మస్ వేడుక జరుపుకోవాలని ఆకాంక్షించారు. యేసు క్రీస్తు దీవెనలు ప్రతి ఒక్కరికీ లభించాలని, అందరూ సంతోషంగా జీవించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు గుమ్మడి జంపాల్ రెడ్డి , పాస్టర్ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# మానవాళి శాంతి కోసం ఏసుప్రభు జన్మించినారు



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం. డిసెంబర్ 25. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని.నర్సాయిగూడెం గ్రామంలో. ఎస్టీ జాన్ చర్చి లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించినారు. ఈ క్రిస్మస్ వేడుక లో గుడి పెద్దలు.కాట జోజప్ప. పసల చిన్నయ్య. కాట ఇన్సెంట్. గుడిగ సాలయ్య. మాదాసు ప్రసాద్. గ్రామ పెద్దలు పసల ఇన్నయ్య .మాదాసు బాలశౌరి.కాట బాలరాజు. మాజీ సర్పంచ్ దామోదర్ మాజీ ఎంపీటీసీ పసల జ్యోతి విజయనందు క్రైస్తవ సోదరీ సోదరీమణులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలు

## హెూప్ పెంతుకోస్తు చర్చి పాస్టర్ అన్నెపాక రవికాంత్

సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక డిసెంబర్ 25 సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ లో హెూప్ పెంతుకోస్తు చర్చి నందు పాస్టర్ రవికాంత్ ఆధ్వర్యంలో ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాస్టర్ రవికాంత్ మాట్లాడుతూ సర్వ మానవాళికి ఏసుక్రీస్తు జీవితం ఆదర్శమని అన్నారు. ఆయన బోధనల ఆధారంగా జీవితాల్లో చీకటిని తొలగించి వెలుగును నింపుతాయని కేక్ ని కట్ చేసి క్రీస్తు జన్మదిన వేడుకలు నిర్వహించి ప్రజలందరికి శుభాకాంక్షలు తెలిపారు.నూతన సంవత్సర క్యాలెండర్ ను సంఘ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు క్రిస్మస్ కానుకగా పేదలకు చీరలు అందజేశారు. సండే స్కూల్ పిల్లలు క్రీస్తు జన్మించిన విధానమును నృత్యము ద్వారా చక్కగా ప్రదర్శించారు ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు ఏసుదాసు, పెండెం సైదులు (మోషే). సుమన్, సత్యానందం శ్రీను రవీంద్ర చిట్టిబాబు యాకోబు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# నకిలీ ఉద్యోగులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

**-బోగస్ సర్టిఫికెట్లతో నియామకమైన లేదా ప్రమోషన్ పొందిన ఉపాధ్యాయులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి- సర్టిఫికెట్ల వెరిఫికేషన్ సమయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులు- గతంలోనూ బోగస్ సర్టిఫికెట్లతో అర్హులకు అన్యాయం . - తీరుమారని అధికారులు...- ప్రశ్నార్థకమవుతున్న అధికారుల సమర్థత- భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన తగిన చర్యలు తీసుకోవాలి...- టిపిటిఎఫ్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్, ప్రధాన కార్యదర్శి నరసింహారాజు డిమాండ్.**





కేసముద్రం ప్రతినిధి, డిసెంబర్ 25( తెలంగాణ పత్రిక):బుధవారం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ పత్రికా ప్రకటన చేశారు...డీఎస్సీ-2024లో హిందీ ఉపాధ్యాయులు(లాంగ్వేజ్ పండిట్లు)గా నియమితులైన ఏడుగురిని కొన్నాళ్లకు అర్హులు కాదని నిర్ధారించి తొలగించడం తెలిసిందేనని వారు అన్నారు. అలాగే ఎస్జీటీ ఉపాధ్యాయులకు స్కూల్ అసిస్టెంట్(స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లు)లుగా పదోన్నతులు ఇచ్చేందుకు ఖమ్మం జిల్లాలో నిర్వహించిన కౌన్సిలింగ్ లో 21పోస్టులకు ఏడుగురే దరఖాస్తు చేసుకోగా సర్టిఫికెట్ల పరిశీలన అనంతరం అందరూ అర్హులేనని అధికారులు పదోన్నతులు ఇచ్చారానన్నారు.అందులో నలుగురు అనర్హులని చెబుతూ వారిని రివర్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారని వివరించారు.సర్టిఫికెట్ల వెరిఫికేషన్ సమయంలో అధికారులు అప్రమత్తతో వ్యవహరిస్తే ఈ నకిలీల ఆటలు సాగేవి కావని అన్నారు.గతం నుండి ప్రమోషన్ల సమయంలో నకిలీ మెడికల్ సర్టిఫికెట్లు తేవడం వాటితో ప్రమోషన్లు పొందడం ఆనవాయితీగా మారిందని తద్వారా నిజమైన అర్హులు ఎంతో నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఆదిలోనే ఈ నకిలీ ధ్రువపత్రాలు సమర్పిస్తున్న వారిపై కఠినచర్యలు తీసుకుని ఉంటే ఇవి పునరావృతం అయ్యేవి కావనీ , విద్యాశాఖ కూడా అప్రతిష్ట పాలు అయ్యేది కాదని అన్నారు. " చేతులు కాలాక -ఆకులు పట్టుకున్నట్లు " అన్న చందంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఎద్దేవా చేశారు. తప్పులు చేసే వారిపట్ల ప్రభుత్వం సింహస్వప్నంల ఉండాలే తప్ప ఉదాసీనంగా వ్యవహరించరాదని సూచించారు.లక్షల్లో ఉన్న ఉపాధ్యాయుల లో "మనం తప్పు చేస్తే శిక్షించబడతాము " అనే భయాన్ని తేగలిగితే తప్ప ఈ అక్రమాలను ఆపలేమని సూచిస్తూ, బోగస్ సర్టిఫికెట్లు తెస్తున్న,అక్రమాలకు పాల్పడుతున్న, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న, వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తూ కఠినంగా శిక్షించాలని సురేందర్ డిమాండ్ చేశారు.

# గజ్వేల్ లో ఘనంగా తులసి దివస్ వేడుకలు

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 25, (తెలంగాణ పత్రిక):తులసి దివస్ పురస్కరించుకొని గజ్వేల్ లో బుధవారం శ్రీ అయ్యప్ప దేవాలయంలోని తులసి వనంలో తులసి మొక్కలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, అయ్యప్ప దేవాలయం కమిటీ అధ్యక్షుడు ఎర్రం శ్రీనివాస్ గురుస్వామి, వాసవి ఉపాసకుడు వంగపల్లి అంజయ్య స్వామిలు మాట్లాడుతూ తులసి మొక్కను పూజిస్తే మహా పుణ్యం లభిస్తుందని, అయ్యప్ప దేవాలయంలో తులసివనం ఏర్పాటుచేసి నిత్యం పూజలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. తులసి దివస్ సందర్భంగా తులసి మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయం అని, ప్రతి సంవత్సరం డిసెంబర్ 25న తులసి దివస్ వేడుకలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరు దైవభక్తి కలిగి ఉండాలని తులసి మొక్కకు ప్రతిరోజు పూజలు నిర్వహించి ధన్యులు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప దేవాలయం



కమిటీ సభ్యులు, నాయకులు ఏంబరి రామచంద్రం, రవీందర్, ఆర్కే శ్రీనివాస్, గంగిశెట్టి వెంకటేశం, ఉమేష్, కైలాస ప్రశాంత్, సంతోష్, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# మనుస్మృతిని దగ్ధం చేద్దాం.. సమానత్వాన్ని చాటుదాం.. మనుదర్మం అమలు కాదు.. రాజ్యాంగం అమలు చేయాలి..

## - డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండస్వామి

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 25, (తెలంగాణ పత్రిక): మనుధర్మశాస్త్రం ముసుగులో రాజ్యాంగంపై విషప్రచారాన్ని తరిమికొట్టాలని 98వ మనుస్మృతి దహన దినోత్సవంలో బాగంగా బుధవారం అనంతరావుపల్లిలో మనుస్మృతి దగ్ధం చేసిన సందర్భంగా డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామాయణంలో శంబుకుడు శూద్రులకు చదువు నేర్పుతున్నడని బ్రహ్మణులు ఫిర్యాదు చేస్తే రాముడు శంబుకుని తలనరికాడన్నారు. విలు విద్యలో అర్జునుడిని మించి పోయినందుకు గురువు కాని గురువు ద్రోణాచార్యుడు ఏకలవ్యుని బొటన వేలును గురుదక్షిణగా తీసుకున్నడన్నారు. ప్రతిభ ఉంటే మనువాదులకే ఉండాలి తప్పా శూద్ర, అతిశూద్ర బహుజన సమాజానికి మనుధర్మ శాస్త్రం ప్రకారం ఉండకూడదన్నారు. బారతదేశంలో తరతరాలుగా మానవహక్కులను మనుధర్మ శాస్త్రం హరించిందన్నారు. ఈ శాస్త్రం ప్రకారం కుక్కలకు, పశువులకు మంచినీరు తాగడానకి ప్రవేశం ఉన్నదికాని సాటి మనిషికి లేని విధంగా మనుధర్మం శాస్త్రం చేసిందన్నారు. ఇటువంటి మనుధర్మ శాస్త్రాన్ని బాబా సాహెబ్ అంబేద్కర్ 1927 డిసెంబర్ 25న మనుధర్మాన్ని



దగ్ధం చేసి మనువాదుల నుండి మహజనులకు విముక్తి కలిగించాడన్నారు. రాజ్యాంగం ప్రకారం కేంద్రమంత్రులైనవారు రాజ్యాంగం మీద ప్రమాణం చేసి ప్రజలందరికి సమానంగా చూస్తామని బాసచేసిన మంత్రులే ముఢనమ్మాకాలను పాటిస్తూ మనువాదాన్ని ఆచరిస్తున్నరన్నారు. విటిని నిలదీయాల్సిన బహుజన నాయకులు సైతం వారికి వంతపాడుతూ మన కంట్లో మనమే పొడుచుకోకుండా శత్రువుపై యుద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దళిత యువనాయకులు కొప్పురవి, దాసరి రజినికాంత్, గొల్ల మల్లయ్య, దార రాజు, గద్ద స్వామి, దాసరి కోటయ్య, గద్ద భూమవ్వ, పైడి లక్ష్మినర్సు, దార నాగరాజు, పెర్క కరుణాకర్, గద్దరాజు, సిద్దం కనుకరాజు, దార నాని, దార పవన్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లె రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో అటల్ బిహారీ వాజ్ పేయి శతజయంతి ఉత్సవాలు

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 25, (తెలంగాణ పత్రిక):పార్టీ కంటే దేశమే ముఖ్యమన్న జాతీయ వాది, మాతృభూమికి తన జీవితాన్ని అంకితం చేసి, దేశాభివృద్ధికి బాటలు పరిచిన నాయకుడు అటల్ బిహార్ వాజ్ పేయి అని మనోహరాబాద్ మండల్ ఇన్చార్జ్, సిద్దిపేట జిల్లా బీజేపీ నాయకులు పల్లె రమేష్ యాదవ్ అన్నారు. అటల్ బిహారీ వాజ్ పేయి శత జయంతి ఉత్సవాల సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తూ ములుగు మండలంలోని ఆర్వీఎం ఆస్పత్రిలో రోగులకు బ్రెడ్లు, పండ్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచానికి భారత్ శక్తిని చూపించిన మహనీయుడు అటల్ బిహారీ వాజ్ పేయ్ అని తెలిపారు. భారతదేశంలో అటల్ బిహారీ వాజ్ పేయి జన్మదినాన్ని సుపరిపాలన దినోత్సవంగా జరుపుకుంటారని, భారతీయ జనతా పార్టీ మొదటి నాయకుడు అటల్ బిహారీ వాజ్ పేయి మూడుసార్లు భారతదేశ అధ్యక్షునిగా పనిచేశారని తెలిపారు. అతని పదవీకాలంలో కిసాన్ క్రెడిట్ కార్డ్, సర్వ శిక్ష అభియాన్, ప్రధానమంత్రి గ్రామ్ సడక్ యోజన, జాతీయ గ్రామీణ



ఆరోగ్య కార్యక్రమాలు జరిగాయని, ఈ కార్యక్రమాలతో దేశ ప్రజలకు ఎంతో లబ్ది చేకూరిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కట్ట భాగ్యలక్ష్మి, మండల ఉపాధ్యక్షుడు పుల్ల బోయిన బాబు, ములుగు మండల బూతు అధ్యక్షుడు గంగల బోయిన శ్రీకాంత్ ముదిరాజ్, జప్తి సింగాయిపల్లి బూత్ అధ్యక్షుడు ఉప్పల అర్విన్, లక్ష్మక్కపల్లి బూత్ అధ్యక్షుడు లక్ష్మీనరసింహ, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి జగన్ తదితరులు పాల్గొన్నారు.

# సెంట్ పీటర్స్ టాలెంట్ స్కూల్లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు




గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 25, (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలో క్రిస్మస్ సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని తూప్రాన్ రోడ్లో గల సెంట్ పీటర్స్ టాలెంట్ స్కూల్ ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో క్రిస్మస్ సెలబ్రేషన్స్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా చిన్నారులు నృత్య ప్రదర్శన, ఆటలు పాటలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ క్రిస్మస్ పర్వదినం సందర్భంగా విద్యార్థులకు ఉపాధ్యాయులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. మానవత్వాన్నిచాటే ఏసుక్రీస్తు బోధనలు ప్రపంచాన్ని ఎంతగానో ప్రభావితం చేశాయన్నారు. క్షమాగుణం, శాంతి, కరుణ,సహనం, ప్రేమతో జీవించిన క్రీస్తు జీవనగమనం, నేటికీ అందరికీ ఆచరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఫాదర్ ఫీలిక్స్, రజిని కరస్పాండెంట్, సీనియర్ ఉపాధ్యాయులు, పిఈటి, యాజమాన్యం, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన కొమ్ము విజయకుమార్



కొండపాక, డిసెంబర్ 25, (తెలంగాణ పత్రిక):కొండపాక మండల కేంద్రానికి చెందిన జంజరపు దుర్గయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించడం అత్యంత బాధాకరం అని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కొమ్ము విజయ్ కుమార్ అన్నారు. బుధవారం విజయ్ కుమార్ తో పాటు ఎన్ఎస్యుఐ రాష్ట్ర కార్యదర్శి ప్రశాంత్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అనిల్ రెడ్డిలు కల్సి దుర్గయ్య కుటుంబాన్ని పరామర్శించి బాధిత కుటుంబసభ్యులకు పది వేయిల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, దుర్గయ్య కుటుంబం మనోధైర్యంతో ఉండాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఏర్పుల మల్లేశం, ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు రవీందర్ గౌడ్, జంజరపు నర్సిములు, ఎన్ఎస్యుఐ జిల్లా కార్యదర్శి కొమ్ము బాను చందు, నాయకులు శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు

# గాడిపల్లి శ్రీనివాస్ స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 25, (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో బుదవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గాడిపల్లి శ్రీనివాస్ స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం వైభవంగా నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు మహా అన్న ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, ఆలయ కమిటీ చైర్మన్ ఎర్రం శ్రీనివాస్ గురు స్వామి, గాడి పల్లి శ్రీనివాస్ గురు స్వామిలు మాట్లాడుతూ, అయ్యప్ప స్వామి కరుణా కటాక్షాలతో అందరూ బాగుండాలని, అయ్యప్ప మాల ధారణ శ్రేష్టమని, అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమం వైభవంగా నిర్వహించడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప దేవాలయం ఆలయ కమిటీ సభ్యులు, పద్మశాలి సంఘం గజ్వేల్ పట్టణ అధ్యక్షుడు రాజారామ్, ఆర్యవైశ్య సీనియర్ నాయకులు కొమరవెల్లి సుధాకర్, నోముల మహేందర్, వినయ్ భాస్కర్, అయ్యప్ప స్వాములు, మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా క్రిస్మస్ ఆరాధన



మునగాల - ప్రతినిధి, డిసెంబర్ 25, ( తెలంగాణ పత్రిక )పర్వదినాన్ని బుధవారం క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. క్రీస్తు పుట్టిన శుభసందర్భంగా మునగాల మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో చర్చిల్లో తెల్లవారుఝామున, మధ్యాహ్నాం ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. యేసుక్రీస్తు పుట్టుకతో లోకానికి వెలుగు వచ్చిందని కొవ్వొత్తులు చేతపట్టి పాటలు పాడుతు వీధుల్లో తిరిగారు. అనంతరం చర్చిల్లో పాస్టర్లు క్రీస్తు సందేశాలను వినిపించారు. మండల కేంద్ర పరిధిలోని పెనుయేలు వర్షిప్ సెంటర్ లలో బిషప్ డా జె సుదర్శనం, పాస్టర్ జె.జె.సామ్యూల్ సన్, యం రాజేష్, జె సమూయేలు ఆదివారం దైవసందేశాలు అందించారు. పాపులను రక్షించేందుకు యెూహెూవా దేవుడు ఆజ్ఞమేరకు పరిశుద్ధాత్మ వరంతో కన్యయైన మరియమ్మకు క్రీస్తు జన్మించాడని సంఘ పాస్టర్లు బోధించారు. ప్రతివ్యక్తి క్రీస్తు ఆజ్ఞలను పాటించాలన్నారు. పలు చర్చిల్లో భక్తులు సహంపంక్తి భోజనాలు జరుపుకున్నారు.

# అయ్యప్ప పడిపూజ లో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ సింబల్ 25( తెలంగాణ పత్రిక)మీర్ పేట హౌసింగ్ బోర్డు కాలనీ డివిజన్ పరిధిలో గల కైలాసగిరి అయ్యప్ప సేవాసమితి అద్వర్యం లో మల్లికార్జున స్వామి ఆలయంలో నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజలో పాల్గొన్న ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి డివిజన్ అధ్యక్షులు పోలపాక అంజయ్య ,ఉదయ్ కిరణ్ స్వామి ,అనిల్ గుప్తా , సమ్మయ్య , యాకయ్య,వెంకట్ హర్ష రెడ్డి తదితరులు పాల్గొన్నారు,



# సంపాదకీయం

## ప్రభుత్వ విద్యుత్ రంగాన్ని కాపాడుకోవాలి

ఆధునిక సమాజంలో విద్యుత్ ఒక నిత్యావసర సరుకుగా మారింది. కార్పొరేట్ సేవలో మునిగి తేలుతున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం దీన్ని ఒక ఫక్తు వ్యాపార సరుకుగా మార్చేసి, సిరులు సృష్టించే సంస్థలుగా విద్యుత్ సంస్థలను తయారు చేస్తోంది. దీనికనుగుణంగా చట్టాలను సైతం మార్చేయడానికి శత విధాలా ప్రయత్నిస్తోంది. తన కార్పొరేట్ అనుకూల సంస్కరణలు చేపట్టాలని రాష్ట్రాలపై ఒత్తిడి తెస్తోంది. దేశమంతా ఒకే చట్టం తీసుకొచ్చి మొత్తం విద్యుత్ రంగాన్ని కార్పొరేట్ల చేతుల్లో పెట్టడం కోసం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వాలతో డిస్ట్రిబ్యూషన్ కంపెనీలను, విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు, ట్రాన్స్‌మిషన్ లైన్స్‌ను పూర్తిగా దేశ విదేశీ కార్పొరేట్ శక్తులకు అప్పగించాలని, సోలార్ విద్యుత్ పేరుతో రాష్ట్ర ప్రభుత్వాలతో తప్పుడు ఒప్పందాలు చేయించి, కార్పొరేట్ సంస్థలకు ధారాదత్తం చేయాలని చూస్తోంది. అదానీ విద్యుత్ కుంభకోణం నేపథ్యంలో నేడు విద్యుత్ రంగం, ఒప్పందాలు మరోసారి చర్చనీయాం శం అయ్యాయి. విద్యుత్ రంగంపై కేంద్రానికి పూర్తి నియంత్రణ, ప్రైవేటీకరణ లక్ష్యాలతో మోడీ ప్రభుత్వం విద్యుత్ చట్టం 2003కు సవరణలు చేయడానికి గత నాలుగేళ్లుగా శతవిధాలా ప్రయ త్నాలు చేస్తోంది. విద్యుత్ ఉద్యోగులు, రైతుల పోరాటం, వామపక్షాల వ్యతిరేకతతో ఇది చట్ట రూపం దాల్చలేదు. అయితే కేంద్ర కనుసన్నలలో మన రాష్ట్రంతో పాటు మరికొన్ని బిజెపి పాలిత రాష్ట్రాలు ఈ దిశలో విద్యుత్ రంగంలో పూర్తి ప్రైవేటీకరణ విధానాల అమలుకు పూనుకున్నాయి. తాజాగా అన్ని విధాలా అత్యుత్తమ సామర్థ్యం కలిగిన చండీగఢ్ విద్యుత్ సంస్థను కారు చౌకగా రూ.174.63 కోట్లకు వేలం పాట పెట్టారు. సంస్థ భూములను, ఆస్తులను నెలకు ఒక్క రూపాయి అద్దెగా చెల్లించి వాడుకోవడానికి అనుమతి ఇస్తున్నారు. విద్యుత్ పంపిణీలో ఏ మాత్రం అనుభవంలేని ఎమినెంట్ ఎలక్ట్రిసిటీ లిమిటెడ్ (ఇ.ఇ.డి.యల్)కు ధారాదత్తం చేయడానికి పూనుకుంది. ఈ కంపెనీ ఎలక్టోరల్ బాండ్ల రూపంలో బిజెపి కి కోట్లాది రూపాయలు విరాళంగా ఇచ్చింది. ఇది ప్రజలను దోచుకునే పన్నాగమని గ్రహించిన చండీగఢ్ విద్యుత్ రంగ కార్మికులు జరగనున్న నష్టాన్ని తెలియ చేసేందుకు ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఆందోళనను ఉధతం చేశారు. ప్రభుత్వం ఆందోళన చేస్తున్న కార్మికుల మీద 'ఎస్మా' చట్టాన్ని ప్రయోగించింది. అయినా బెదరక కార్మికులు పోరాటాన్ని కొనసాగిస్తున్నారు. ఉత్తరప్రదేశ్‌లో ఆగ్రా, వారణాసి డిస్కంలను ప్రైవేటీకరించే ప్రయత్నాలు మొదలయ్యాయి. తెలంగాణ ప్రభుత్వం దక్షిణ హైదరాబాద్ సర్కిల్ విద్యుత్ పంపిణీ సేవలను అదానీ గ్రూప్‌కు కట్టబెట్టడానికి చేస్తున్న ప్రయత్నాలకు వ్యతిరేకంగా గత కొన్ని నెలలుగా ఉద్యోగులు, కార్మికులు పోరాడుతున్నారు. మూడేళ్ళ క్రితం ఉత్తరప్రదేశ్ విద్యుత్ ఉద్యోగులు స్ఫూర్తిదాయక పోరాటం చేసి, యోగి ఆదిత్యనాద్ ప్రభుత్వ ప్రైవేటీకరణ కుట్రలను నిలవరించారు. సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి బిజెపి ప్రభుత్వం ఎన్ని ప్రయత్నాలు చేసినా, చివరికి ఐక్య సంఘటనలో బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ అనుబంధ కార్మిక బిఎంఎస్ కూడా భాగస్వామిగా ఉండి ఐక్య ఉద్యమాన్ని బలపరచవలసి వచ్చింది. రైతు సంఘాలు, వినియోగదారు సంఘాల మద్దతుతో విద్యుత్ ప్రైవేటీకరణ ప్రతిపాదనలను వెనక్కి నెట్టారు. గతంలో కాశ్మీర్, పాండిచ్చేరి కేంద్ర పాలిత ప్రాంతంలో ఇటువంటి ప్రతిపాదనలతో కేంద్ర ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరణ చేయాలనే ఆలోచన వచ్చిన వెంటనే ఆ యా రాష్ట్రాలలో విద్యుత్ ఉద్యోగులు ఐక్యంగా తిప్పి కొట్టారు. మోడీ ప్రభుత్వ కనుసన్నలలో వివిధ రాష్ట్రాలలో జరుగుతున్న ఈ కుట్రలను తిప్పికొట్టడానికి దేశవ్యాప్తంగా 27 లక్షల మంది ఉద్యోగులకు నేషనల్ కో-ఆర్డినేషన్ కమిటీ ఆఫ్ ఎలక్ట్రికల్ ఎంప్లాయీస్ అండ్ ఇంజనీర్స్ వివిధ రూపాలలో సంఘీభావ ఆందోళనలకు పిలుపునిచ్చింది. నేడు మన రాష్ట్రంలో కూడా ఇవే విధానాలు కొనసాగు తున్నాయి. పాతికేళ్ళ క్రితం దేశంలోనే మొదటిసారిగా విద్యుత్ రంగంలో ప్రపంచ బ్యాంకు ఆదేశిత సంస్కరణలకు శ్రీకారం చుట్టిన చంద్రబాబు నేడు అధికారంలో ఉన్నారు. అధికారంలో పార్టీలు ఏవైనా విధానంలో మాత్రం మార్పు లేదు. కేంద్ర ప్రభుత్వం ఆదేశిత విధానాలను అమలు చేస్తూ విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరణ చేయడం ఒక్కటే పనిగా అడుగులు వేస్తున్నారు. అన్ని విభాగాలను ప్రైవేటీకరణ చేయడం కోసం సకల ప్రయత్నాలు జరుగుతున్నాయి. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు స్మార్ట్ మీటర్లు తగలబెట్టండని పిలుపునిచ్చి, నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత అదానీ స్మార్ట్ మీటర్లు బిగించడానికి ఆదేశాలు ఇచ్చింది టిడిపి. మరో పక్క సోలార్ విద్యుత్ ఒప్పందంలో అవినీతి, అక్రమాలు జరిగాయని అమెరికా కోర్టులో కేసు ద్వారా బహిర్గతమైంది. గత ప్రభుత్వం అదానీతో కుదుర్చుకున్న ఒప్పందంలో జరిగిన అవినీతిపై అంతర్జాతీయంగా, దేశీయంగా ఇంత పెద్ద ఎత్తున చర్చ జరుగుతుంటే, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యయనం చేస్తామంటూ కాలయాపన చేస్తూ ఆ ఒప్పందాలను రద్దు చేయకుండా విద్యుత్ రంగాన్ని పూర్తిగా ప్రైవేటీకరణ చేసే దిశగా పయనిస్తున్నారు. దేశవ్యాప్తంగా విద్యుత్ ఉద్యోగులు, రైతు సంఘాలు, వినియోగదారులు, వామపక్ష పార్టీలు, కొన్ని ప్రాంతీయ పార్టీలు చేస్తున్న పోరాట ఫలితంగా పార్లమెంటులో విద్యుత్ సవరణ చట్టాన్ని గత పది సంవత్సరాలుగా చేయలేక పోయింది మోడీ ప్రభుత్వం. అయితే రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా%%అందులో ఉన్న డిస్ట్రిబ్యూషన్, ట్రాన్స్‌మిషన్, జనరేషన్ సంస్థలను ప్రైవేట్ కార్పొరేట్లకు అప్పగించే ప్రతిపాదనలను వేగంగా అమలు చేయిస్తున్నది. ఉత్తరప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ ఉద్యోగులతో ఎన్నికలకు ముందు ఒప్పందాలు చేసుకుని, ఎన్నికల తర్వాత ప్రైవేటీకరణ ప్రయత్నాలు చేయడమంటే ప్రజలను, విద్యుత్ ఉద్యోగులను మోసం చేయడం తప్ప మరొకటి కాదు. ఇప్పటి వరకు దేశవ్యాప్తంగా ఉన్న విద్యుత్ రంగమంతా ప్రజల డబ్బుతో నిర్మించినదే. ఈ ప్రజల ఆస్తిని ప్రైవేట్ కార్పొరేట్ శక్తులకు అప్పగించే ప్రయత్నం కేంద్రంలోని నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం, బిజెపి పాలిత రాష్ట్ర ప్రభుత్వాలు, దానికి మద్దతిస్తున్న ప్రభుత్వాలు తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా వివిధ తరగతుల ప్రజలు, రైతు సంఘాలు, వినియోగదారుల సంఘాలు, కేంద్ర కార్మిక సంఘాలు, మేధావుల విశాల ఐక్యత ద్వారా మాత్రమే విద్యుత్ రంగాన్ని కాపాడుకోగలం.

# రాజులకు రాజు మహా రాజు ఏసుక్రీస్తు

## క్రిస్టమస్ వేడుకల్లో పాల్గొన్న మహబూబాబాద్ శాసనసభ్యులు డా.భూక్యా మురళీ నాయక్..





కేసముద్రం ప్రతినిధి, డిసెంబర్ 25( తెలంగాణ పత్రిక):బుధవారం కేసముద్రం మండల కేంద్రంలో షాలేము, మరియు బడి తండా లో యో బ్రో ను ప్రార్ధన మందిరాలలో క్రిస్టమస్ వేడుకల్లో పాల్గొన్న మహబూబాబాద్ శాసనసభ్యులు డా.భూక్యా మురళీ నాయక్.. క్రైస్తవులకు మహబూబాబాద్ ఎమ్మెల్యే డా.మురళీ నాయక్ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. 'కరుణ, ప్రేమ, క్షమ, సహనం, దాతృత్వం, త్యాగం. ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహోన్నత సందేశాలు. తద్వారా మానవాళిని సత్యపథం వైపు నడిపించేలా మార్గనిర్దేశం చేశారు. దుర్మార్గం నుంచి సన్మార్గానికి, అమానుషత్వం నుంచి మానవత్వానికి, చెడు నుంచి మంచికి, దురాశ నుంచి దాతృత్వం, త్యాగాలకు జీసస్ బాటలు వేశారు' అని ఎమ్మెల్యే డా.మురళీ నాయక్ తెలిపారు. ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకోవడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానన్నారు. మహబూబాబాద్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసే శక్తి ఆ ప్రభువు అందించేలా ప్రార్థించాలని ఎమ్మెల్యే కోరారు. క్రిస్మస్ న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, మాజీ జడ్పీటీసీ బండారు వెంకన్న, పట్టణ అధ్యక్షులు రావుల మురళీ, ధన్నసరి మాజీ ఎంపీటీసీ బాలు నాయక్, మాజీ సర్పంచ్ వెంకన్న,వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాస్టర్లు, పాల్గొన్నారు

## ఘనంగా క్రిస్మస్ వేడుకలోప్రత్యేక

# ప్రార్ధనలు చేసిన ఎమ్మెల్యే వినోద్





డిసెంబర్ 25( తెలంగాణ పత్రిక ) బెల్లంపల్లి పట్టణం సీఎస్ ఐ చర్చి,కల్వరి చర్చి లలో ప్రత్యేక ప్రార్ధనలు చేసిన ఎమ్మెల్యే వినోద్, క్రిస్మస్ వేడుకలలో పెద్ద సంఖ్యలో పాల్గొన క్రిస్టియన్ సోదరసోదరిమణులు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఇంత పెద్ద సంఖ్యలో క్రిస్మస్ వేడుకలో పాల్గొన్న క్రిస్టియన్ లకు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ వేడుకలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు, ఈ అవకాశం కల్పించిన కల్వరి మినిస్ట్రీస్ పాస్టర్ ప్రవీణ్ కు ధన్యవాదాలు తెలిపారు, క్రిస్మస్ పర్వదినం పురస్కరించుకుని కల్వరి ప్రత్యక్షత మందిరంలో క్రిస్మస్ వేడుకలో పాల్గొని కేక్ కట్ చేసి తెలంగాణ రాష్ట్ర బెల్లంపల్లి నియోజకవర్గ పరిధిలోని క్రైస్తవ సోదరసోదరిమణులకు ఆ యేసు క్రీస్తు కరుణ ప్రేమ,క్షమ సహనం,దాతృత్వం, త్యాగం,ఇవ్వని తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహోన్నత సందేశాలు, తద్వారా మానవాళిని సత్యపథకం వైపు నడిపించేలా యేసు క్రీస్తు మార్గనిర్దేశం చేశారన్నారు.దుర్మార్గం నుంచి సన్మార్గానికి, అమనుషత్వం నుంచి మానవత్వానికి ,చేడు నుండి మంచికి దురాశ నుంచి దాతృత్వం త్యాగాలకు జీసస్ బాటలు వేశారు క్రీస్తు బోధనలు మనుషులందరని ఎప్పటికి సన్మార్గంలో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ మత పెద్దలు ,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్ పట్టణంలో అటల్ బిహారీ

# వాజ్పేయి విగ్రహానికి భూమి పూజ



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 25, (తెలంగాణ పత్రిక): భారతరత్న, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి వందవ జయంతిని పురస్కరించుకుని బుధవారం ఆయన నిలువెత్తు చిత్రపటానికి ఘన నివాళు లు అర్పిస్తూ గజ్వేల్ పట్టణంలో ఆయన విగ్రహానికి భూమి పూజ నిర్వహించారు. అనంతరం పట్టణ బీజేపీ అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ ఆధ్వర్యంలో గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి గజ్వేల్ బీజేపీ నాయకులు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు బీజేపీ నాయకులు మాట్లాడుతూ పార్టీ కంటే దేశమే ముఖ్యమన్న జాతీయ వాది, మాతృభూమికి తన జీవితాన్ని అంకితం చేసి, దేశాభివృద్ధికి బాటలు పరిచిన నాయకుడు అటల్ బిహారీ వాజ్పేయి అని అన్నారు. ప్రపంచానికి భారత్ శక్తిని చూపించిన మహనీయుడు అటల్ బిహారీ వాజ్పేయ్ అని తెలిపారు. భారతదేశంలో అటల్ బిహారీ వాజ్పేయి జన్మదినాన్ని సుపరిపాలన దినోత్సవంగా జరుపుకుంటారని, భారతీయ జనతా పార్టీ మొదటి నాయకుడు అటల్ బిహారీ వాజ్పేయి మూడుసార్లు భారతదేశ అధ్యక్షునిగా పనిచేశారని తెలిపారు. అతని పదవీకాలంలో కిసాన్ క్రెడిట్ కార్డ్, సర్వ శిక్ష అభియాన్, ప్రధానమంత్రి గ్రామ్ సడక్ యోజన, జాతీయ గ్రామీణ ఆరోగ్య కార్యక్రమాలు జరిగాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలతో దేశ ప్రజలకు ఎంతో లబ్ధి చేకూరిందని బీజేపీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు గురువారెడ్డి, వెంకటరమణ, యెల్లు రాంరెడ్డి నలగామ శ్రీనివాస్, సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు కూడిక్యాల రాములు, సిద్దిపేట జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు నత్తి శివకుమార్, గజ్వేల్ పట్టణ అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్, మండలాల అధ్యక్షులు అశోక్ గౌడ్, సంపత్ రెడ్డి, ఐలయ్య యాదవ్ నాయకులు ఉప్పల మధుసూదన్, పెంద్యాల శ్రీనివాస్ సుమతి, మార్కంటి ఏగొండ, మాద్దురి నర్సింహా ముదిరాజ్, నాయిని సందీప్, నాగు ముదిరాజ్, అయిల మహేందర్, చెప్యాల వెంకట్ రెడ్డి, మైస విజయ్, అరవింద్, భాస్కర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, హరి కుమార్, సంఘం కరుణాకర్, కుంకుమ రాణి, మంతూరి మమత, దయాకర్ రెడ్డి, నవీన్ రెడ్డి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడబిడ్డ పెళ్లికి మొకుదెబ్బ ఆర్థిక చేయుత



ఎలిగేడు, డిసెంబర్25, (తెలంగాణ పత్రిక)- ఎలిగేడు మండలం, ముప్పిరితోట గ్రామములోని నిరుపేద కుటుంబానికి చెందిన చీకటి లక్ష్మి-కీ. శే,, రామస్వామి గౌడ్ ల కూతురు ప్రత్యూష. వివాహం చెయ్యడానికి ఆర్థిక స్తోమతి లేని పరిస్థితి. తండ్రి పదేళ్ల క్రితం పేగు క్యాన్సర్ తో మరణించగా, తల్లికి మతిస్థిమితం లేదు. ప్రత్యూషను కట్నం లేకుండా వివాహం చేసుకోవడానికి వరుడు ముందుకు వచ్చినా కనీసం పుస్తే , మెట్టలు చేయించడానికి ఆర్థిక పరిస్థితి లేదనే విషయాన్ని సామాజిక మాధ్యమాల ద్వారా తెలుసుకున్న సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ సంక్షేమ సంఘం లోని సభ్యులు. అందరు కలిసి రూ. 20,000/- విలువగల బీరువా ,కూలరు మరియు డ్రెస్సింగ్ టేబుల్ అదే విధంగా నూతన వధూవరులకు పట్టు వస్త్రాలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మ్యడగోని బుచ్చయ్య గౌడ్ నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. ఈ సందర్భంగా సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాగిరి అంజి గౌడ్ మాట్లాడుతూ, పేదింటి అమ్మాయి వివాహ వేడుకలో తాము భాగస్వామ్యం అవ్వడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర న్యాయ సలహాదారు చీకటి సంతోష్ గౌడ్, రాష్ట్ర యూత్ సహాయ కార్యదర్శి ఇల్లందు అంజి బాబు గౌడ్ , రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు పల్లెర్ల శారద గౌడ్ , పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, జిల్లా నాయకుడు మూల మల్లేశం గౌడ్, మరియు స్థానిక గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు. నిరుపేద కుటుంబానికి సాయం చేసినందుకు ప్రత్యూష కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేయడం జరిగింది. సర్వాయి పాపన్న సంక్షేమ సంఘం సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞత అభివందనాలు తెలియజేయడం జరిగింది.

# పెద్ద అంబర్‌పేట్ మున్సిపల్ కార్మికులకు స్వెటర్ల పంపిణీ

**-సామాజిక సేవ చేయడం అభినందనీయం**

**-కౌన్సిలర్ బొర్ర అనురాధ సురేష్**



పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీ డిసెంబర 25 (తెలంగాణ పత్రిక):- సమాజ శ్రేయస్సును కోరుతూ నల్గొండ లయన్స్ క్లబ్ వివిధ సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీ స్థానిక కౌన్సిలర్ బొర్ర అనురాధ సురేష్ అన్నారు.చలి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో బుధవారం రోజు పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధిలో పని చేస్తున్నటువంటి పరిశుద్ధ కార్మికులకు వాటర్ మెన్లు,ఎలక్ట్రిషన్లు,ట్యాంకర్ వాళ్లకు గ్రేటర్ నల్గొండ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 200 మందికి కౌన్సిలర్ బొర్ర అనురాధ సురేష్ చేతుల మీదుగా స్వెట్టర్లు పంపిణీ చేశారు. కౌన్సిలర్ బొర్ర అనురాధ సురేష్ మాట్లాడుతు చలి తీవ్రత ఎక్కువ కావడంతో కార్మికులు ఇబ్బందులు పడుతూ విధులు నిర్వహిస్తున్నారని అన్నారు.చలి తీవ్రత నుండి రక్షణ కొరకు మున్సిపల్ కార్మికులకు నల్గొండ లయన్స్ క్లబ్ స్వెటర్లు పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు.త్వరలో పెద్ద అంబర్పేటలో నల్గొండ లయన్స్ క్లబ్ ఏర్పాటు కాబోతుందని అన్నారు.మోహన్ రావు,కృష్ణ రెడ్డి,భాస్కర్,సంజీవ, లింగయ్య,రాజలింగం,తదితరులు పాల్గొన్నారు.

## అష్టదశ పురాణ ప్రవచన జ్ఞాన యజ్ఞ కరపత్రాల ఆవిష్కరణ.



కోరుట్ల డిసెంబర్ 25(తెలంగాణ పత్రిక )సనాతన ధర్మ ప్రచారం సమితి ఆధ్వర్యంలో జనవరి 1,2025 నుండి జనవరి 7,2025 వరకుకోరుట్ల పట్టణం, వాసవి కల్యాణ భవనములో శృంగేరి పీఠం ఆస్థాన పౌరాణికులు పురాణ ప్రవర బ్రహ్మశ్రీ గర్రెపల్లి మహేశ్వర శర్మ గారిచే నిర్వహించనున్న "అష్టాదశ పురాణ ప్రవచన జ్ఞాన యజ్ఞము" ఆహ్వాన కరపత్రాల ఆవిష్కరణ వాసవి కళ్యాణ భవనములో జరిగింది. ఈ కార్యక్రమం లో పట్టణ ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. ధర్మో రక్షతి రక్షితః అనే శాస్త్ర వాక్యం ప్రకారం ఈ విశ్వానికి ధర్మమే మూలం. అట్టి ధర్మాచరణ విషయాలన్నింటినీ వేద వ్యాస మహర్షి పద్దెనిమిది పురాణాల ద్వారా సమాజానికి అందించారు.లోక కళ్యానాన్నీ కోరే మన పురాణ విజ్ఞానం మనం తెలుసుకోవడం,వచ్చే తరాలకు అందించడం మనందరి బాధ్యత. పూర్వం నైమిశారణ్యం లో శౌనకాది మహా మునులకు సూత మహర్షి ద్వారా చెప్పబడిన 18 పురాణాల ప్రవచనంతో మన కోరుట్ల పట్టణమే నైమిషారణ్యంగా సుప్రసిద్ధ పౌరాణికులు బ్రహ్మశ్రీ గర్రెపల్లి మహేశ్వర శర్మ, ద్వారా మారబోవుచున్నది. ఒక్క పురాణ పురాణ శ్రవణం దొరకడమే ఎంతో పుణ్య ఫలం. ఎన్నో జన్మల పుణ్య ఫలంగా మన కోరుట్ల పట్టణంలో లభిస్తున్న ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

## తానూరులో ఘనంగా మాజీ ప్రధాని వాజిపేయి శత జయంతి వేడుకలు...



నిర్మల్ జిల్లా తానూర్ (లోకేశ్వరం) డిసెంబర్ 25 (తెలంగాణ పత్రిక): తానూర్ మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధానమంత్రి, భారతరత్న అటల్ బీహారి వాజిపేయి శతజయంతి జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముధోల్ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ తాడేవార్ సాయినాథ్ మాట్లాడుతూ.. భారతదేశం అభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలు మరవలేనివని, వాజీపేయి ఆధ్వర్యంలోనే ఎన్నో సంస్కరణలు ప్రవేశపెట్టడం జరిగిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోపాల్ సర్ద,రవి పాండే, ముదోల్ బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ తాడేవార్ సాయినాథ్,మండల అధ్యక్షులు యథలం చిన్నారెడ్డి,సీనియర్ నాయకులు శివాజీ పటేల్,లక్ష్మణ్ రెడ్డి,దేవదాస్ పటేల్,మారుతి,ఏళ్ళప్ప,ఆయా గ్రామాల బూత్ అధ్యక్షులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మోటార్ సైకిల్ నడిపిస్తున్న మైనర్ల కుటుంబాలకు కౌన్సిలింగ్ ఇచ్చిన పోలీసులు

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 25: కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ ను నిర్వహించరు. ఇందులో భాగంగా మోటార్ సైకిళ్లు నడిపిస్తూ దొరికిన మైనర్లకు, వారి కుటుంబ సభ్యులను పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చి, మరల తిరిగి వాహనాలను నడపకుండా ఉండే విధంగా వారికి సూచించడం జరిగింది. అంతేగాక మైనర్ డ్రైవింగ్ పై కుటుంబ సభ్యులకు, పిల్లలకు చట్టప్రకారంగా పడే శిక్షల పై అవగాహన కల్పించినట్లు పట్టణ సిఐ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.



# రోడ్డు ప్రమాదంలో బైకు అదుపు తప్పి యువకుడు మృతి

తెలంగాణ పత్రిక ఉమ్మడి పుల్కల్ మండలం పుల్కల్ ఉమ్మడి మండలంలో మంగళవారం రాత్రి సుమారు 12 గంటల సమయంలో బైకు అదుపుతప్పి వ్యక్తి మృతి చెందిన సంఘటన ఈ విధంగా ఉన్నాయి పుల్కల్ పోలీసుల కథనం ప్రకారం ఉమ్మడి పుల్కల్ మండలం శివ%శీ%పేట గ్రామానికి చెందిన దేవుని మల్లేశం తండ్రి దేవుని సంఘయ వయసు 57 సంవత్సరాలు ఫిర్యాదు మేరకు శివంపేట గ్రామానికి చెందిన దేవుని హరీష్ 23 సంవత్సరాలు వ్యక్తి పుల్కల్ మండల కేంద్రంలో బంధువుల వివాహానికి పుల్కల్ గ్రామానికి వచ్చాడు కానీ అట్టి ఇంట్లో తెల్లారితే పెళ్లి భాజలు మోగేవి కానీ ఇతను మద్యం సేవించి రాత్రి 12 గంటల సమయంలో తన సొంత గ్రామమైన శివంపేటకు వెళ్తుండగా గంగోజిపేట మూలమలుపు వద్ద అధిక స్పీడు ఉండటంతో బైకు అదుపు తప్పి మూలమలుపు పక్కనే ఉన్న ట్రాన్స్ఫార్మర్ దగ్గర పడిపోయాడు అంతటితో ఇరుగుపొరుగువారు వచ్చి చూడగా కొందరు వ్యక్తులు గమనించి అతనిని కాపాడే ప్రయత్నం చేయడమే కాకుండా 100కు సమాచారం అందించగా అట్టి సిబ్బంది ఉటావుటిన సంఘటన స్థలానికి చేరుకొని అట్టి శతగాత్రున్ని చికిత్స నిమిత్తం సంగారెడ్డి ఆసుపత్రికి తీసుకువెళ్లారు అంతలోనే తెల్లవారు జామున చికిత్స పొందుతూ



తెల్లవారుజామున తుది శ్వాస విడిచారు ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అట్టి కుటుంబాన్ని ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని ఆ కుటుంబ సభ్యులు కోరుతున్నారు

# జాతి ఐక్యత కోసం అందరు కృషి చేయాలి

### అల్ ఇండియా బంజారా సేవా సంఘ్ రాష్ట్ర అధ్యక్షులు సబావత్. రాములునాయక్



కొమురంభీమ్ ఆసిఫాబాద్ డిసెంబర్ 25,తెలంగాణ పత్రిక : కుంరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రం లోని ఆదివాసి భవన్ లో మాజీ ఎమ్మెల్సీ ఏ ఐ బి ఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు.రాములు నాయక్ గారి అధ్వర్యంలో జరిగిన బంజారా సోదరులు అన్ని సంఘాలతో ఆత్మీయ సమ్మేళనం, ఆసిఫాబాద్ జిల్లా కీ ముఖ్య అతిథిగా పాల్గొన్న అల్ ఇండియా బంజార సేవా సంఘ్ రాష్ట్ర అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ , అల్ ఇండియా బంజార సేవా సంఘ్ రాష్ట్ర అధ్యక్షులు అజ్మీరా శ్యామ్ నాయక్ గారి అధ్వర్యంలో కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లా లో బంజారా సంఘాలతో ఐదు ప్రధాన అంశాలపై చర్చించారు, అందులో మొదటిది బంజారా భాష ను కేంద్ర ప్రభుత్వం 8 వ షెడ్యూల్ లో చేర్చి అధికారిక భాష గుర్తింపు ఇవ్వాలి, రెండవ డిమాండ్ దేశ రాజధాని లో పార్లమెంట్, సుప్రీం కోర్టు స్థలం బాబా లక్కీషా బంజారాదని, పార్లమెంట్ భవనం లో బాబా లక్కీషా బంజారా ప్రతిమ ప్రతిష్టించాలని,మూడవ డిమాండ్ వక్ఫ్ బోర్డ్ దేవదాయ భూములు లాగా హతిరం బాబా మఠానికి ఉన్నా భూములు రక్షణ ఇవ్వాలని టీటీడీ బోర్డు సభ్యులు గా బంజారా జాతికి చెందిన వ్యక్తికి నియమించాలని, నాల్గవ డిమాండ్ సంత్ శ్రీ బాలబ్రహ్మ చారి తపస్వి డా,రామారావ్ మహారాజ్ గారికి భారత రత్న ఇవ్వాలని ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 15 నా జరిపే శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి రోజున ప్రభుత్వం అధికారిక సెలువు ప్రకటించాలని ప్రధాన డిమాండ్ తో ముందుకు వెళ్ళుతుందని చెప్పారు. ఈ సందర్భంగా శ్యామ్ నాయక్ మాట్లడుతూ మన లొ ఐక్యత లోపం ఉంటే మన అభివృద్ధిలో కూడ లోపం ఉంటుంది అని కావున వివిధ ప్రాంతాలలో వివిధ రకాల పార్టీలో ఉన్నా పరవాలేదు కానీ జాతి కి సమస్య వచ్చినప్పుడు కూడా ఏకం కాకపోతే అది రేపటి రోజున పెను సమస్యగా మారే అవకాశం ఉందని హెచ్చరించారు, ఒక జాతి నాయకుడు తన జాతి నాయకుడిని వ దిలి వెరే సామాజిక వర్గాలకు డబ్బాలు కొట్టే నాయకులు ఉన్నని రోజులు మనకు రాజ్యాధికారం జన్మలో రాధని స్పష్టం చేశారు, అలాగే నాడు దేశానికి దారి చూపించిన మనం నేడు దారి తప్పి విడివిడిగా విడిపోయి రాజ్యాధికారానికి దూరం అయ్యే స్థితిలో ఉన్నాం అని ఆవేధన వ్యక్తం చేశారు, ఇది ఇలానే కొనసాగిస్తే అన్ని పార్టీల్లో మన సామాజిక వర్గానికి తీవ్ర నష్టం జరుగుతోంది అని అన్నారు,

కావున ప్రతి ఒక్కరు ఐక్యతగా ఉండి మన వాట మనకు వచ్చేలా మన హక్కులు చేజిక్కించుకునేలా కార్యాచరణ ప్రణాళిక ప్రకారం నాడవాలని కోరారు. కార్యక్రమం లో పాల్గొన్న అల్ ఇండియా బంజారా సేవా సంఘ్ జిల్లా అధ్యక్షులు రాథోడ్. రవీందర్,రాష్ట్ర నాయకులు కిషన్ సింగ్,బానోత్. విలాస్ నాయక్, సేవా దళ్ జిల్లా నాయకులు రాథోడ్. శంకర్ నాయక్, బాధవత్. ఇందులాల్ నాయక్, అజ్మీరా. బాబురావ్ నాయక్, రాథోడ్. బలిరామ్ నాయక్, బాదావత్. శివప్రసాద్ నాయక్,గులాబ్ నాయక్, ఇస్లావత్. శ్యామ్లాల్ నాయక్,రాథోడ్ ఈశ్వర్,జాదవ్. రమేష్ రాథోడ్. నారాయణ, రాథోడ్. భీంరావ్ లాకావత్. శంకర్, తారాచంద్, సుభాష్.ప్రవీణ్, గొర్సింగ్. రంజిత్,వెంకీ తదితర నాయకులు ఆసిఫాబాద్ జిల్లా పరిధిలోని పరిసర ప్రాంతాలలో ఉన్న ఉద్యోగులు జాతి మేధావులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో ఫంక్షన్ హాల్ నిర్మాణం అభినందనీయం

### - చిగురుమామిడిలో శ్రీమహాలక్ష్మి ఫంక్షన్ హల్ ప్రారంభోత్సవంలో మంత్రి పొన్నం ప్రభాకర్...- యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి..

చిగురుమామిడి,డిసెంబర్25 (తెలంగాణ పత్రిక): సామాన్యుడికి అందుబాటులో ఉండే విధంగా చిగురుమామిడి మండల కేంద్రంలో ఫంక్షన్ హాల్ ను నిర్మించడం అభినందనీయమని, శ్రీ మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ యాజమాన్యానికి రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అభినందనలు తెలిపారు.బుధవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో దాదాపు రెండు ఎకరాల విశాలమైన స్థలంలో రెండు కోట్ల రూపాయలతో అన్ని హంగులతో సామాన్యుడికి సైతం అందుబాటులో ఉండే విధంగా మండల కేంద్రానికి చెందిన మాజీ కార్పొరేటర్ గుర్రం మురళి గౌడ్ ఏర్పాటు చేసిన శ్రీ మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ ను మంత్రి పొన్నం ప్రభాకర్ రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు.ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ కు యాజమాన్యం ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మండల కేంద్రం దినదిన అభివృద్ధి సాధించాలని,ఫంక్షన్ హాల్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.గతంలో శుభకార్యాలయలు చేసుకోవాలంటే చాలా దూరం వెళ్లాల్సి వచ్చేదని,అందరికీ అందుబాటులో ఉండే విధంగా ఉన్న ఫంక్షన్ హాల్ ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.మంత్రి పొన్న ప్రభాకర్ ను మురళి గౌడ్ కుమారులు అజయ్ గౌడ్,సంజయ్ గౌడ్,వంశీ గౌడ్ లు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి,మాజీఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి గీకురు



రవీందర్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఓరుగంటి భారతీదేవి,నాయకులు చిట్టుమల్ల రవీందర్,సత్యనారాయణ రెడ్డి,మాజీసింగిల్ విండో చైర్మన్ చిట్టుమల్ల శ్రీనివాస్,యువజనకాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోయిని వేణు గోపాల్,గౌడ సంఘం మండల అధ్యక్షులు బొమ్మగాని వెంకటేశం గౌడ్,బండారుపల్లి చంద్రం గౌడ్,రెడ్డి ఐక్యవేదిక సంఘం మండల అధ్యక్షుడు కాటం సంపత్ రెడ్డి,రెడ్డి ఐక్యవేదిక సంఘం జిల్లాఉపాధ్యక్షుడు పోటు మల్లారెడ్డి,గూడెం లక్ష్మి,సింగిల్ విండో డైరెక్టర్ ముద్రకోల రాజయ్య,వంగ కనకయ్య,సిపిఐ నాయకులు తెరాల సత్యనారాయణ,మాజీ సర్పంచ్ లు లక్ష్మణ్,దేవులపల్లి భద్రయ్య,శ్రీమూర్తి రమేష్,కోన శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# సెంటినరీ బాప్టిస్ట్ చర్చిలో అంబరాన్నంటిన క్రిస్మస్ సంబురాలు

## ప్రేమ శాంతి ఐక్యతే క్రిస్మస్ సందేశం-పాస్టర్ ఎర్కచర్ల సామ్యూల్



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ డిసెంబర్ 25:క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని అమనగల్లు బాప్టిస్ట్ చర్చి సంఘంలో క్రిస్మస్ వేడుకలు ఎంతో ఉత్తేజంగా జరిగాయి.

ప్రేమ్ సాగర్ అధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా సంఘా కాపరి సామేలు మాట్లాడుతూ ప్రేమ, దయ, శాంతి మార్గాలను చూపిన క్రీస్తు బోధనల స్ఫూర్తితో దేశవాసులందరూ సుఖ శాంతులతో వర్ధిల్లాలని.విశ్వమానవ సౌభ్రాత్రానికి ప్రతీకగా అవతరించిన క్రీస్తు జీవితం అందరికీ ఆదర్శమని జాతి, కులమతాలకు అతీతంగా క్రిస్మస్ ప్రపంచంలో అందరికీ పండుగే నని పేర్కొన్నారు.మెరుగు చార్లెస్ వల్లంపట్ల అబ్రహం మెరుగు డేవిడ్ (ఆర్టీసీ) సీమోను తక్కేళ్ళపల్లి దానయ్య భిక్షం, కనుకు సుందర్ ఎర్కచర్ల తిమోతి,బాల్యయ్య సంఘ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచమంతా జరుపుకునే ఏకైక పండుగ క్రిస్మస్ మాత్రమే

### -కరుణాపురం చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



హనుమకొండ జిల్లా ప్రతినిధి: డిసెంబర్ 25 (తెలంగాణ పత్రిక) ధర్మసాగర్ మండలం, కరుణాపురం క్రీస్తుజ్యోతి ప్రార్థనా మందిరంలో క్రిస్మస్ వేడుకల్లో మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వారి సతీమణి వినయరాణి పాల్గొన్నారు. చర్చిలో ప్రత్యేక ప్రార్థన చేశారు. అనంతరం క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రేమ, సహనం, త్యాగం, దాతృత్వమనే సుగుణాల ఆచరణ ద్వారా మానవాళిని సన్మార్గం వైపు నడిపించిన ఏసుక్రీస్తు జీవనం అందరికీ ఆదర్శనీయమని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. భారత దేశం సర్వ మతాల సమ్మేళనమని తెలిపారు. అందరినీ ప్రేమించాలి, శాంతి మార్గంలో నడవాలి, పేవాభావంతో మెలగాలి' అనే క్రీస్తు బోధనలు సర్వమానవాళికీ ఆచరణీయమని పేర్కొన్నారు. ప్రపంచంలో అత్యధికమంది ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ జరుపుకునే క్రిస్మస్ పండుగను క్రైస్తవులంతా సంతోషంగా చేసుకోవాలని కోరారు. ఆసియాలోనే అతిపెద్ద చర్చిగా పేరుపొందిన కరుణాపురం క్రీస్తు జ్యోతి ప్రార్థనా మందిరానికి ప్రపంచస్థాయి గుర్తింపు దక్కిందన్నారు. ఈ ప్రార్థన మందిరం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో ఉండడం ఈ ప్రాంత ప్రజల అదృష్టం అని అన్నారు. ఈ ప్రాంతాన్ని పర్యటక కేంద్రంగా అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో క్రీస్తు జ్యోతి ప్రార్థన మందిరం వ్యవస్థాపకులు పాస్టర్ పాల్సన్ రాజ్, పాస్టర్లు, పెద్ద ఎత్తున క్రైస్తవ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# శాంతికి మారుపేరు ఏసుక్రీస్తు



మందమర్రి, డిసెంబర్ 25 (తెలంగాణ పత్రిక):-శాంతి కరుణకు మారుపేరు ఏసుక్రీస్తు అని మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్పు నల్లాల ఓదెలు అన్నారు. మంగళవారం రాత్రి పెతస్థ మినిస్ట్రీస్ చర్చి లో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఓదెలు మాట్లాడుతూ, ప్రపంచం శాంతి సౌభాగ్యాలతో ఉండాలంటే ఏసుక్రీస్తు ద్వారా సాధ్యపడుతుందని తెలిపారు. క్రైస్తవ సోదర, సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరూ యేసు దయవల్ల ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఏసుక్రీస్తు ను ప్రార్థించారు. పేదవారి పట్ల దయ చూపే దేవుడు ఏసుక్రీస్తు అని అన్నారు. అనంతరం చర్చి ఫాదర్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ, ఏసు క్రీస్తు దయవల్ల మనం అంత సుఖ సంతోషాలతో ఉంటున్నామని అన్నారు. ఎక్కడైతే కష్టం, బాధలు, అశాంతి ఉంటుందో అక్కడ ఏసుక్రీస్తు ప్రత్యక్షమై వాటిని తొలగిస్తాడని తెలిపారు. ఏసుక్రీస్తు నమ్ముకున్న వారికి ఎప్పుడు సుఖసంతోషాలే ఉంటాయని వారికి కష్టాలే రావని అన్నారు. ప్రతినిత్యం చర్చికి వెళ్లి ప్రార్థన చేయడం వల్ల మానసిక శక్తి పెరుగుతుందని, ఆసక్తితో ఏదైనా సాధించవచ్చు అని తెలిపారు. యేసు అంటేనే ప్రజలకు పెద్ద దిక్కు అని కొనియాడారు. ప్రపంచమంతా క్రిస్మస్ ఘనంగా జరుపుకుంటుందని, యేసు చూపిన బాటలో నడుస్తూ ఉంటున్నాయని అన్నారు. ఈ సందర్భంగా చర్చి నిర్వాహకులు ఓదెలను ఘనంగా సన్మానించారు. పట్టణ వ్యాప్తంగా చర్చిలలో ఉదయం నుండి సాయంత్రం వరకు చర్చి ఫాదర్ లు ప్రజలు ఘనంగా ప్రార్థన నిర్వహించారు. ఎక్కడ చూసినా చర్చలలో సందడి వాతావరణం నెలకొంది. ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆనందంగా గడిపారు. స్టేషన్ రోడ్ లోని చర్చిలో ఫాదర్ జాన్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఒకటవ జోన్ లోని చర్చిలో ఫాదర్ కొత్త సంవత్సర క్యాలెండర్లను విడుదల చేశారు. అనంతరం ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ములుగు- ఏసు ప్రభువు బోధించిన బోధనలు భావితరాలకుఅందించాలి

### క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి సీతక్క



తెలంగాణ పత్రికదిశంబర్ 25,(ములుగు జిల్లా ప్రతినిధి )క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క ములుగు జిల్లా కేంద్రములోనీ ఓలి మిని స్ట్రీట్ చర్చి లో మరియు లిటిల్ ఫ్లవర్ స్కూల్ లో జరిగిన క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి రాష్ట్ర ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఈ పవిత్రమైన పండుగ సందర్భంగా ఏసుక్రీస్తు బోధనలైన స్వార్థ రహిత జీవనం, ప్రేమా, దయ, ఎదుటి వారిని క్షమించే గుణం, తమకు ఉన్న జ్ఞానాన్ని పంచుకోవడం ఇవి ఏసు బోధనలు అని శాంతి సౌభ్రాతృత్వన్ని పంచే క్రీస్తు బోధనలు యధాతధంగా ఎంత గొప్పగా ప్రచారంలోకి వస్తే ఈ ప్రపంచానికి అంత గొప్ప మేలు జరుగుతుంది అని మంత్రి వర్యులు సీతక్క అన్నారు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి క్రిస్మస్ కేక్ కట్ చేసిన మంత్రి సీతక్క చేశారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్,జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,



# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణ:పోచారం శ్రీనివాస్ రెడ్డి

కోటగిరి (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 25: కోటగిరి మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన పుప్పల త్రిషల మంగలి రాజవ్వ కు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర వ్యవసాయ సలహాదారుడు పోచారం శ్రీనివాస్ రెడ్డి స్వగృహంలో అందజేశారు. వారి అరోగ్యం బాగా లేనందున హాస్పిటల్ నందు చికిత్స చేసుకున్న అనంతరం వారు సీఎంఆర్ఎఫ్ సహాయ నిధి కింద దరఖాస్తు చేసుకోవడంతో ఒకరికి 39వేలు ఇంకొకరికి 33వేల రూపాయలు మంజూరు కావడంతో వారికి చెక్కులను అందజేశారు. చెక్కులు తీసుకున్నవారు మాట్లాడుతూ.. మా కుటుంబానికి రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ఆర్థిక సాయం అందజేసి మా కుటుంబానికి ఆదుకున్నందుకు గాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కోటగిరి సుదర్శన్ రేణి సాయిలు అశోక్ రెడ్డి గణేష్ గంగారం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## ముగిసిన దేవునిపల్లి
# మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవాలు

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 25: కామారెడ్డి పట్టణంలోని దేవునిపల్లి లో గత నాలుగు రోజులుగా నిర్వహించిన మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవాలు బుధవారంతో ముగిశాయి. చివరి రోజు జనాలతో చక్రతీర్థం, జాతర జనాలతో కిక్కిరిసిపోయింది. వీడిసి అధ్యక్షుడు గూడెల్లి గంగారం మాట్లాడుతూ దేవునిపల్లి మల్లన్న కళ్యాణోత్సవాల్లో భాగంగా ఐదు రోజులపాటు నిర్వహించిన జాతర ఆదాయం లెక్కింపు బుధవారం రోజు చేయడం జరిగిందని తెలిపారు. అగ్నిగుండాల, ఓడిబియ్యం, కళ్యాణ కట్నాలు, హుండీ, వేలంపాట ద్వారా వచ్చిన ఆదాయం రూ. 80,682/- సమకూరిందన్నారు. అనంతరం మధ్యాహ్నం 3,000 మందికి విడిసి ఆధ్వర్యంలో భక్తులకు, చుట్టుపక్కల గ్రామ ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అంతకుముందు బిజెపి సీనియర్ రాష్ట్ర నాయకులు డా. పైడి ఎల్లారెడ్డి, కుంటా లక్ష్మారెడ్డి, బండారి నరేందర్ రెడ్డి, విపుల్ జైన్, మనోహర్ రెడ్డి,రాజు పాటిల్,నంది వేణు,కాసర్ల రవీందర్, దోమకొండ ఎస్సై ఆంజనేయులు, కౌన్సిలర్ పోలీసు కృష్ణాజీ రావులు దర్శించుకున్నారు. కాకతీయుల కాలం నుండి ఆలయంలో



నిరంతరా యంగా మల్లికార్జున స్వామి పూజలందుకోవడం గొప్ప విషయమని వారు కొనియాడారు. చివరగా మల్లికార్జున స్వామి మేడాలమ్మ,గొల్ల కేతమ్మల నాగవెల్లి కార్యక్రమాన్ని ఒగ్గు కళాకారులు పట్నాలు వేసి మల్లన్న కళ్యాణోత్సవాలను ముగింపు చేశారు. ఈ కార్యక్రమంలో వీడిసి ఉపాధ్యక్షులు వంగ రాహుల్ ,నిట్టు లింగారావు ,ప్రధాన కార్యదర్శి ద్యావరి నవీన్,కోశాధికారి నాగల్ల స్వామిదోని, విడిసి కార్యవర్గం మీసాల నవీన్, చాకలి రమేష్, బోడోల్ల రాజేందర్, పెద్దోళ్ల శశిధర్ రావు,మీసాల శ్రీను, మోత్కూరు నరేష్,గొల్ల యాదవ్, అవుసుల గంగాధర్ పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్





తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక డిసెంబర్ 25 :తంగళ్ళపల్లి మండల కేంద్రంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు చేసి లక్ష్మి నరసింహ స్వామి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది.వారు మాట్లాడుతూ తంగళ్ళపల్లి మండల కేంద్రంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న ప్రథమ వార్షికోత్సవంలో భాగంగా ఈరోజు శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేయడం జరిగిందని, స్వామివారి అనుగ్రహంతో రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆ దేవుని వేడుకోవడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇట్టి మహోత్సవంలో సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి, గ్రంధాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వేముల స్వరూప తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్,తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు జలగం ప్రవీణ్(టోని) ఆలయ కమిటీ అధ్యక్షులు మచ్చ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు గ్రామస్తులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి



హన్మకొండ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 25 (తెలంగాణ పత్రిక) హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలం సుబ్బయ పల్లి గ్రామం లో హార్మోన్ గాస్పల్ మినిస్ట్రీ చర్చ్ లో పాస్టర్ ఇమ్మానియేల్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. క్రీస్తును బోధించుట ప్రజలు మంచి మార్గంలో నడవాలని ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో వారి కుటుంబాలు ఆశీర్వదించాలని ఏసు క్రీస్తును నమ్మిన వారికి రక్షణ కలుగును ప్రతి ఒక్కరు మారు మనస్సు పొంది మంచి మార్గంలో నడవడమే ఏసుక్రీస్తు జన్మదినం జరుపుకోవడమని దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజలు పరిపాలిస్తున్న పాలకులు దేశ రక్షణ కోసం రక్షక భటులు వివిధ శాఖల ఉద్యోగులు ఎమ్మెల్యేలు ఎంపీలు ముఖ్యమంత్రి అందరూ బాగుండాలని దేవున్ని ప్రార్థిస్తున్నామని పాస్టర్ ఇమ్మానుయేల్ అన్నారు. ఈ పండుగ కార్యక్రమం లో పుట్ట రవి మాదిగ కనకం శరణ్య కనుక స్మితిక గడ్డం వెంకట్ స్వామి విజయ్ కుమార్ సుశీల భూక్యా రవి సంఘస్తులందరు పాల్గొన్నారు.

# అయ్యప్ప పంబా అరట్టు మహోత్సవం వేడుకలు..

### జమ్మికుంట అయ్యప్ప దేవాలయం నుండి అంగరంగ వైభవంగా రథోత్సవం ...

హుజూరాబాద్ డిసెంబర్ 25 (తెలంగాణ పత్రిక):జమ్మికుంట పట్టణంలో అయ్యప్ప స్వామి దేవాలయంలో మహా రథోత్సవము గోడపర్తి శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో పురవీధుల గుండా వివిధ నృత్య కళలతో స్వామివారి ఊరేగింపు చేశారు. అయ్యప్ప స్వాములు భక్తి శ్రద్ధలతో స్వామివారికి స్వాగతం పలికారు, అయ్యప్ప భక్తులు గురు స్వాములు, కన్య స్వాములు, కత్తి స్వాములు, గదా స్వాములు,మాత స్వాములు, భక్తి శ్రద్ధలతో స్వామివారికి పూలమాలతో అలంకరించి స్వామివారికి అంబ పంబల్లో స్నానమాడి అలంకరణలతో ధూప దీపదాలతో స్వామి వారికి పంచామృతులతో అభిషేకాలు జరిగాయి, ఈ కార్యక్రమంలో సిరిమల్ల జయేందర్ గురుస్వామి, మామిడాల మనోహర్ గురుస్వామి, ప్రసాద్ గురు స్వామి, వీర స్వామి, ప్రతాప్ రెడ్డి గురు స్వామి, జగదీష్ గురు స్వామి, సదానందం గురుస్వామి, వెంక రెడ్డి గురు స్వామి, ఇమ్మడి భాస్కర్ గురు స్వామి, అశోక్ స్వామి, తదితర భక్తులు అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు,..



# బాధిత కుటుంబాలకు హరీశ్ రావు పరామర్శ



నంగునూరు, డిసెంబర్ 25(తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని పాలమాకుల అంక్షాపూర్, తిమ్మాయిపల్లి గ్రామాలలో బుధవారం మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు పర్యటించారు ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.నంగునూరు మండలం పాలమాకుల గ్రామానికి చెందిన ఎల్లంకి మాధవ రెడ్డి భార్య సులోచన ఇటీవల అనారోగ్యం తో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. తిమ్మాయిపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు స్వామి తండ్రి మంగళవారం పరామర్శించి, దైర్యంగా ఉండాలని అన్ని విధాలుగా అదుకుంటామని భరోసానిచ్చారు. అంక్షాపూర్ మాజీ సర్పంచ్ బొంగోని శ్రీనివాస్ తండ్రి అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు.

# రైతును రాజు చెయ్యడమే మా ప్రభుత్వ లక్ష్యం

### . మంత్రి ధనసరి అనసూయ సీతక్క





తెలంగాణ పత్రిక దిశంబర్ 25,(ములుగు జిల్లా ప్రతినిధి ) ములుగు పంపు హౌస్ నుండి గోదావరి జలాలు జంగాల పల్లి బంజరు చెరువుకు నీటిని విడుదల చేసిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క ములుగు పంపు హౌస్ నుండి గోదావరి జలాలు జంగాల పల్లి బంజరు చెరువుకు నీటిని విడుదల చేసిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క,ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్లక్షం మూలన ములుగు నియోజక వర్గానికి చుక్క నీరు ఇవ్వకుండా సిద్దిపేట సిరిసిల్లకునీళ్లను తరలించుకుపోయారు అని మంత్రి సీతక్క అన్నారురాబోయే రోజుల్లో ములుగు పంపు హౌస్ నుండి కొత్త గూడ గంగారాం మండలాలకు గోదావరి జలాలు అందించి ఆ రైతాంగాన్ని ఆదుకుంటామని రెండు పాటలకు నీళ్లను అందిస్తామని త్వరలోనే పంపు హౌస్ నుండి కాశిం దేవిపేట మీదిగా కేనాయిల్ ద్వారా లక్నవరం కు నీళ్లను పంపింగ్ చేసుకోవడం జరుగుతుంది అని రైతులను రాజులుగా చెయ్యడమే మా ప్రభుత్వ లక్ష్యమని మంత్రి వర్యులు సీతక్క అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు,

# ప్రేమకు, శాంతికి ప్రతిరూపం క్రిస్మస్

### - మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

తెలంగాణ పత్రిక,నల్లగొండ డిసెంబర్ 25: ప్రేమకు, శాంతికి ప్రతిరూపం క్రిస్మస్ అని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.క్రిస్మస్ సందర్భంగా ఆయన రాష్ట్ర ప్రజలకు, నల్గొండ జిల్లా ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.బుధవారం మంత్రి నల్గొండ జిల్లా కేంద్రంలోని దేవరకొండ రోడ్ లో ఉన్న చర్చి, సెంటేనరీ బిషప్ చర్చిలో, అలాగే క్లాక్ టవర్ వద్ద ఉన్న చర్చిలలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా కోట్లాదిమంది ప్రజలు నిర్వహించుకుంటున్న క్రిస్మస్ కు ఎంతో ప్రత్యేకత ఉందని,క్షమించే గుణం ఉన్నవారు క్రైస్తవులని, వారందరూ పేదలకు ఉచిత సహాయం చేస్తారని, ప్రేమకు, శాంతికి ప్రతిరూపం క్రిస్టమస్ అని అన్నారు. ఏసుక్రీస్తు బోధనలను ప్రతి ఒక్కరూ పాటిస్తే హింసకుతావులేదని, శాంతి, ప్రేమ మాత్రమే ఉంటుందని అన్నారు. క్రిస్మస్ సందర్భంగా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు. జిల్లాలోని ప్రజలందరూ క్రిస్మస్ వేడుకలను సుఖ, సంతోషాలతో జరుపుకోవాలని



ఆయన ఆకాంక్షించారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ క్రిస్మస్ సందర్భంగా జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. జీసస్ క్రిస్ట్ ప్రపంచానికి ఒక గొప్ప సందేశం ఇచ్చారని, క్రిస్మస్ సందర్భంగా అందరికి మంచి జరగాలని ఆమె ఆకాంక్షించారు. మంత్రి క్లాక్ టవర్ వద్ద మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సెంట్రల్ లైటింగ్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమాలలో మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, చర్చి ఫాదర్ జోసెఫ్ రెడ్డి, బిషప్, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన వరంగల్ జిల్లా ఓ బి సి చైర్మన్ ఓర్స్ తిరుపతి



నర్సంపేట డిసెంబర్ 25( తెలంగాణ పత్రిక ప్రతినిధి)నర్సంపేట పట్టణంలోని సర్వాపురం గ్రామంలో తోకల ఉప్పలయ్య అనే యాదవ్ అనారోగ్య కారణంగా హాస్పటల్లో ట్రీట్మెంట్ చేసుకోవడం జరిగింది. అట్టివారి వారి బిల్లులను సీఎం రిలీఫ్ ఫండ్ కు అప్లై చేసుకో గా ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 20 వేల రూపాయలు మంజూరు చేసి చెక్కు రిలీజ్ చేయడం జరిగింది, అట్టి చెక్కును తోకలు ఉప్పలయ్య కుటుంబానికి చైర్మన్ ఓ బి సి వరంగల్ జిల్లా ఓర్స్ తిరుపతి మరియు ఐదో వార్డ్ ఇంచార్జ్ అన్నం నరసింహారెడ్డి వారి కుటుంబ సభ్యులకు చెక్కు అందజేయడం జరిగింది ప్రతి పేద కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలియజేయడం జరిగింది.

# కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి

### - మెదక్ పర్యటనలో సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ నాయకులు సాకి ఆనంద్

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 25 (తెలంగాణ పత్రిక): కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి జరుగుతుందని సిద్దిపేట జిల్లా ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు సాకి ఆనంద్ అన్నారు. బుధవారం మెదక్ జిల్లా పర్యటనలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు సాకి ఆనంద్ మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుతో కలిసి సీఎం రేవంత్ రెడ్డికి వెంకటేశ్వర స్వామి ఫోటో అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో ముందు వరుసలో ఉంచేందుకు నెఋవిరామంగా సీఎం కృషి చేస్తున్నారన్నారు. పదేళ్లు పరిపాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్కరికైనా ఉద్యోగాన్ని ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ఏడాది పాలనలో యువతకు, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి ప్రజల మన్ననలు పొందారని అన్నారు. దళితున్ని సీఎంగా చేస్తానని చెప్పి కెసిఆర్ మోసం చేశారన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే ఏకకాలంలో లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని చెప్పి... రుణమాఫీ చేయకుండా తెలంగాణ



రైతాంగాన్ని మోసం చేశారని బీఆర్ఎస్ పాలనపై మండిపడ్డారు. సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు సిద్దిపేట పట్టణానికి చెందిన దళితులకు స్వర్గీయ ఇందిరాగాంధీ ఇచ్చిన భూములను లాక్కొని నానా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజల మన్ననలు పొందుతున్న కాంగ్రెస్ పాలనను చూసి ఓర్వలేక హరీష్ రావు, కేటీఆర్ లు కల్లబొల్లి మాటలు మాట్లాడుతున్నారని చెప్పారు. అధికారంలో ఉన్నప్పుడు అన్ని వర్గాల ప్రజలను మోసం చేసి... తెలంగాణ రాష్ట్ర సంపాదన దోచుకున్న దొరల గడీలను బద్దలు కొట్టిన చరిత్ర తెలంగాణ ప్రజలకు దక్కిందన్నారు.

# సామాజిక రుగ్మతలకు మనుస్మృతియే ప్రధాన కారణం

### - భారత రాజ్యాంగమే అన్ని వర్గాలకు రక్షణ-రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది- డిబీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్- డిబీఎఫ్ ఆధ్వర్యంలో మనుస్మృతి ప్రతుల దహనం

కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (డిసెంబర్ 25) సమాజంలో నెలకొన్న అనేక అసమానతలకు,కుల వివక్షత, అంటరానితనం,స్త్రీలపై జరిగే దాడులు,దౌర్జన్యాలకు ప్రధాన కారణం మను ధర్మ శాస్త్ర మేనని అందుకే దానిని 1927 వ సంవత్సరం డిసెంబర్ 25న అంబేద్కర్ దహనం చేశారని దళిత బహుజన ఫ్రంట్ (డిబీఎఫ్) జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్ తెలిపారు.

బుధవారం కమలాపూర్ మండలంలోని గూనిపర్తిలో డిబీఎఫ్ ఆధ్వర్యంలో మనుస్మృతి ప్రతులను దహనం చేశారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించటానికి ముందు మను ధర్మశాస్త్రమే ఇక్కడ అమల్లో యుండి శూద్ర, అతిశూద్ర కులాలకు,స్త్రీలకు ఎలాంటి హక్కులు లేకుండా బానిసలుగా మార్చిందని,కానీ భారత రాజ్యాంగం అన్ని వర్గాలకు రక్షణ కవచంగా ఉంటుందని దీనిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉన్నదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డిబీఎఫ్ మండల అధ్యక్షుడు మోరే ఐలయ్య, నాయకులు మోరే రంజిత్, మిరపటి రవి,ముత్యాల భూషన్న,మోరే మొగిలి, ముత్యాల కొమురయ్య, మోరే సారయ్య,బొట్ల మొగిలి, మిరుపటి చిన్న రాజయ్య, మోరే సుభద్ర తదితరులు పాల్గోన్నారు.



# శాత్రాజుపల్లి లోని చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



వేములవాడ, డిసెంబర్ 25,(తెలంగాణ పత్రిక) రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ పరిధిలోని శాత్రాజుపల్లిలో సత్య దైవార్చనలయంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.. వారు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయని అన్నారు.. భారత దేశం సర్వ మతాల సమ్మేళనమని అన్నారు. ప్రేమ, సహనం, త్యాగం, దాతృత్వమనే సుగుణాల ఆచరణ ద్వారా మానవాళిని సన్మార్గం వైపు నడిపించిన ఏసుక్రీస్తు జీవనం అందరికీ ఆదర్శనీయమని అన్నారు..ఈ సందర్భంగా ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు..

# పట్టణంలోని యేసు రక్తం చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



జగిత్యాల పట్టణం డిసెంబర్ 25 (తెలంగాణ పత్రిక)పట్టణంలో గోవిందు పల్లె లోని యేసు రక్తము గార్డెన్స్ లో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్,వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,కౌన్సిలర్ కొలగాని ప్రేమలత సత్యం ,కౌన్సిలర్ బొడ్ల జగదీష్ ,పట్టణ నాయకులు,యూత్ నాయకులు,చర్చి పాస్టర్ లాజరస్ మరియు భక్తులు తదితరులు క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు.

# యువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ

**-వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ చేతుల మీదుగా నిరాశ్రయులకు అందజేత**

**-చలి తీవ్రతకు తట్టుకోలేని నిరాశ్రయులకు మీ వంతు సహకారం అందించండి -యువ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కానిస్టేబుల్ గొడిశెల రాజశేఖర్ గౌడ్**



వేములవాడ, డిసెంబర్ 25,(తెలంగాణ పత్రిక):రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో చలి తీవ్రతకు తట్టుకోలేక దేవాలయం సమీపంలో వున్న యాచకులకు, నిరాశ్రయులకు యువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి దుప్పట్లు పంపిణీ చేయటం జరిగింది.ఈ కార్యక్రమం కు వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, రూరల్ ఎస్ ఐ మారుతీ హాజరై దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ యువ ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందిస్తూ పోలీస్, ఆర్మీ ఉద్యోగాల కోసం శిక్షణ తీసుకుంటున్న అభ్యర్థులు మరియు ఉద్యోగం లో చేరిన యువతీ యువకులు ఇలాంటి సేవా కార్యక్రమాలలో పాల్గొని సమాజ సేవ చేయటం అభినందనీయం అని భవిష్యత్ లో మరింత సమర్థవంతంగా డ్యూటీ చేస్తూ సమాజాన్ని రక్షిస్తారు అని యువకులను అభినందించారు.అనంతరం యువ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కానిస్టేబుల్ గొడిశెల రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ రాత్రి వేళలో పట్టణం లో తిరుగుతూ ఎవరికైతే దుప్పటి లేదో వారిని గుర్తించి దుప్పట్లు పంపిణీ చేయటం జరిగింది అని,రానున్న రోజుల్లో చలి తీవ్రత ఎక్కువ అవుతుంది కాబట్టి మీ మీ ఏరియాలలో ఎవరైనా అభాగ్యులు ఉంటే వారికి కప్పుకోడానికి దుప్పట్లు లేనట్టు అయితే దుప్పట్లు దానం చేసి మానవత్వం చాటుకోవాలి అని తెలిపారు. ఈ కార్యక్రమం లో యువ ఫౌండేషన్ ఉద్యోగులుప్రశాంత్,గంగరాజు, అరుణ్ సింగ్, అరవింద్ అభ్యర్థులు రామ్ కుమార్,సాయి, రాకేష్ ఫౌండేషన్ జనరల్ సెక్రటరీ గడ్డం ప్రశాంత్ చిన్నారులు సిరి చందన, అభినవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏసుక్రీస్తు జననం మానవాళికి రక్షణ





**-సీఐ చరమంద రాజు**

తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జి డిసెంబర్ 25ఏసుక్రీస్తు జననం మానవాళికి రక్షణ అని హుజూర్నగర్ సిఐ గజ్జె చరమంద రాజు అన్నారుమఠంపల్లి మండల కేంద్రంలో హోసన్నా మందిరంలో పాస్టర్ రమేష్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యేసుక్రీస్తు జన్మదిన వేడుకల్లో భాగంగా హోసన్న మందిరంలో హుజూర్నగర్ సిఐ గజ్జె చరమందరాజు పాల్గొని కేక్ కట్ చేసి అందరికీ క్రీస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు.ఇట్టి కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మేము రక్షక బటులమనీప్రభువైన ఏసుక్రీస్తు లోకానికి రక్షకుడు అని సి ఐ సందేశాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మఠంపల్లి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదూరి కిషోర్ రెడ్డి హోసన్నా మందిరం సంఘస్తులు పాల్గొన్నారు.

# ఆస్తి పంచుకుని అంత్యక్రియలకు రాని బంధువులు



జగిత్యాల పట్టణం డిసెంబర్ 25 (తెలంగాణ పత్రిక)జగిత్యాల పట్టణమునకు చెందిన సాధుల సత్తమ్మ తన సొంత ఇంట్లోనే నివాసం ఉంటుంది. ఈమెకు ఎవరూ లేకపోవడంతో బంధువులను తనకు తోడుగా పెట్టుకుంది. తనను బాగా చూసుకుంటారు అనుకుందో ఏమో గానీ తనతో వున్న బంధువులకు సత్తమ్మ ఆస్తిని పంచి ఇచ్చింది. అయితే కొంత కాలంగా సత్తమ్మ అనారోగ్యంతో బాధపడుతుంది. దీంతో వైద్యం పొందుతూ ఆమె నిన్న ఆసుపత్రిలో మృతి చెందింది. మృతదేహాన్ని ఆంబులెన్స్‌లో సత్తమ్మ ఇంటికి తరలించారు. అక్కడ సత్తమ్మ మృత దేహాన్ని బంధువులు ఇంట్లోకి తీసుకుని రావద్దని, మీరే ఏమైనా చేసుకోవాలని, మాకు సంబంధం లేదంటూ చేతులు దులుపుకున్నారు. సాయంత్రం నాలుగు గంటల నుండి రాత్రి 12 గంటల వరకు సత్తెమ్మ మృతదేహాన్ని ఆమె సొంతింట్లోనే ఉంచేందుకు బంధువులు అంగీకరించలేదు. దీంతో సత్తమ్మ మృతదేహం 6 గంటలకు పైగా అంబులెన్స్ లోనే ఉంది. సత్తమ్మ మృతదేహాన్ని చూస్తు ఉండలేక అక్కడున్న స్థానికులు ఆమె పాత ఇంటి తాళాలు పగలగొట్టి మృతదేహాన్ని ఉంచారు. సత్తమ్మ బంధువులు వున్న వారందరికి మృతి వార్త తెలిపారు. అయితే ఎవరూ రాలేదు. ఈ రోజు ఉదయం ఎవరు రాకపోవడంతో ఇరుగుపొరుగువారు అదే అంబులెన్స్‌లో అంత్యక్రియలకు తరలించారు. సత్తమ్మ ఆస్తులు పంచుకున్న రక్త సంబంధీకులు కొరివి పెట్టేందుకు కూడా ముందుకు రాలేదు. దీంతో అక్కడే ఉన్న కొంతమంది దహన సంస్కారాలు పూర్తి చేశారు. కనీస మానవత్వం లేకుండా వ్యవహరించిన సత్తమ్మ బంధువుల తీరుపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సత్తమ్మ ఆస్తిని పంచుకుని ఆమె అంత్యక్రియలు కూడా చేయలేదని మండిపడ్డారు.

# ఏసుక్రీస్తు బోధనలు సర్వమానవాళికి మార్గదర్శకం

**-క్రిస్టియన్ మైనారిటీల అభివృద్ధికి ప్రభుత్వం కృషి**

**-జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్**



జగిత్యాల పట్టణం, డిసెంబర్ 25, (తెలంగాణ పత్రిక):ఏసుక్రీస్తు బోధనలు ఒక మతానికి సంబంధించినవి కావని, యావత్తు మానవాళికి మార్గదర్శకత్వమని జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని మతాల సారాంశం మానవత్వమేనని ప్రపంచానికి బోధించిన శాంతి దూత ఏసు అని, క్రిస్టియన్ మైనారిటీల సర్వతో ముఖాభివృద్ధికి రాష్ట్ర ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. సర్వ మతాలకు రక్షణ కల్పించడమే తెలంగాణ ప్రజా ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమన్నారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా చర్చిల నిర్మాణానికి, మరమ్మతులకు, ఆధునీకరణకు, మౌలిక వసతుల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.

# రామాజీ పేట్ లో ఘనంగా మాజీ ప్రధాని వాజ్ పాయ్ జయంతి వేడుకలు...



జగిత్యాల జిల్లా డిసెంబర్ 25(తెలంగాణ ప్రతిక జిల్లా ప్రతినిధి): రాయికల్ మండల రామాజీ పేట్ గ్రామం లో మాజీ ప్రధాని,భారత రత్న అటల్ బిహారీ వాజపేయి 100వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అటల్ బిహారీ వాజపేయి సేవలను స్మరించుకున్నారు.అనంతరం సీట్ల పంపిణీ చేశారు.జయంతి వేడుకలను పురస్కరించుకొని గ్రామంలోని 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పార్టీ ప్రధాన కార్యదర్శి గ్రామ మాజీ ఎంపీటీసీ ఆకుల మహేష్ మాట్లాడుతూ దేశ ప్రధానిగా అటల్ బీహార్ వాజ్ పాయ్ ఎన్నో గణనీయమైన సంస్కరణలు చేపట్టి దేశ ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా చాటినారని, హిందూ ధర్మ పరిరక్షణకు దేశ భద్రతకు అనేక సంస్కరణలు చేసి గొప్ప ప్రధానిగా సేవలందించి భారతరత్నగా నిలిచారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో గ్రామ బూత్ అధ్యక్షులు ఎనుగంటి నాగరాజు,పార్టీ నాయకులు ఆర్మూరి నరేందర్(డిష్ రెడ్డి),గడ్డం మల్లారెడ్డి,చిట్యాల లక్ష్మణ్,ఇద్దం గంగారెడ్డి,నేతుల తిరుపతి,కనికరపు రాజేష్,మ్యా కల రాజేష్,పందిరి శ్రీనివాస్,బంటీ,శివ,దానవెని రాజేందర్,బొడ్డుపల్లి మహేందర్,నరేందర్,దొడిమెల్లి రత్నాకర్, గంగ రెడ్డి,రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఎ.బి వాజ్ పాయ్ నూరవ శత జయంతి సేవా దివస్ కార్యక్రమంలో పండ్ల పంపిణీ





పాలకుర్తి,డిసెంబర్ 25(తెలంగాణ పత్రిక):బుధవారం రోజు పాలకుర్తి మండల కేంద్రంలో మండల అధ్యక్షులు దుంపల సంపత్ ఆధ్వర్యంలో చౌరస్తాలో వాజ్పేయి జయంతి సందర్భంగా వారి ఫోటోకు పూలమాలవేసి నివాళులు అర్పించి అలాగే సేవా దివస్ కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రభుత్వ దవఖానలో పండ్లు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి కడుదుల నిరంజన్,జిల్లా నాయకులు కమ్మగాని శ్రీకాంత్,ప్రధాన కార్యదర్శులు మారం రవి, పెనుగొండ సోమేశ్వర్, వేల్పుల దేవరాజు,పట్టణ అధ్యక్షులు పబ్బసంతోష్.మండల ఉపాధ్య క్షులు బోనగిరి శ్రీను,బీజేవైఎం జిల్లాకార్యదర్శి రానా ప్రతాప చారినాయకులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను గ్రామసభల ద్వారా ఎంపిక చేయాలి

**-సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి**



పాలకుర్తి డిసెంబర్ 25 (తెలంగాణ పత్రిక):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికను గ్రామసభలు నిర్వహించి పారదర్శకంగా ఎంపిక చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మూకు కనుక రెడ్డి అన్నారు.బుధవారం పాలకుర్తి నియోజకవర్గం లో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ స్మారక భవనంలో సిపిఎం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సోమసత్యం అధ్యక్షత వహించగా కనకా రెడ్డి పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గానికి 3500 అని ఇండ్లు మాత్రమే అని అంటున్నారని అలా ఇవ్వడం వల్ల ఒక్క గ్రామానికి 10 -20 ఇండ్లు మాత్రమే వస్తాయని ఒక్కొక్క గ్రామంలో చాలామంది నిరుపేదలు ఉన్నారని ఈ లెక్క ప్రకారం వారు చెప్పే లెక్క సరిపోదని అర్హులైన వారందరికీ ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని వారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆర్ గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారులి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం దాటుతున్నప్పటికీ లోటు బడ్జెట్ పేరుతో సంక్షేమ పథకాల అమల్లో అలసత్వం ప్రదర్శిస్తుందన్నారు. ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకొని బస్సుల సంఖ్యను పెంచాలన్నారు. వితంతు పెన్షన్. అర్హులైన వారందరికీ కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలన్నారు. పై సమస్యల పైన స్టేషన్ఘన్పూర్ లో జరుగుతున్న జిల్లా మహాసభలో చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు.ఈనెల 27,28 తేదీలలో స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ కేంద్రంలో సిపిఎం జిల్లా మహాసభలు నిర్వహిస్తున్నామని, 27న జరిగే బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం , రాష్ట్ర నాయకులు హాజరవుతున్నారని కావున ప్రజలు కార్మికులు, రైతాంగం పెద్ద ఎత్తున పాల్గొని బహిరంగ సభను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, మండల కమిటీ సభ్యులు ఏదునూరి మదర్, నాయకులు జక్కుల సోమన్న తదితరులు పాల్గొన్నారు.

# క్రీస్తు బోధనలు మన జీవితానికి మార్గదర్శకాలు

**-ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

**-మండల కేంద్రంలోని చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే**

పాలకుర్తి డిసెంబర్ 25 (తెలంగాణ పత్రిక):పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి క్రిస్మస్ పండుగ సందర్భంగా పాలకుర్తి మండల కేంద్రంలోని చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు కేక్ కట్ చేసి, క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ పండగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. క్రిస్మస్ పండుగ విశ్వమానవ సౌభ్రాతృత్వానికి, ప్రేమకు, శాంతికి ప్రతీక అని పేర్కొన్నారు. ప్రభువైన యేసు క్రీస్తు బోధనలు మన జీవితాలకు మార్గదర్శకాలు అని, ప్రేమ, క్షమా ధర్మాలు మనందరికీ స్ఫూర్తి కలిగించాలన్నారు..క్రిస్మస్ పండగ అన్ని వర్గాల ప్రజలను ఏకతాటిపైకి తీసుకురావడం ద్వారా సద్విమర్శను కలిగిస్తుందని వారు అభిప్రాయపడ్డారు. అన్ని మతాల మధ్య సమానత్వం, సౌహార్దం పెంపొందించడం తన ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు.ఈ శుభదినం ప్రజలందరికీ శ్రేయస్సు, సంతోషం, ఆరోగ్యాన్ని అందించాలని ఆకాంక్షించారు. అలాగే పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, పట్టణ అధ్యక్షులు నాగన్న, మాజీ సర్పంచ్ యాకంత రావు, మండల యువజన అధ్యక్షులు హరీష్, స్థానిక ప్రజలు, క్రైస్తవ సోదరులు, పాస్టర్లు, మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు..

# గోదావరి జలాల ద్వారా ములుగు నియోజకవర్గాన్ని సష్యశమలం చేస్తాం





## -రైతును రాజు చెయ్యడమే మా ప్రభుత్వ లక్ష్యం.- మంత్రి సీతక్క

ఏటూరునాగారం(ములుగు) డిసెంబర్25 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా బ్యూరో:ములుగు పంపు హౌస్ నుండి గోదావరి జలాలు జంగాల పల్లి బంజరు చెరువుకు నీటిని విడుదల చేసిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్కఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్లక్షం మూలన ములుగు నియోజక వర్గానికి చుక్క నీరు ఇవ్వకుండా సిద్దిపేట సిరిసిల్లకు నీళ్లను తరలించుకుపోయారు అని మంత్రి సీతక్క అన్నారురాబోయే రోజుల్లో ములుగు పంపు హౌస్ నుండి కొత్త గూడ గంగారాం మండలాలకు గోదావరి జలాలు అందించి ఆ రైతాంగాన్ని ఆదుకుంటామని రెండు పాటలకు నీళ్లను అందిస్తామని త్వరలోనే పంపు హౌస్ నుండి కాశిం దేవిపేట మీదిగా కేనాయిల్ ద్వారా లక్నవరం కు నీళ్లను పంపింగ్ చేసుకోవడం జరుగుతుంది అని రైతులను రాజులుగా చెయ్యడమే మా ప్రభుత్వ లక్ష్యమని మంత్రి వర్యులు సీతక్క అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మన్ బాణోత్ రవి చందర్ తో పాటు అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు

# భారత మాజీ ప్రధాని జయంతి వేడుకలు

తెలంగాణ పత్రిక .వేములవాడ. డిసెంబర్ 25.భారత మాజీ ప్రధాని భారతరత్న భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకులలో ముఖ్యులు అయినటువంటి అటల్ బిహారీ వాజ్ పేయ్ శత జయంతి సందర్భంగా, బుధవారం వేములవాడ బిజెపి కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా, రాజన్న సిరిసిల్ల బీజేపీ అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ,విలువలతో కూడిన రాజకీయాలకు నిలువెత్తు నిదర్శనం అను పరీక్షల ద్వారా భారత అను శక్తిని ప్రపంచానికి చాటిన ధీశాలి ప్రతిపక్షలతో సైతం శభాష్ అనిపించుకున్న మహానేత అనేకమైన విప్లవాత్మక నిర్ణయాలతో దేశాన్ని ప్రగతి పథంలో నడిపిన మహా నాయకుడు పార్లమెంటు సాక్షిగా వారి అనేక ప్రసంగాల ద్వారా జీవించడం అయిన దేశం కోసమే మరణించడం అయిన దేశం కోసమే అని చాటుకున్న భరతమాత ముద్దుబిడ్డ శ్రీ అటల్ బిహారీ వాజ్ పేయ్ సేవలను మననం చేసుకుంటూ నరేంద్ర మోడీ పాలనలో భారత్ వికసిత్ భారత్ లక్ష్యంగా కొనసాగుతుందంటే కారణం ఆనాడు వారు చూపిన మార్గమే వారు చూపిన మార్గంలోనే ఈరోజు నరేంద్ర మోడీ గారి పాలన కొనసాగడం దాన్లో భాగంగానే ఈరోజు సుపరిపాలన దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని తెలుపుతూ వారి



సేవలను మననం చేసుకోవడం జరిగిందని చెప్పుకొచ్చారు.ఈ కార్యక్రమం లో బిజెపి పట్టణ అధ్యక్షులు కౌన్సిలర్ రేగుల సంతోష్ బాబు ,రూరల్ మాజీ ఎంపీపీ బండ మల్లేశం ,పిన్నింటి హనుమన్లు, అక్క పెల్లి వివేక్ రెడ్డి ,గుడిసె మనోజ్ ,రేగుల రాజకుమార్ ,నామాల శేఖర్ బిల్ల కృష్ణ, నేరెళ్ల సాయికుమార్,మమిండ్ల లక్ష్మీరాజం ,రేగుల శ్రీకాంత్ జవాజి రాజశేఖర్, సగ్గు రాహుల్ ,అన్నం నరసయ్య నగేష్ ,రమేష్ బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# 75 వ సారి రక్తదానం చేసిన డాక్టర్ బాలు..

## -17 సంవత్సరాల నుండి రక్తదానంలో సేవలు.

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 25:కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు బుధవారం ప్రభుత్వ సాధారణ వైద్యశాల కామారెడ్డిలో వారి మాతృమూర్తి స్వర్గీయ నీల విమల 12 వ వర్ధంతి సందర్భంగా 75 వ సారి రక్తదానం చేసి ఎమరాల్డ్ రక్తదాతల క్లబ్ లో నమోదు కావడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమని రక్త దానం చేయడం వలన గుండె సంబంధిత,క్యాన్సర్ లు వంటి వ్యాధులు వచ్చే అవకాశాలు తక్కువ అని అన్నారు. ఆరోగ్యంగా ఉన్న వ్యక్తులు ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం 15 రోజులకు ఒకసారి ప్లేట్ లెట్స్ ను అందజేసే అవకాశం ఉంటుందని అన్నారు.రక్తదానం పట్ల ఉన్న అపోహలను విడనాడి స్వచ్ఛందంగా రక్తదానానికి ముందుకు రావాలన్నారు ఆపదలో ఉన్న వారికి సకాలంలో రక్తాన్ని అందజేయడానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నామని,2025 వ సంవత్సరంలో తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేస్తామని అన్నారు.రక్తదానం చేయాలనుకున్నవారు వారి యొక్క వివరాలను 9492874006 నంబర్ కి తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ సలహాదారులు ఎర్రం చంద్రశేఖర్,బ్లడ్ బ్యాంక్ టెక్నీషియన్ నూర్ సింగ్ లు పాల్గొనడం జరిగింది.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులను గ్రామసభల ద్వారా ఎంపిక చేయాలి

## -సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి



పాలకుర్తి డిసెంబర్ 25 (తెలంగాణ పత్రిక):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికను గ్రామసభలు నిర్వహించి పారదర్శకంగా ఎంపిక చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మూకు కనుక రెడ్డి అన్నారు.బుధవారం పాలకుర్తి నియోజకవర్గం లో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ స్మారక భవనంలో సిపిఎం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సోమసత్యం అధ్యక్షత వహించగా కనకా రెడ్డి పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గానికి 3500 అని ఇండ్లు మాత్రమే అని అంటున్నారని అలా ఇవ్వడం వల్ల ఒక్క గ్రామానికి 10 -20 ఇండ్లు మాత్రమే వస్తాయని ఒక్కొక్క గ్రామంలో చాలామంది నిరుపేదలు ఉన్నారని ఈ లెక్క ప్రకారం వారు చెప్పే లెక్క సరిపోదని అర్హులైన వారందరికీ ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని వారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆర్ గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారులి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం దాటుతున్నప్పటికీ లోటు బడ్జెట్ పేరుతో సంక్షేమ పథకాల అమల్లో అలసత్వం ప్రదర్శిస్తుందన్నారు. ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకొని బస్సుల సంఖ్యను పెంచాలన్నారు. వితంతు పెన్షన్. అర్హులైన వారందరికీ కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలన్నారు. పై సమస్యల పైన స్టేషన్ఘన్పూర్ లో జరుగుతున్న జిల్లా మహాసభలో చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు.ఈనెల 27,28 తేదీలలో స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ కేంద్రంలో సిపిఎం జిల్లా మహాసభలు నిర్వహిస్తున్నామని, 27న జరిగే బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం , రాష్ట్ర నాయకులు హాజరవుతున్నారని కావున ప్రజలు కార్మికులు, రైతాంగం పెద్ద ఎత్తున పాల్గొని బహిరంగ సభను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, మండల కమిటీ సభ్యులు ఏదునూరి మదర్, నాయకులు జక్కుల సోమన్న తదితరులు పాల్గొన్నారు.

# భారతరత్న మాజీ ప్రధాని వాజ్ పాయ్ జయంతి వేడుకలు.





## -జీడి మల్లేష్ జమ్మికుంట పట్టణ బిజెపి అధ్యక్షుడు.

హుజురాబాద్ డిసెంబర్ 25 (తెలంగాణ పత్రిక)అటల్ బిహారీ వాజ్పేయి అజాతశత్రువు అని జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు మల్లేష్ అన్నారు. అటల్ బిహారీ శతజయంతిని పురస్కరించుకొని జమ్మికుంట పట్టణ బిజెపి అధ్యక్షుడు మల్లేష్, స్థానిక బిజెపి నాయకులతో కలిసి గాంధీ చౌరస్తాలో వాజ్ పాయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం జమ్మికుంట ప్రభుత్వ దవఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ అటల్ బిహారి వాజ్ పాయ్ కర్మ యోగి,యుగ పురుషుడు, గొప్ప రాజనీతిజ్ఞుడు, నిరాడంబరుడు,అటల్ జీ అని కొనియాడారు. అతని శత జయంతి సందర్భంగా భారతదేశం యొక్క పురోగతి, ఐక్యత మరియు ప్రపంచ స్థాయిలో భారతదేశానికి తెచ్చిన గౌరవాన్ని, ఆయన చేసిన అసమానమైన సేవలను గుర్తు చేసారు.ఆయన నాయకత్వం, వివేకం, దేశాభివృద్ధి పట్ల తిరుగులేని నిబద్ధత మనకు అనునిత్యం స్ఫూర్తినిస్తూనే ఉన్నాయని, ఈ ప్రత్యేక సందర్భంగా ఆయన అపురూపమైన వారసత్వం మరియు ఆయన మనందరిలో నింపిన విలువలు భావితరాలకు గుర్తుంటాయని, ఆయన ఆశయ సాధన కోసం బిజెపి కార్యకర్తలు ఆయన చూపిన విలువలతో కూడిన బాటలో ప్రయాణించాలని జీడి మల్లేష్ బిజెపి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జీడిమల్లేష్, కంకణాల రామారెడ్డి, దొంతుల రాజకుమార్, కైలాస్కోటి గణేష్, ఇటికాల సరూప, మోతే స్వామి, తూడి రవిచంద్ర రెడ్డి,బచ్చు శివన్న, రాకేష్ ఠాగూర్,గండికోట సమ్మయ్య, బూరుగుపల్లి రాము, శనిగారపు రవి, రేవెల్లి శ్రీనివాస్, పొనగంటి రవి, ఊడుగుల మహేందర్,ఎ రామస్వామి, శ్రీవర్తి ప్రవీణ్, కొండపర్తి ప్రవీణ్, కన్నబోయిన బద్రి, అప్పల రవీందర్, పోలు అన్నమయ్య, పత్తి జనార్ధన్ రెడ్డి, వేముల జగన్, చిట్టిమల్ల ఉపేందర్,దాసరి వెంకట నర్సయ్య, రావుల మహిపాల్, వీణవంక శివ, తాటి కంటి మల్లేశం, కల్లూరి సదానందం, నిమ్మల శంకర్, మంథని అశోక్, అయిత సంతోష్,మిల్కూరి రాజు, ఆకుల పోశయ్య,గాజుల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# బోధన్ జిల్లా ఆసుపత్రి లో ట్రైనర్స్ పిల్లలకు ల్యాబ్ అప్పజేత..

## –పని నేర్చుకుంటున్న పిల్లలకు ఎమర్జెన్సీ ల్యాబ్ బాధ్యతలు అప్ప చెప్పిన సిబ్బంది.
## - ఎమర్జెన్సీ రక్త పరీక్షలు పిల్లల చేత చేయిస్తున్న సిబ్బంది..
## - రిపోర్ట్స్ పిల్లల చేత నే డిస్పజ్ చేయిస్తున్న వైనం.
## - ట్రైనర్స్ పిల్లలకు పూర్తి ల్యాబ్ బాధ్యతలు ఇవ్వడం ఏంటని?ప్రజల ఆగ్రహం..



బోధన్ నియోజకవర్గం ప్రతి నిధి డిసెంబర్ 25 ( తెలంగాణ పత్రిక )బోధన్ పట్టణం నందు ఉన్న జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి లో ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు. అక్కడి రెగ్యులర్ సిబ్బంది నిర్వర్తించాల్సిన బాధ్యతలు ట్రెనర్స్ పిల్లలకు అప్ప చెప్పి బయట పడుతున్నారు.రెగ్యులర్ సిబ్బంది ఎమర్జెన్సీ సమయ లలో చెయ్యవలసిన రక్త పరీక్షల ను ట్రెనర్స్ పిల్లలకు అప్పచెప్పడం పై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.పని నేర్చుకోవాల్సిన పిల్లలకు పూర్తి రక్త పరీక్షల మిషిన్లు అప్పజెప్పడం వాళ్ళ చేతనే పరీక్షలు చేయించి, బాధ్యత గల ల్యాబ్ టెక్నీషియన్ రిపోర్ట్ డిస్పర్జ్ చెయ్యకుండా పిల్లలు డిస్పర్జి చేస్తున్నారని ప్రజలు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న ఓడితల ప్రణవ్..

## -వైభవంగా క్రిస్మస్ వేడుకలు..
## - యేసుక్రీస్తు బోధనలు ప్రపంచానికి ఆదర్శం.
## - నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా క్రిస్మస్ వేడుకలు.
## - ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ప్రణవ్.



హుజురాబాద్ డిసెంబర్ 25 (తెలంగాణ పత్రిక)చెడుపై మంచికి విజయంగా,దుర్మార్గం నుంచి సన్మార్గం వైపు,మానవత్వాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన యేసు క్రీస్తు బోధనలు ప్రపంచానికి ఆదర్శమని హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు.క్రిస్మస్సందర్భంగాహుజురాబాద్నియోజకవర్గంలోనిహుజురాబాద్,జమ్మికుంట,కమలాపూర్ మండలాల్లోని చర్చిల్లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఏసుక్రీస్తు బోధించిన బోధనలు ఇప్పటికి ప్రపంచం ఆచరిస్తుందని తద్వారా ప్రపంచానికి శాంతిని,కరుణ,ప్రేమను పరిచయం చేసి సన్మార్గం వైపు దారి చూపారాని అన్నారు.ఏసుక్రీస్తు ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకుంటున్నట్లు,కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాలకు సమన్యాయం పాటిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# బిజెపి ఓబిసీ మోర్చా ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ , రక్తదానశిబిరం

అటల్ బిహారీ వాజ్ పాయ్ శతజయంతి, సుపరిపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం రోజున గంగాధర మండల కేంద్రంలో బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు దూలం కళ్యాణ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య, రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగారెడ్డి కృష్ణారెడ్డి హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ముందుగా భారతరత్న , మాజీ ప్రధాని వాజ్ పాయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ



సందర్భంగా గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూభారత రాజకీయాలలో ఒక నూతన శకానికి నాంది పలికిన గొప్ప రాజనీతిజ్ఞుడు , తన చివరి శ్వాస వరకు దేశ సేవకే జీవితాన్ని అంకితం చేసిన గొప్ప దేశభక్తుడు, నిష్కలంకుడు , కర్మజీవి , అజాతశత్రువు , భరతమాత ముద్దుబిడ్డ భారత మాజీ ప్రధాని , భారతరత్న అటల్ బిహారీ వాజపేయి అని కొనియాడారు. శత జయంతి సందర్భంగా ఆ మహనీయునికి బిజెపి పక్షాన నివాళులు అర్పిస్తున్నట్లు చెప్పారు. ఇట్టి కార్యక్రమంలోజిల్లా ఉపాధ్యక్షులు వాసుదేవ రెడ్డి, పేరుక శ్రవణ్, చంద్రశేఖర్, ప్రశాంత్,రెండ్ల శ్రీనివాస్, దాసరి ఆంజనేయులు, గౌరీశం, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు

# ఒంటి కాలు పై నిలబడి సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన



సిరిసిల్ల, డిసెంబర్ 25,(తెలంగాణ పత్రిక):రాజన్న సిరిసిల్ల సిరిసిల్ల పట్టణంలోని ఒంటి కాలు పై నిలబడి సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన ప్రభుత్వం వెంటనే స్పందించి సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలంటూ బుధవారం ఒంటికాలిపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. వినూత్న నిరసన కార్యక్రమంలో భాగంగా బుధవారం 16 వ రోజు కలెక్టర్ ఆఫీస్ చౌరస్తా వద్ద ఉద్యోగులంతా ఒంటి కాలి పై నిలబడి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట నిలబెట్టుకోవాలంటూ నినదించారు. విద్యాశాఖలో కీలకంగా ఉంటూ రెగ్యులర్ ఉద్యోగులకు ఏమాత్రం తీసిపోకుండా కష్టపడుతున్నామని వారు పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే వారిని రెగ్యులర్ చేయాలని, అంతవరకు పే స్కేల్ విధానం అమలు చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష అన్ని విభాగాలకు చెందిన ఉద్యోగులు పాల్గొన్నారు.

## స్వర్గీయ అటల్ బిహారీ వాజపేయి శత జయంతి ఉత్సవాలు..



కోరుట్ల డిసెంబర్ 25( తెలంగాణ పత్రిక)భరతమాత ముద్దుబిడ్డ భారతరత్న మాజీ ప్రధాని భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకులలో ఒకరైన స్వర్గీయ అటల్ బిహారీ వాజపేయి శత జయంతి ఉత్సవాల సందర్భంగా 22వ వార్డులోబాలాజీ రోడ్ రామ్ నగర్ లొ మహానుభావుని విగ్రహానికి పూలమాలవేసి భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. అలాగే స్థానిక ప్రభుత్వ దావఖానలో రోగులకు పండ్లు పాలు పంచుతూ ఆ మహనీయుడు చేసిన సేవలను వారికి వివరిస్తూ స్మరించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆయన చూపిన బాటలో నడుస్తూ ఆయన ఆశయాలను కొనసాగించాలని కోరడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాడవేణి నరేష్ కౌన్సిలర్ పెండె%శీ% గణేష్,జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు సుదవేని మహేష్, సీనియర్ నాయకులు ఇందూరి సత్యం,చిరు మల్ల ధనుంజయ్, రాచమడుగు శ్రీనివాసరావు, జక్కుల జగదీశ్వర్, ఇట్యాల నవీన్, కంతం ఉదయ్, ఎర్ర రాజేందర్, సాడిగా మహేష్, గుండేటి సంజీవ్, దమ్మ సంతోష్, మేకల గణేష్, పాటు నర్సయ్య,గజ్జి రంజిత్, మరియు వార్డు ప్రజలు నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

## నల్లగొండలో మళ్లీ మొదలైన ఇసుక బ్లాక్ దందా



తుంగతుర్తి నియోజకవర్గ : ప్రతినిధి తెలంగాణ పత్రిక డిసెంబర్ 25నల్గొండ లో మళ్ళీ మొదలైన ఇసుక బ్లాక్ దందా ట్రాక్టర్ సంఘాలతో చేతులు కలిపిన మైన్నింగ్ ఆఫీసర్ లు నిమ్మకు నీరెత్తి నట్టు ఉన్న అదికారులు ఓపెన్ మార్కెట్ లో ట్రిప్ కు 3500 నుండి 5000 వరకు పిండుతున్నారు ఎవరికీ చెప్పుకోవాలో అర్థం కానీ వినియోగధారు లు బుక్ చేసుకుంటే 20 రోజులు అయినా రావడం లేదు రోజుకూ ఒకటి, రెండు క్యారీ లు మాత్రమే పెడుతు ఇసుక ను కావాలనే కుత్రిమ కొరత సృష్టిస్తున్నారు బిల్డర్ మహాషాయులారా ఇప్పటికాయినా మనం ఒక్కటీ కావాలి కానీసం మైనింగ్ ఆఫీస్ కు కలెక్టర్ ఆఫీస్ కు పోయి ఓ వినతి పత్రం ఇద్దాం ఇసుక సరఫరా లో ఇబ్బంది వల్ల భవనాలు నిర్మించుకుంటున్న వినియోగదారులు చాలా ఇక్కట్లు పడుతున్నారు రీచులు ఎక్కువ లేకపోవడం వల్ల ఆన్లైన్లో బుక్ చేసుకున్నటు ట్రాక్టర్ యజమానులు ఆన్ లైన్ రేటు కంటే అధిక రేటుకు అమ్ముతూ వినియోగదారులను ఇబ్బంది పెడుతున్నారని భవన నిర్మాణదారులు వాపోతున్నారు దీనిని మైనింగ్ అధికారులు చూసి చూడనట్టుగా వదిలేయడం వల్ల భవన నిర్మాణ వినియోగదారులకు ఇసుక తిప్పలు తప్పడం లేదు ఇప్పటికైనా మైనింగ్ అధికారులు స్పందించి నల్లగొండలో నీ దేవరకొండ రోడ్డు సాగర్ రోడ్డులో ఇసుక ట్రాక్టర్లు అడ్డాపై నిఘాఉంచి తగు చర్యలు తీసుకోవాలని విసుక వినియోగదారులు మైనింగ్ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఇజ్జత్ నగర్ వీకర్ సెక్షన్ కాలనీ క్రిస్మస్ వేడుకల్లో మాదాపూర్ డివిజన్ ప్రెసిడెంటు నగేష్ నాయక్..



రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, డిసెంబర్ 25, (తెలంగాణ పత్రిక)లోకరక్షకుడు యేసు క్రీస్తు జన్మదినము సందర్భంగా ఆయన విశ్వాసులు ఘనంగా జరుపుకునే క్రిస్మస్ వేడుకలను మాదాపూర్ డివిజన్ ఇజ్జత్ నగర్ వీకర్ సెక్షన్ కాలనీ వాసులు కోటయ్య, వెంకటేష్ బృందం నిర్వహించిన క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న మాదాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ నగేష్ నాయక్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వి.జగదీశ్వర్ గౌడ్, ఎంబీసీ ఛైర్మెన్ జేరిపేట్ జైపాల్ లు హాజరయ్యి వారికి క్రిస్మస్ పర్వ దినశు భాకాంక్షలుతెలిపారు. యేసు క్రీస్తు చూపిన మార్గం ప్రేమా, దయ, కరుణ సాటి మనిషి పట్ల కలిగి ఉండాలని ఈ సంధర్భంగా వారుతెలిపారు. మాదాపూర్ డివిజన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ నగేష్ నాయక్ మాట్లాడుతూ యేసుక్రీస్తు తను చూపిన ప్రేమ, కరుణ ద్వారా దేశమంతా విస్తరించిన దయామయుడు అని ఆయన చూపిన మార్గం అందరూ అనుసరించాలని, కరుణామయుడు యేసు క్రీస్తు జన్మదినం ను క్రిస్మస్ పర్వదినము గా జరుపుకుంటున్న ఇజ్జత్ నగర్ వీకర్ సెక్షన్ కాలనీ క్రిస్టియన్ సోదర, సోదరీమణులకు క్రిస్మస్ శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం పాస్టర్ లు ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రత్యేక అతిథులు గా వచ్చిన వారికి ప్రత్యేక ప్రార్థనలు చేసి ప్రభు ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, లింగబాబు, నాగేష్, గణేష్ యాదవ్,బ్రహ్మయ్య, సీత, కేశవ్, కృష్ణనాయక్ లు పాల్గొన్నారు..

## ప్రపంచ శాంతి కై ఏసుప్రభు బోధనలు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

### -క్రిస్టియన్,మైనార్టీలను అక్కున చేర్చుకునే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం



నర్సంపేట డిసెంబర్ 25( తెలంగాణ పత్రిక(ప్రతినిధి)ప్రపంచంలో అత్యధిక మంది ప్రజలు అన్ని దేశాలలో జరుపుకునే పండుగ క్రిస్మస్ పర్వదినం అని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి అన్నారు.క్రిస్మస్ పర్వదినం సందర్భంగా చెన్నారావుపేట తిమ్మారాయినీపాడ్ గ్రామంలో పునీత్ రాయప్ప బోధన పీఠం దేవాలయం చర్చ్ లో క్రిస్మస్ వేడుకలలో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి పాల్గొని మాట్లాడుతూ... క్రిస్టియన్ మైనారిటీలకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని,నర్సంపేట నియోజకవర్గం తో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరిపై ఏసుప్రభు ఆశీస్సులు ఉండాలని ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆ ప్రభువును కోరుకుంటున్నాను అన్నారు.ప్రపంచ శాంతికై ఏసుప్రభు బోధనలు చేశారని ప్రజలు శాంతియుత మార్గంలో పయనించాలని అన్నారు. అనంతరం నర్సంపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నర్సంపేట నియోజకవర్గం శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి క్రిస్మస్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చైర్మన్లు ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు విద్యార్థి సంఘం నాయకులు మహిళా నాయకులు అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ప్రపంచవ్యాప్తంగా జరుపుకొనే అతిపెద్ద పండుగ క్రిస్మస్





సూర్యాపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 25(తెలంగాణ పత్రిక ): ప్రపంచవ్యాప్తంగా కులమతాలకు అతీతంగా జరుపుకునే అతిపెద్ద పండుగ క్రిస్మస్ పండగని సూర్యాపేట డిఎస్పి రవికుమార్ తెలిపారు. బుధవారం క్రిస్మస్ పురస్కరించుకొని కాసింపేట బేతెస్త చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొని కేక్ కట్ చేసి వృద్ధులకు, వితంతువులకు, చీరలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అజ్ఞానం అంధకారం, అవివేకం, అనాలోచన ఇవన్నీ లోకంలో సంచరిస్తున్న సమయంలో, సమాజం అతలాకుతలం మవుతున్న సమయంలో దేవుడు మానవ శరీరధారియై ఈ లోకంలో సంచరించాడు అని తెలిపారు. క్రిస్మస్ సంబరం అనేది ఒక ప్రాంతం ఒక గ్రామం ఒక మండలం ఒక దేశానికి సంబంధించింది కాదని ప్రపంచవ్యాప్తంగా కుల మతాలకతీతంగా జరుపుకునే పండగ ఏదన్నా ఉన్నదంటే అది క్రిస్మస్ పండగ అని తెలిపారు. అలాంటి క్రీస్తు వేడుకల్లో మనం ఉండడం ఆనందదాయక అన్నారు. క్రీస్తు శకం, క్రీస్తు పూర్వం అని పాటలో చదువుకుంటామని, క్రీస్తు శకం అంటే క్రీస్తు పుట్టిన కాలం, క్రీస్తుపూర్వం అంటే క్రీస్తు పుట్టక మునుపని, ఇప్పుడు క్రీస్తు శకం అంటే క్రీస్తు పుట్టిన కాలంలో మనం ఉండడం ఆనందదాయకం గౌరవప్రదం అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి సతీమణి కవిత, బేటిష్ట మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు బిషప్ దుర్గం ప్రభాకర్, హెప్సిబా, అనంతుల నాగరాజు తప్పెట్ల తిరుపతి మీసాల తీతు బుడిగ నాగరాజు ఆదిమాళ్ళ బాబు మామిడి వెంకన్న మామిడి కిరణ్ రామకృష్ణ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏసు బోధించిన బోధనలు భావితరాలకు అందించాలి

### -ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి



తెలంగాణ పత్రిక ప్రతినిధి 26 మహబూబ్నగర్ జిల్లా.ఏసు ప్రభువు బధించిన బోధనలు భావితరాలకు అందించాలి అని ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా మహబూబ్ నగర్ పట్టణం లోని కల్వరీ యంబి చర్చి లో జరిగిన క్రిస్మస్ వేడుకలకు మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యులు శ్రీమతి డి కె అరుణ గారితో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పవిత్రమైన పండుగ సందర్భంగా ఏసుక్రీస్తు బోధనలైన స్వార్థ రహిత జీవనం ప్రేమాదయ, ఎదుటి వారిని క్షమించే గుణం తమకు ఉన్న జ్ఞానాన్ని పంచుకోవడం ఇవి ఏసు బోధనలు అని ఆయన చెప్పారు. గతంలో ఎన్నో విద్యాసంస్థలు ఈ యొక్క సంస్థ నుంచి గొప్పగా నిర్వహించి, ఎందరికో జ్ఞానం అందించారని, మళ్ళీ మీరు ఈ యొక్క పవిత్ర మైన క్రిస్మస్ పండుగ సందర్భంగా జ్ఞానాన్ని అందించేందుకు విద్యాసంస్థలు ఏర్పాటు చేయాలని నా వంతుగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. నిజాం సంస్థానం లో నాడు ఏర్పడిన సెంట్ జార్జెస్ పాఠశాల విద్యార్థిగా అక్కడి ఫాస్టర్స్ అందించిన ప్రోత్సాహం, వారు అందించిన జ్ఞానం తోటి సమాజంలో ప్రజా జీవితంలో ఎలా ఉండాలని నాకు వారు అక్కడ నేర్పించారని అందుకే నేను మహబూబ్ నగర్ లో విద్యా వ్యవస్థ అభివృద్ధికి ముందుకు సాగుతున్నామని ఆయన స్పష్టం చేశారు. అనంతరం ఆయన ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి క్రిస్మస్ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో రెవరెండ్ ఫాస్టర్ ఎస్ వరప్రసాద్, మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మిథున్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మీడియా ఇంచార్జి సిజె బెనహర్, క్రిస్టియన్ మైనారిటీ పట్టణ అధ్యక్షులు శ్యామ్యూల్ , ఫాస్టర్స్ జాకబ్, డ్యానియల్ సుదీర్, మరియన్ , వరప్రసాద్, మహబూబ్ నగర్ పురపాలక కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాములు యాదవ్, మోయిస్ , ఫయాస్ , కిరణ్, తదితరులు పాల్గొన్నారు

## భరతమాత కన్న దార్శనికుడు..

### -భారతదేశ శక్తిని ప్రపంచానికి చాటిన మహోన్నతుడు అటల్ బిహారీ వాజ్పేయి - బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా -ప్రతాప్ రెడ్డి



నర్సంపేట డిసెంబర్ 25( తెలంగాణ పత్రిక ప్రతినిధి) భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా వాజపేయి శత జయంతి ఉత్సవాల కో కన్వీనర్ తడుక వినయ్ అధ్వర్యంలో జరిగిన శత జయంతి ఉత్సవాల్లో భాగంగా భారతరత్న, మాజీ భారత ప్రధాని అటల్ బిహారి వాజపేయి శతజయంతి సందర్భంగా అటల్ బిహారి వాజపేయి చిత్రపటానికి పూలమాల వేసిన బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి , అనంతరం వారు స్థానిక ప్రభుత్వ జిల్లా హాస్పిటల్ లో పండ్ల పంపిణీ చేసి ఘననివాళు లు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ హిందూ జాతీయవాదాన్ని తెర పైకి తెచ్చిన రాజనీతజ్ఞుడు, భారత రాజకీయాల్లో కాషాయ జెండా ఎగరేసిన దురంధరుడు, కార్గిల్ పోరుతో భారత సైనిక శక్తిని చాటిన ప్రజాసైనికుడు, నవభారత నిర్మాణానికి బాటలు వేసిన మహానాయకుడు దార్శనికతలో అపర చాణక్యుడు, రాజకీయాల్లో భీష్మ పితామహుడు భారతరత్న, మాజీ భారత ప్రధాని, అటల్ బిహారి వాజపేయి అని తెలియచేసి నివాళు లు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచంద్ర రెడ్డి, జిల్లా కార్యదర్శి గుడిపూడి రాధాకృష్ణ, రూరల్ మండల అధ్యక్షులు గంగిడి మహేందర్ రెడ్డి, నర్సంపేట పట్టాణ ప్రధాన కార్యదర్శులు కొంపెల్లి రాజు మరియు గూడూరు సందీప్, రూరల్ మండల ప్రధాన కార్యదర్శులు తాళ్లపెల్లి రాము మరియు గంధం రాజు, నల్లబెల్లి మండల ప్రధాన కార్యదర్శి బచ్చు వెంకటేశ్వర్ రావు, యువ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, ఉపాధ్యక్షులు మల్యాల సాంబమూర్తి, పోనుగొంటి రవీంద్ర చారి, వరంగల్ జిల్లా మహిళా మోర్చా నాయకురాలు సూత్రపు సరిత, నర్సంపేట పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు మార్త సంధ్యారాణి, ఠాకూర్ ప్రత్యక్ష సింగ్, ఎస్టి మోర్చా పట్టణ అధ్యక్షులు బానోతు రాజేందర్ సీనియర్ నాయకులు పొదిల్లా రామచందర్, వల్లే పర్వతాలు,గుగులోతు తిరుపతి, దికొండ సునీల్ పట్టణ యువ మోర్చ అధ్యక్షులు తప్పేట్ల సతీష్, ఓబీసీ మోర్చా అధ్యక్షులు ఘౌటం నిశాంత్, కందికొండ శ్రీనివాస్, వరంగంటి రాజ్ కుమార్, పురాని దేవేందర్, సంపత్, కనుక గణేష్, పార్టీ నాయకులు, యువ మోర్చ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

### -క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, డిసెంబర్,25)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం లో ఈ రోజు క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ప్రార్థనా మందిరాలను అందంగా ముస్తాబు చేశారు. విద్యుద్ధీ పాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు.బుధవారం రోజు పలు కార్యక్రమాలు, సామూహిక ప్రార్థనలను చేపట్టారు. ప్రత్యేక ప్రార్థనలతో రోజును ప్రారంభిస్తారు. పండగవేళ మండలం లో ఉన్న చర్చి లు యేసు నామస్మరణతో మారుమ్రోగుతున్నాయి. క్రీస్తు జన్మదినాన్ని పుర స్కరించుకుని చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, క్రైస్తవులకు శు భాకాంక్షలు తెలిపారు. క్రీస్తు పుట్టిన రోజు వేడుకలు ఘనంగా ప్రత్యేక ప్రార్థనలు జరుగుతున్నాయి. తెల్లవారు జామున ఆరాధనతో వేడుకలు షురూ అయ్యాయి. శతాబ్ది వేడుకల సందర్భం గా చర్చి లను విద్యుత్ దీపాలతో అలంకరించారు. రంగురంగుల విద్యుద్దీపాలతో చర్చి ప్రాకారాలను, టవర్ ను అందంగా ముస్తాబు చేశారు.బోయినిపల్లి లోని ప్రార్థనామందిరం ప్రార్థనలతో మారుమ్రోగింది.యేసు ప్రభువు ఆదర్శాలను గౌరవించడానికి క్రిస్మస్ సంతోషకరమైన సందర్భమని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, అన్నారుఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు ,క్రైస్తవులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నతక్కల్లపల్లి రవీందర్ రావు

### -నియోజకవర్గ కన్వీనర్ వరంగల్ డిసిసి అధికార ప్రతినిధి తక్కల్లపల్లి రవీందర్ రావు -నర్సంపేట మున్సిపాలిటీ ఫ్లోరు లీడర్ వేముల సాంబయ్య గౌడ్



నర్సంపేట డిసెంబర్ 25( తెలంగాణ పత్రిక ప్రతినిధి) ఖానాపూర్ మండలం అశోకనగర్ గ్రామ%శీ% లోని ఇందిరా కాలనీలోగలబ్రదర్.ఆర్.అబ్రహం చర్చి లో కేకు కట్ చేసి శు భాకాంక్షలు తెలియజేసిన రవీందర్ రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రపంచశాంతి దూత ఏసుప్రభు తెలంగాణ రాష్ట్ర ప్రజలపై ఏసుప్రభు ఆశీస్సులు ఉండాలని రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆ ప్రభువును కోరుకుంటున్నా అని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు ఎల్డి శ్రీనివాస్ గౌడ్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గట్టి సారంగపాణి అయోధ్య నగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు గుండ్ల యాకన్నా సొసైటీ డైరెక్టర్ జాడి అచ్యుత్ యూత్ అధ్యక్షులు కుస మునీందర్ దొడ్ల మురళి చేరుప సమ్మక్క బీసీ సెల్ అధ్యక్షులు కదురు సారయ్య బొంపల్లి అనిల్ రావు ఎస్సీ సెల్ అధ్యక్షులు జాడి వెంకటేష్ కర్ల రాజేందర్ ఈసం నరసయ్య ఆలకుంట వాడపల్లి రాజు జాడి కిరణ్ బుర్ర మురళి గాలి మల్లయ్య బూడిద వెంకన్న పార్టీ కార్యకర్తలు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ బెదిరి శిల్పారామం లో ఆకట్టుకున్న కూచిపూడి నృత్యం,



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 25( తెలంగాణ పత్రిక)ఉప్పల్ మినీ శిల్పారామం లో బుధవారం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా గురువు కుమారి సాత్విక శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది. మహాగణపతిమ్, లింగాష్టకం, బాలకనకయ్య, చిన్ని శిశివు , అన్నపూర్ణ, అల్లోనేరేళ్లో, పేరిణి కౌత్వం, వారాహి, అష్టలక్ష్మి, గరుడ గమన మొదలైన అంశాలను స్ఫూర్తి, నిత్యశ్రీ, గగనశ్రీ, సాన్విక, యోషిక, జూషిత, సహస్ర, ప్రణవి, మనస్వి మొదలైనవారు ప్రదర్శించి మెప్పించారు.

# మాజీ ప్రధాని వాజ్ పేయ్ జయంతి వేడుకలు



తెలంగాణ పత్రిక. చందుర్తి మండలం. డిసెంబర్ 25.భారత దేశ మాజీ ప్రధాని అటల్ బీహారీ వాజ్ పేయ్ శత జయంతి సందర్భంగా చందుర్తి మండల కేంద్రంలో బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో అయన జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు రాకేష్ మాట్లాడుతూ, భారత రాజకీయ వ్యవస్థలో ప్రతిపక్షాల మన్ననలు కూడా పొందిన ఏకైక నాయకుడు వాజ్ పేయ్ అని , అవిశ్వాస తీర్మానం పెట్టినపుడు ప్రధాని పదవి పోతుందని తెలిసినా కూడా, కేవలం ఒకే ఒక్క ఓటుతో ప్రధాని పీఠం కోల్పోయాడు గానీ, ఒక్క ఓటు కూడా అక్రమంగా ప్రభావితం చేయలేదు. వివాహం చేసుకోకుండా భారతవని సేవ చేసిన దర్శనికుడు వాజ్ పేయ్ అని, అటువంటి నాయకుని గురించి నేటి తరానికి తెలియజేయాలని చెప్పుకొచ్చారు.ఈ కార్యక్రమం లో వేములవాడ నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్తయ్య, జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్,మోతుకు పల్లి గంగాధర్,మండల ప్రధాన కార్యదర్శులు చింతకుంట గంగాధర్, చిర్రం తిరుపతి, నాయకులు పెరుక గంగరాజు, చింతకుంట సాగర్, కూతురు మహేందర్ రెడ్డి, అయోధ్య పర్శరాములు, పెరుక రంజిత్, పోవారి మహేష్, మేడిశెట్టి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్ట్ గోస్పల్ మినిస్ట్రీస్ చర్చ్ లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్.




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 25( తెలంగాణ పత్రిక)మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోని రాజీవ్ నగర్ క్రైస్ట్ గోస్పల్ మినిస్ట్రీస్ చర్చ్ లో క్రిస్టమస్ వేడుకల్లో పాల్గొని క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంతవరకు మన జీవితాల్లో వెలుగులు నింపి, నిత్యం మనల్ని ముందుకు నడుపుతూ కృప చూపిన నా యేసయ్య ఇక ముందు కూడా మనందరిని కరుణించి ఎలాంటి ఆపద రాకుండా, అందరూ సుఖ సంతోషాలతో ఉండేలా చూడాలని కోరారు. పాస్టర్ బిషప్ దేవదానం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, బీఆర్ఎస్ నాయకులు గుమ్మడి జంపాల్ రెడ్డి, ఉల్లెం బాలరాజు, నవీన్ గౌడ్, నిసార్ అహ్మద్ గోరి, శివాజీ తదితరులు పాల్గొన్నారు

# ఇందిరా అనాథ వృద్ధాశ్రమంలో అన్న వితరణ



మునగాల – ప్రతినిధి, డిసెంబర్ 25, (తెలంగాణ పత్రిక )మునగాల మండలం ముకుందాపురం గ్రామంలో ఉన్న ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో కొలను వీరేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా బుధవారం కరివేద చంద్రశేకర్ రెడ్డి ఆర్థిక సహకారంతో, సామాజిక ఉద్యమకారుడు వేమూరి సత్యనారాయణ ముఖ్య అతిథులుగా పాల్గొని అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు. కేక్ కట్ చేసి తదుపరి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వేమూరి సత్యనారాయణ మాట్లాడుతూ మానవ సేవే మాదవసేవ అని, అనాధలకు అన్నధానం చేయటం పుణ్యకార్యమని అన్నారు. ప్రతిఒక్కరుతమజన్మదినశుభకార్యాలను ఇతర శుభకార్యాలను ఇలా అనాధ వృద్ధాశ్రమంలో నిర్వహించుకోవటం సమాజసేవ చేయటమేనని అన్నారు. ఈ కార్యక్రంలో సింగిల్ విండో చైర్మన్ ముత్తవరపు రమేష్, గంగూరి సంతోష్, నాగిరెడ్డి విజయమ్మ,వాచేపల్లి జ్యోతి, అల్లి కనకారావు తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ వేడుకల్లో బాబు నాయక్...



మఠంపల్లి, డిసెంబర్ 25(తెలంగాణ పత్రిక)క్రిస్మస్ మీ జీవితంలో సంతోషాన్ని నింపాలని మీ ఇంట ఆనందపు కాంతులు వేదజల్లాలని కోరుకుంటూ మీకు మీ కుటుంబ సభ్యులకు మేరీ క్రిస్మస్ శుభాకాంక్షలు తేలుతూ మన మాంచ్య తండ గ్రమామలో పాస్టర్ సపవట్ హట్య నాయక్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో మేరీ క్రిస్మస్ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మలోత్ బాబు నాయక్, మాజీ సర్పంచ్ లు దరావత్ కోట్యా నాయక్,భూక్యా రాయసల్,సపవత్ మీనా సక్రియా , రూపావత్ కిషన్,మాజీ ఉప సర్పంచ్ లు మలోత్ సరస్వతీ చంద్రు,సపావత్ హుస్సేన్,సపవత్ శ్రీను,మలోత్ హుస్సేన్ మాజీ సొసైటీ చైర్మన్,మలోత్ గోప కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మలోత్ నాగేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,రూపవత్ బాబుకాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు,సపవత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు,రూపవత్ నాగ వార్డు నెంబర్ మాలోతు రవి మాజీ వార్డు నెంబర్ భూక్యా సుమన్ యూత్ అధ్యక్షులు రుపావత్ శ్రీను కాంగ్రెస్ పార్టీ నాయకులు మాలోతు రాజా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాలోతు నాగ కాంగ్రెస్ పార్టీ నాయకులు రూపావత్ జబ్బారూపవత్ దుబ్బ మాలోత్ కోట రూపవత్ సైదాభూక్యా కోటేష్తదితరులు పాల్గొన్నారు.

# టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్టమస్ వేడుకలు

హుజురాబాద్ డిసెంబర్ 25 (తెలంగాణ పత్రిక) జమ్మికుంట ప్రెస్ క్లబ్ కార్యాలయంలో క్రిస్టమస్ సందర్భంగా కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు మాట్లాడుతూ శాంతి, కరుణ, ప్రేమ, చిహ్నంగా ఏసు జన్మదినాన్ని పురస్కరించుకొని క్రిస్మస్ వేడుకలు ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు భూపతి. సంతోష్, ఏ భానుచందర్, జిల్లా సహాయ కార్యదర్శి దొడే రాజేంద్రప్రసాద్, ఎండి ఖాజా ఖాన్, నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు, ఎస్. యోహాన్, ఏ. సంపత్, కందుకూరి రాజు, ఎండి రఫీ, రచ్చ రవి కృష్ణ, కే .వంశీకృష్ణ, పెద్ది సంతోష్ కుమార్, సభ్యులు పాల్గొన్నారు.



# మాజీ ప్రధాని భారతరత్న శ్రీ అటల్ బిహారీ వాజ్పేయి శత జయంతి వేడుకలు

## -భారతీయ జనతా పార్టీ ముస్తాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో



ముస్తాబాద్ డిసెంబర్ 25 (తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల : ముస్తాబాద్ పట్టణంలోని భారతీయ జనతా పార్టీ ముస్తాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని భారతరత్న శ్రీ అటల్ బిహారీ వాజ్పేయి శత జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి ఘనంగా పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి వారు చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ భారతదేశంలో అనేక సంస్కరణలు తీసుకువచ్చి జీవితాన్ని దేశం కోసమే అర్పించిన గొప్ప మహనీయుడు అటల్ బిహారీ వాజ్పేయి మండల నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మెరుగు అంజా గౌడ్, జిల్లా సభ్యత్వ నమోదు కన్వీనర్ మల్లారపు సంతోష్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ మల్లారెడ్డి ,మండల ప్రధాన కార్యదర్శి బాదా నరేష్ ,సీనియర్ నాయకులు చిట్టినేని శ్రీనివాసరావు, ఓబీసీ మోర్చా మండలాధ్యక్షుడు చిగురు వెంకన్న, మండల ఉపాధ్యక్షులు ఎదునూరు గోపి, తిరుపతి, కోల కృష్ణ, చీకోటి మహేష్, జిల్లెల్ల మల్లేశం, ఓరుగంటి సత్యం దీటి సత్తయ్య, మీసా శంకర్, మీసా స్వామి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# గండీడ్ మండల కేంద్రంలో మనుస్మృతి గ్రంథ దహనం.



తెలంగాణ పత్రిక ప్రతినిధి 26 మహబూబ్నగర్ జిల్లా .డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఏ కులానికి, ఏ మతానికి, ఏ వర్గానికి, వ్యతిరేకి కాదు. అంటరానితనం, కుల వివక్ష, అస్పృశ్యత,సాంప్రదాయ హిందూ సమాజాన్ని విభజించేందుకు ఉపయోగించిన చతుర్వర్ణాలు నాలుక నుండి బ్రాహ్మణులు, భుజాల నుండి క్షత్రియులు, తొడల నుండి వైశ్యులు, పాదాల నుండి శుద్రులు దళితులు,అనే వర్ణ వ్యవస్థను ప్రోత్సహించే, ఆటవిక, క్రూరమైన మనువాదాని, మనుస్మృతిని, కొన్ని మతాలలో ఉన్నటువంటి రుగ్మతను తొలగించి ఆర్థిక, సామాజిక, సాంఘిక,సంస్కృతి పరంగా సమసమాజ నిర్మాణమే ఆయన ధ్యేయం.1927 డిసెంబర్ 25న డా.అంబేద్కర్ మనుస్మృతిని దహనం చేసి భారత ప్రజలను దాశ్య శృంఖలాల నుంచి విముక్తి చేశారు అని అన్నారు.మనువు రచించిన మనుస్మృతిని 1927 డిసెంబర్ 25 రోజున డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దహనం చేసిన రోజును ప్రతి సంవత్సరం మనుస్మృతి గ్రంథం ప్రతులను తగలబెట్టడం జరిగింది.కార్యక్రమంలో మండల అడ్వైజరి కమిటీ అధ్యక్షుడు కప్లాపూర్ ఆశన్న,పాలమూరు జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య, మండల భవన నిర్మాణ సంఘం అధ్యక్షుడు గుముడాల చెన్నప్ప,అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు హస్నాబాద్ వెంకటయ్య, రంగారెడ్డి పల్లి వివేకానంద్, చిట్లపల్లి మల్కన్న, కందెనపల్లి శ్రీనివాస్, లింగాయపల్లి గోపికృష్ణ, హస్నాబాద్ చంద్రయ్య,మాల వెంకటయ్య, సల్కర్ పేట్ నాగరాజు, గండీడ్ బసన్న గౌడ్, మడిగే చేన్నయ్య, మడిగే చిన్నయ్య,కొమ్ము మల్లయ్య, మెట్టు అంజి, చెన్నాయపల్లి దేవుల నాయక్, జూలపల్లి లక్ష్మయ్య, కుమ్మరి సాయప్ప, బ్యాండ్ శ్రీనివాస్, బలుసురుగొండ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్టమస్ పండగ వేడుకలో పాల్గొన్న రజిత పరమేశ్వర్ రెడ్డి దంపతులు,



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్డిసెంబర్ 25 (తెలంగాణ పత్రిక)రామంతాపూర్ చర్చి కాలనీ లోని లూర్దు మాత చర్చి లో క్రిస్టమస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి లిమందముల పరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ క్రిస్టమస్ పండగ అంటే ప్రేమను పంచే పండగ అని అన్నారు.మానవ సంబంధాలు కొరవడుతున్న ప్రేమను ,క్షమాపణ అనే గుణం తో తిరిగి భూమి పై పుననారుద్ధరించాలని అన్నారు.
ఈ కార్యక్రమం లో ఫాదర్ దినేష్ శ్రవి ఫ్రాన్సిస్ సుధాకర్ పోలిశెట్టి ,బొక్క సురేష్ ,రత్న రెడ్డి ,మరి రెడ్డి ,ఎం భాస్కర్ ,డేవిడ్ సతీష్ ,రోజ్ మేరీ ,వినయ్ పాల్గొన్నారు

# శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారికి నిత్యకళ్యాణం



మఠంపల్లి, డిసెంబర్ 25(తెలంగాణ పత్రిక )సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మట్టపల్లి మహాక్షేత్రం నందు బుధవారం శ్రీ స్వామి వారికి నిత్య కళ్యాణం దేవాలయ అర్చకులు తూమాటి రామాచార్యులు, పద్మనాభా చార్యులు, లక్ష్మీనరసింహ మూర్తి, ఆంజినేయచార్యులు వార్లచే శాస్త్రోతముగా నిర్వహించబడినది. ఇట్టి కళ్యాణం లో పాల్గొన్న దంపతులు యుగంధర్ కళ్యాణి, చలపతిరావు అంజమ్మ, రాఘవేంద్రరావు శ్రీలక్ష్మి, రాజారావు సంయుక్త, నారాయణ రజిని, శేష రంగనాథ్ భార్గవి, మనం రమేష్ సునీత, సురేష్ బాబు లలిత వారలు పాల్గొన్నారు.

# ఘనంగా భారతరత్న మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్ పేయి శత జయంతి వేడుకలు



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, డిసెంబర్, 25)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రం లో ఈ రోజు భారతరత్న మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్ పేయి, శత జయంతి సందర్భంగా బోయినిపల్లి మండల కేంద్రంలో బిజెపి మండల శాఖ అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి, ఆధ్వర్యంలో పూలు మాల వేసి ఘనంగా నివాళు లు అర్పించడం జరిగినది, ఈ కార్యక్రమంలో బిజెపి చొప్పదండి నియోజకవర్గ జాయింట్ కన్వీనర్ ఉదారి నరసింహ చారి,బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఏడపల్లి పరశురాములు, బిజెపి మాజీ మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు జువ్వెంతుల శ్రీనివాస్ రెడ్డి, ఓబిసి మోర్చా మాజీ మండలాధ్యక్షులు సారంపల్లి రాజు, బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు కళ్యాణం అనిల్, రాజూరి కిరణ్, సవనపెల్లి అనిల్, తుమ్మనపల్లి కిరణ్,దాసరి ప్రభాకర్,మహేష్ ని సురేష్, ఓటరికారి లక్ష్మీరాజ్యం, దుద్దేల మల్లేశం,గంగిపల్లి మొండయ్య,లు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.

# ఘనంగా జిల్లాస్థాయి జూడో క్రీడ పోటీలు

–గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రదానం

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, డిసెంబర్, 25)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం నీలోజిపల్లి గ్రామంలో ని కమ్యూనిటీ హాల్లో జిల్లాస్థాయి జూడో క్రీడ పోటీలు ఘనంగా నిర్వహించబడ్డాయి నీలోజిపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ కూస పద్మ రవీందర్, బోయినిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ పృధ్వీధర్ గౌడ్, వెంకటరావుపల్లి తాజా మాజీ సర్పంచ్ బూర్గులనందయ్య, జిల్లా జూడో ప్రధాన కార్యదర్శి టి సత్యనారాయణ, కే లచ్చిరెడ్డి, ఎల్ వి రమణ, జూడో కోచ్ అసోసియేషన్ అధ్యక్షులు తిరుపతి, ఉపాధ్యక్షులు దేవి ప్రసాద్, సీనియర్ కబడ్డీ క్రీడాకారుడు బోలుమాల ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్,టి శివ తేజ, కూస మహేందర్, ఇరువాలా మహేందర్, మోకిడే మారుతి, బూరుగుల అనిల్, నాగరాజు, జూడో కోచ్ ప్రశాంత్, టి సంగీత, క్రీడాకారులకు బహుమతులు ప్రధానోత్సవం చేశారు గెల్లిపొందిన క్రీడాకారులకు ఈనెల29.30. తేదీలలో కరీంనగర్లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారు





# ఘనంగా ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలు...

సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక డిసెంబర్ 25 బుధవారం స్థానిక ఖాసీంపేట 4వ వార్డు సూర్యాపేట నందు బేతెస్థ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు బిషప్ దుర్గం ప్రభాకర్– కరుణ శ్రీ (హెప్సిబా ) ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ పండుగ నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్విట్స్ పంచిపెట్టినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సూర్యాపేట డి. యస్. పి. గొల్లూరి రవి – కవిత దంపతులు పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. డి. యస్. పి దంపతులను శాలువాలతో సత్కరించారు,,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యేసు క్రీస్తూ ఆశీస్సులు అందరు పొందుకోవాలని, సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు,అనంతరం వారి చేతుల మీదుగా 100 మంది పేద వితంతు, వృద్ధ మహిళ లకు దుస్తుల (చీరెల) పంపిణి చేసినారు,ఈ కార్యక్రమం లో ఆనంతుల నాగరాజు, తప్పెట్ల తిరుపతి,మీసాల తీతు, బుడిగే నాగరాజు ,యడవెల్లి యేసుపాదం,ఆదిమాళ్ళ బాబు, మామిడి వెంకన్న, మామిడి కిరణ్,రామకృష్ణ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# క్యూ లైన్లు పై షెడ్లు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి సీతక్క...





ఏటూరునాగారం (మేడారం) డిసెంబర్25 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా బ్యూరో మినీ మేడారం జాతర దృశ్య సమ్మక్క సారలమ్మ పూజారులతో సమావేశం అయిన మంత్రి వర్యులు సీతక్క రాబోయే పెద్ద జాతరను దృష్టిలో పెట్టుకొని ప్రతిపాదనలు సిద్ధం చేయాలి శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర గొప్పతనాన్ని కాపాడుకోవాలి మేడారం ప్రజలు పరిసరాల చుట్టూ చెట్లను నాటాలి - మేడారం జాతర విజయవంతం లో పూజారులు,ప్రజలు భాగస్వామ్యం కావాలి- మేడారం వచ్చిపోయే భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం- 2.80 లక్షలతో వీవీఐపీ దారిని శంకుస్థాపన చేయడం జరిగింది - క్యూ లైన్ పై షెడ్డుల నిర్మాణం కోసం 3 కోట్ల 8 లక్షల రూపాయల తో నిర్మాణం- భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పని చేస్తున్నాం- వీరవనితలు సమ్మక్క సారలమ్మ లకు 800 యేండ్ల నాటి చరిత్ర ఉంది- జంపన్న వాగు నుండి జాతర గద్దల వరకు రోడ్డు వెడల్పు చేసి సెంటర్ లైట్ ఏర్పాటు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించిన మంత్రి సీతక్కచరిత్ర గలిగిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు యూనోస్కో గుర్తింపు రావాల్సిన అవసరం ఉంది

# శ్రీ సోమన్న ఆలయంలో టెండర్లకు ఆహ్వానం



పాలకుర్తి,డిసెంబర్25 (తెలంగాణ పత్రిక): పాలకుర్తి మండల కేంద్రంలోని శ్రీ సోమేశ్వర లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో ఈనెల 27న శుక్రవారం 2025 సంవత్సరానికి సప్లై చేయుటకు సీల్ టెండర్లనుఆహ్వానిస్తున్నట్లు ఆలయ ఈవో సల్వాది.మోహన్ బాబు తెలిపారు.సీల్డ్ టెండర్లలో పాల్గొనదలచిన వారు ఈనెల 26 గురువారం సాయంత్రం 5 గంటల వరకు దేవస్థాన కార్యాలయంలో స్వామి వారి పేరుతో గల జూట్ బ్యాగ్ తో పూజా సామాగ్రి సప్లై చేయుటకు రూ.10 వేలు, తడకలు పందిర్లు, క్యూ లైన్ ఏర్పాటు, స్వామి వారి శేష వస్త్రాలు సప్లై చేయుటకు, మహాశివరాత్రి ఇతర పర్వదినములలో పూల అలంకరణ, లైటింగ్ డెకరేషన్, టికెట్ బుక్స్ ఇతర ప్రింటింగ్ పనులు, రంగులు మరియు సున్నంలో సప్లై చేయుటకు, రంగులు సున్నాలు వేయుటకు, మొదలగు వాటికి రూ.1000 చెల్లించి షెడ్యూలు పొందాలని తెలిపారు. పూజా సామాగ్రి సప్లై చేయుటకు దేవస్థానం నిర్ణయించిన ప్రకారం అభిషేకము, వాహన పూజ సామాగ్రి టెండర్లను డ్రా పద్ధతిలో, మిగిలినవి సీల్డ్ టెండర్ ద్వారానిర్వహించ నున్నట్లు తెలిపారు. షెడ్యూల్ డబ్బులు తిరిగి వాపసు ఇవ్వబడదన్నారు. ఈ సొమ్మును దేవస్థానం ఖాతాలో జమ చేయనున్నట్లు ఈవో తెలిపారు.

# 30పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తా...

### - ఎమ్మెల్యే మురళీ నాయక్.
### - ఇనుగుర్తి పీహెచ్సీలో అంబులెన్స్ ప్రారంభం..



(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి డిసెంబర్ 25: మండల కేంద్రం ఇనుగుర్తి లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రానున్న రోజుల్లో 30 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే డా.భూక్య మురళి నాయక్ అన్నారు. పీహెచ్సీకి ప్రభుత్వం మంజూరు చేసిన అంబులెన్స్ ను డిఎం అండ్ హెచ్ ఓ మురళీధర్ తో కలిసి ఎమ్మెల్యే బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడంలో భాగంగా అత్యవసర సమయాలలో ఆసరా కోసం అంబులెన్స్ అవసరమని తాను హెల్త్ మినిస్టర్ దామోదర రాజనర్సింహను కోరగా అంబులెన్స్ మంజూరైనట్లు తెలిపారు. త్వరలోనే తహసిల్దార్, ఎంపీడీవో,కార్యాలయాలతో పాటు పోలీస్ స్టేషన్ సైతం ఏర్పాటు చేస్తామన్నారు. అంబులెన్స్ అవసరం ఎక్కువగా రాకుండా అందరూ ఆరోగ్యంగా ఉండే విధంగా ప్రతి ఒక్కరూ భగవంతుని కోరుకోవాలన్నారు.కార్యక్రమంలో ఏఎంసి పిఏసిఎస్ డైరెక్టర్లు కొట్టం రాము, మహేందర్,మండల మెడికలాఫీసర్ డా.సురేష్, ప్రోగ్రాం మేనేజర్ భూమా నాగేందర్, ఎమ్ హెచ్ డి మహేష్,ఈఎంటి మల్లయ్య,పైలెట్ సుధాకర్, పప్పుల వెంకన్న,వీరన్న,ప్రభాకర్,శ్రీనివాస్ కాంగ్రెస్ నాయకులు కట్టయ్య,అశోక్ గౌడ్,సతీష్ రాజేందర్ రెడ్డి,శ్యామ్,జి. శ్రీనివాస్ రెడ్డి,మురళి,ముదిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కొంతం శ్రీను,చిట్టెబోయిన యాకయ్య,రాజు గౌడ్,వెంకన్న నాయక్,శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# 75 వ సారి రక్తదానం చేసిన డాక్టర్ బాలు..

### -17 సంవత్సరాల నుండి రక్తదానంలో సేవలు.



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 25:కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు బుధవారం ప్రభుత్వ సాధారణ వైద్యశాల కామారెడ్డిలో వారి మాతృమూర్తి స్వర్గీయ నీల విమల 12 వ వర్ధంతి సందర్భంగా 75 వ సారి రక్తదానం చేసి ఎమరాల్డ్ రక్తదాతల క్లబ్ లో నమోదు కావడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమని రక్త దానం చేయడం వలన గుండె సంబంధిత,క్యాన్సర్ లు వంటి వ్యాధులు వచ్చే అవకాశాలు తక్కువ అని అన్నారు. ఆరోగ్యంగా ఉన్న వ్యక్తులు ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం 15 రోజులకు ఒకసారి ప్లేట్ లెట్స్ ను అందజేసే అవకాశం ఉంటుందని అన్నారు.రక్తదానం పట్ల ఉన్న అపోహలను విడనాడి స్వచ్ఛందంగా రక్తదానానికి ముందుకు రావాలన్నారు ఆపదలో ఉన్న వారికి సకాలంలో రక్తాన్ని అందజేయడానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నామని,2025 వ సంవత్సరంలో తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేస్తామని అన్నారు.రక్తదానం చేయాలనుకున్నవారు వారి యొక్క వివరాలను 9492874006 నంబర్ కి తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ సలహాదారులు ఎర్రం చంద్రశేఖర్,బ్లడ్ బ్యాంక్ టెక్నీషియన్ నూర్ సింగ్ లు పాల్గొనడం జరిగింది.

# పవిత్రత్మ చర్చిలో ఘనంగా ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలు...

### - ప్రపంచ శాంతి కోసం ఏసుప్రభు జన్మించినాడు.



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం.డిసెంబర్ 25. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెలువర్తి గ్రామంలో గల పవిత్రాత్మ చర్చిలో పాస్టర్ జాన్ పహుల్ ఆధ్వర్యంలో ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని బుధవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్రైస్తవల కుటుంబ సభ్యులతో పిల్లలు పెద్దలు అందరూ కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ కార్యక్రమంలో పసల శౌరి.దోమ్నిక్ సుష్మ.శ్రీవమ్మా.సుధీర్.మాదాస్ అంతయ్య. పెద్దకోట్ల శివమ్మ.మాదాస్ చిన్నమ్మ.ఆరోగ్యమ్మ. తదితరులు పాల్గొన్నారు.చర్చి ఫాదర్ మాట్లాడుతూ. ప్రపంచ శాంతి కోసం ఏసుప్రభు. జన్మించినాడని. శాంతియుతంగా ధర్మము వైపు మానవజాతి నడవాలని మాట్లాడినారు.

# భారత మాజీ ప్రధాని భారతరత్న అటల్ బిహారీ వాజ్పాయ్ శతజయంతి నివాళులు, ఏనుగు సుదర్శన్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 25 (తెలంగాణ పత్రిక) భారతదేశ గర్వించదగ్గ ముద్దుబిడ్డ అటల్ జి అని స్వచ్ఛమైన పాలన అందించిన ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ఆయన జన్మదినాన్ని సుపరిపాలన దినోత్సవం గా జరుపుకుంటున్నామని, దేశ ప్రగతికి మూలమైన గ్రామ సడక్ యోజన మొదలుకొని స్వర్ణ చతుర్భుజి రోడ్ల వరకు టెలికాం విద్యా ప్రైవేటికరణ వంటి అనేక రంగాల్లో విప్లాత్మక మార్పులకు నాంది పలికిన యోధుడు ఆయన అని ఆయన స్ఫూర్తిని భవిష్యత్ తరాలు కొనసాగించి దేశాన్ని ప్రపంచంలో అగ్ర భాగాన నిలపాలని కోరారు.

# సేంద్రియ వ్యవసాయంతోనే.. ఆరోగ్య తెలంగాణ సాధ్యం

### - ఘట్కేసర్ మాజీ ఎంపీపీ, బీజేపీ రాష్ట్ర నాయకులు ఏనుగు సుదర్శన్ రెడ్డి,



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 25 (తెలంగాణ పత్రిక) పిట్టల ఆర్గానిక్ వ్యవసాయ క్షేత్రంను సందర్శించిన మేడ్చల్ జిల్లా రైతు బృందం రైతు పిట్టల శ్రీశైలంను అభినందించిన రైతులుసేంద్రియ వ్యవసాయంతోనే ఆరోగ్య తెలంగాణ సాధ్యం అవుతుందని ఘట్కేసర్ మాజీ ఎంపీపీ, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగు సుదర్శన్ రెడ్డి అన్నారు. సేంద్రియ ఎరువులతో సాగు చేసిన ఆహార ఉత్పత్తులను మాత్రమే ప్రజలు ఆహారంగా తీసుకోవాలని ఆయన సూచించారు. నేడు అధిక ఉత్పత్తులు, ఆదాయం కోసం అత్యంత ప్రమాదకరమైన రసాయన ఎరువుల తో పంటలను సాగు చేస్తున్నారని, ధీంతో ప్రజలు క్యాన్సర్ వంటి ప్రమాదకరమైన రోగాల భారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తు తరాలకు సంప్రదాయ వ్యవసాయ ఉత్పత్తులను అందించాలనే గొప్ప సంకల్పంతో పిట్టల శ్రీశైలం, కృష్ణవేణి దంపతులు నాడు ప్రత్యేక తెలంగాణ కోసం కొట్లాడినట్లుగానే, నేడు ఆరోగ్య తెలంగాణ కోసం నిర్విరామంగా కృషి చేయాలన్నారన్నారు. తెలంగాణ లోని ప్రతి పౌరుడు, ముఖ్యంగా ప్రతి రైతు పిట్టల ఆర్గానిక్ ఫామ్ ను సందర్శించాలని ఆయన సూచించారు. పిట్టల ఆర్గానిక్ వ్యవసాయ క్షేత్రంలో స్ఫూర్తిదాయకమైన వ్యవసాయం జరుగుతుందని, ఈ వ్యవసాయ పద్దతులను రాష్ట్రంలో ని ప్రతి రైతు పాటించాలని ఆయన సూచించారు. మేడ్చల్ జిల్లా రైతు సమన్వయ సహకార సంఘం అధ్యక్షులు సంజీవరెడ్డి మాట్లాడుతూ పిట్టల ఆర్గానిక్ ఫామ్ లో ఆరోగ్యవంతమైన ఆహార పదార్థాలను ఉత్పత్తి చేస్తున్నారన్నారు. పాత పద్ధతులను అవలంభిస్తూ అధునాతన విధానాలతో ఆరోగ్యంతో పాటు తక్కువ విస్తీర్ణంలో ఎక్కువ పంటలను , ఎక్కువ ఉత్పత్తి ని సాధిస్తుండటం అభినందనీయం అన్నారు. సీనియర్ జర్నలిస్ట్, తెలంగాణ ఉద్యమకారుడు, అభ్యుదయవాది పిట్టలశ్రీశైలం, కృష్ణవేణి దంపతులు అనేక కష్ట నష్టాలకు ఓర్చి భవిష్యత్తు తరాలకు ఆర్గానిక్ పద్దతులలో చేసే వ్యవసాయంను పరిచయం చేయాలనే సంకల్పంతో నిర్వహిస్తున్న పిట్టల ఆర్గానిక్ వ్యవసాయ క్షేత్రంలో అవలంభిస్తున్న వ్యవసాయ పద్దతులు ఆదర్శంగా, ఆచరణీయంగా ఉన్నాయని, ప్రతి రైతు పిట్టల ఆర్గానిక్ వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించాలని ఆయన సూచించారు. ఈ సందర్శనలో మేడ్చల్ జిల్లా పరిధిలోని అన్ని మండలాల రైతులు పాల్గొన్నారు. జిల్లా పరిధిలోని రైతులు పిట్టల ఆర్గానిక్ వ్యవసాయ క్షేత్రం నిర్వాహకులు పిట్టల శ్రీశైలంను అభినందించారు.

# 111 వన్ లో భూమిలో నిరుపేదలు వేసుకున గుడిసెలు ఇవ్వాలి

### - దళితులపై దాడి
### - 12 మంది దళితులపై అక్రమ కేసులు



నర్సంపేట డిసెంబర్ 25( తెలంగాణ పత్రిక ప్రతినిధి)నర్సంపేట పట్టణంలోని ఎన్టీఆర్ నగర్ సర్వేనెంబర్ 111/14/1"111/14/2,111/1/15/1'111/1/49'111/89 బి111/96 ఈ సర్వే నెంబర్ భూములు వరంగల్లు మరియు నర్సంపేట మాఫియాలు సుమారు 8 ఎకరాలు భూమిలోని తాటి చెట్లను 2021లో తొలగించి ఆ ప్రభుత్వ భూమిని చదును చేసినారు, అప్పటి ఎమ్మార్వో ఇది ప్రభుత్వ భూమి కొనుగోలు అమ్మకాలు నిషేధము అమ్మిన కొన్న చట్టరితే చర్య తీసుకుటమని బోర్డు పెట్టినారు అయినను ఆ రియల్ ఎస్టేట్ మాఫియాలు బోర్డు తొలగించి వెల్చర్ చేస్తుంటే మా సంఘము నుండి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఇండ్లు లేని నిరుపేద దళితులు సుమారు 500 మంది ఆ స్థలము గుడిసెలు వేసినారు. కొద్ది రోజుల తర్వాత భైరిభవాన్ని ఈ భూమి మాది అంటూ కొంతమంది దుండగులతో మా పై దాడి చేసి మాదిగ కులం పేరుతో దూషించినది మేము భైరిభవానిపై నర్సంపేట పోలీస్ స్టేషన్ లో కేసు పెట్టినాము భైరుభవాని లంచాలు ఇచ్చి కేసు కాకుండా ఆపినాది 2023లో భైరుభవాని మా 12 మంది దళితులపై కేసు పెట్టినది పోలీసు వారు మా పై కేసు పెట్టి నర్సంపేట ఎమ్మార్వో ముందు బైండ్ ఓవర్ చేసినారు భైరి భవాని మాపై కేసు ఎందుకు పెట్టిందని 2024లో 1975 నుండి 2010 వరకు 111/14/1-111/14/2 పానీలు తీసినాము అందులో అందులో భైరి భవాని పేరు లేదు ఈ విషయము మేము రెవెన్యూ అధికారిని కోరగా సమాధానం ఇవ్వలేదు 2024 సంవత్సరం మా సంఘము నుండి ఆర్డిఓ ని కలవగా ఆర్డీవో , ఇది అసైన్డ్ భూమి ఈ భూమిని పరిశీలన చేసి సర్వే చేసి గవర్నమెంట్ రూల్స్ ప్రకారం ఎట్లా ఉంటే అట్లా వారికో కాపీ మాకు కాఫీ ఇవ్వమని ఆర్డిఓ , 14 '6'2024 రోజున ఎమ్మార్వో ,కి మేము పెట్టినారు ఎమ్మార్వో , పరిశీలన చేయలేదు సర్వే చేయలేదు మేము తిరిగి ఆర్డీవో ని కలిసినాము ఆర్ డి ఓ, 2బి7బి2024 రోజున మళ్లీ అలాగే ఎమ్మార్వో పెట్టింది. ఆయన ఎమ్మార్వో సర్వే చేయలేదు తిరిగి మళ్లీ మేము ఆర్డిఓ ,ని కలిసినము ఆర్డీవో , 5బి8బి2024 రోజున మళ్లీ ఎమ్మార్వో ని సర్వే చేయమని పెట్టినారు ఎమ్మార్వో , మమ్ములను వివరణ కోరగా మేము అన్ని సర్వే నెంబర్ల పానీలు ఆరోజు వారు వెల్చర్ చేసిన తీసిన ఫోటోలు ఎమ్మార్వో కి చూపించడం జరిగింది ,మేము సర్వే నెంబర్లు అన్నీ పెట్టినాము అయినా ఎమ్మార్వో , పరిశీలన చేయలేదు సర్వే చేయలేదు ఈ స్థలము ఎక్కడున్నదో మేము గుర్తించలేక పోతున్నామని లెటరు మాకు ఇచ్చినాడు కావున దయామై యులైన నర్సంపేట డివిజనల్ అధికారి , మా యందు దయతలిచి అన్ని పేపర్లు పరిశీలన చేసి మరి 2021 నుండి నేటి వరకు ఎండకు ఎండుకుంటూ వానకు తడుచుకుంటూ చలికి వణుకుకుంటూ జీవనము సాగిస్తూ గుడిసెలు వేసుకున్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ దళితులకు ఆ భూమి సర్వే చేసి పట్టలు ఇవ్వాలని విజ్ఞప్తి చేయుచున్నాము. ఈ కార్యక్రమములో అల్లం రాజక్క గండికోట సమ్మక్క సామంతుల మౌనిక రాపర్తి జగన్నాథం ఇరుకుల్ల శీను గణిపాక అశోక్ మంద కమలమ్మ ముద్దు కోమల రాసముల నర్సమ్మ గొర్రె యాకయ్య భాదవత్ సెక్రూ ఎదరబోయిన నరసమ్మ లక్క సుమలత మోద్దు మమత రామగిరి కనకయ్య నిమ్మల సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆర్పిఐ (ఎ) పార్టీ అధ్యక్షులు రామ్ దాస్ అథవాలే 65వ జన్మదిన వేడుకలు



మందమర్రి, డిసెంబర్ 25 (తెలంగాణ పత్రిక):-ఆర్పిఐ (ఎ) పార్టీ అధ్యక్షులు రామ్ దాస్ అథవాలే 65వ జన్మదిన వేడుకలను పార్టీ జిల్లా అధ్యక్షుడు గుడికందుల తిరుపతి ఆధ్వర్యంలో మందమర్రి పట్టణంలో బుదవారం కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం క్రైస్తవ సోదర, సోదరిమణులకు, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జీ పులిపాక శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గరిగె వెంకటేశ్వర్లు, ఎండి యాకుబ్, మామిడిపెల్లి ప్రకాశ్, భారతపు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను నమ్మించి మోసం చేసిన రేవంత్ రెడ్డి సర్కార్

- మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేసే సోయి లేదా..
- తక్షణమే ప్రతి మహిళకు రూ 2500 ఇవ్వాలి.
- 18 ఏళ్లు నిండిన ఆడపిల్లలకు స్కూటీల పంపిణీ ఏమైంది..
- తులం బంగారం ఏమైంది.
- రైతు భరోసా ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తే రణమే..
- కాళేశ్వరం ప్యాకేజీ 19 పనులను ఆపేసి మెదక్ కు కన్నీళ్లు తెప్పిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి.
- మెదక్ లో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత.
- తెలంగాణకు తలమానికం మెదక్ చర్చి.
- క్రిస్మస్ సందర్భంగా మెదక్ చర్చిని సందర్శించిన ఎమ్మెల్సీ కవిత.

మెదక్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 25: తెలంగాణ పత్రిక కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి ప్రభుత్వం మహిళలను నమ్మించి మోసం చేసిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు. మహిళల పట్ల ప్రభుత్వానికి నిర్లక్ష్యం, వివక్ష ఎందుకని నిలదీశారు. ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేసే సోయి ప్రభుత్వానికి లేదని విమర్శించారు. తక్షణమే మహిళలకు నెలకు రూ 2500 ఇవ్వడం, 18 ఏళ్లు నిండిన ఆడపిల్లలకు స్కూటీలను పంపిణీ చేసే కార్యక్రమాలను మొదలుపెట్టాలని డిమాండ్ చేశారు. క్రిస్మస్ సందర్భంగా బుధవారం నాడు ఎమ్మెల్సీ కవిత మెదక్ చర్చిని సందర్శించారు. అక్కడ ప్రార్థనలు చేశారు. అనంతరం మెదక్ లోని తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... కాంగ్రెస్ పాలనలో క్రిస్మస్ గిఫ్ట్, రంజాన్ తోఫా, బతుకమ్మ చీరల పంపిణీ ఎగిరిపోయాయని విమర్శించారు. క్రిస్మస్ సందర్భంగా మెదక్ చర్చిని సందర్శించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు నెలకు 2500 ఇస్తామని ప్రకటిస్తారని మహిళలు ఆశించారు. కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తామని ప్రకటన చేస్తారని ప్రజలు ఆశించారు. కానీ రేవంత్ రెడ్డి అలాంటి ఆలోచన చేయడం లేదు.అని వ్యాఖ్యానించారు. మహాలక్ష్మి పథకం కింద నెలకు రూ. 2500 చెల్లించకపోవడంతో ప్రభుత్వం ఆడబిడ్డలకు ఇప్పటికీ రూ. 30 వేలు బాకీ పడిందని వివరించారు. 18 ఏళ్లు నిండిన ఆడపిల్లలకు తక్షణమే స్కూటీల పంపిణీ కార్యక్రమాన్ని మొదలుపెట్టాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ కిట్ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేయడం దారుణమని అన్నారు. ఈ పథకాన్ని నిలిపివేయడం వల్ల ప్రసవాలకు ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్తున్నారని, తద్వారా ప్రజలపై తీవ్రమైన ఆర్థిక భారం పడుతోందని పేర్కొన్నారు. రాష్ట్రంలో 40 శాతం నేరాలు పెరగడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. నేరాల రేటు పెరగడం ప్రభుత్వం మహిళల పట్ల చూపిస్తున్న నిర్లక్ష్యానికి నిదర్శనమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు బంధును ఎగ్గొట్టిందని ఎమ్మెల్సీ కవిత మండిపడ్డారు. తక్షణమే రైతు భరోసా పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా కింద అర్హులను తగ్గించే




ప్రయత్నం చేయవద్దని ప్రభుత్వానికి సూచించారు. కేంద్ర ప్రభుత్వపు నిబంధలను అమలు చేస్తే 30 శాతం రైతులకు కూడా రైతు భరోసా రాదు. నిబంధనల పేరిట కారు ఉందనో, ఆదాయపు పన్ను చెల్లిస్తున్నారనో, మరైనా సాకు చెప్పి సాగు చేసే రైతులకు రైతు భరోసా ఎగ్గొడితే చూస్తూ ఊరుకోబోము రాష్ట్రంలో ఇప్పటి వరకు 30 శాతం వరి ధాన్యాన్ని కూడా ప్రభుత్వం సేకరించలేదని ఎండగట్టారు. ధన్యానికి బోనస్ ఇస్తామని చెప్పిన ప్రభుత్వం... ఇప్పుడు కేవలం సన్న వడ్లకే పరిమితం చేసిందని, అది కూడా సరిగ్గా ఇవ్వడం లేదని విమర్శించారు. మాట మార్చడం తప్పా ప్రభుత్వంలో ఏం కనిపించడం లేదని, మొక్కజొన్నలు, కందులు, సోయాబీన్, పత్తి వంటి పంటలను మద్దతు ధరను పెంచుతామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. చెక్కర ఫ్యాక్టర్ లను ఎప్పుడు తెరిపిస్తారని ప్రభుత్వాన్ని నిలదీశారు. బోధన్, మెదక్ తో పాటు ఇతర మూతబడిన షుగర్ ఫ్యాక్టరీలను తెరిపిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని, కాబట్టి ఆ దిశగా తక్షణమే చర్యలు తీసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా ఇంకా రేషన్ కార్డులు ఇవ్వలేదని, వాటిని త్వరగా జారీ చేసి ఇంట్లో ఎంత మంది ఉంటే అంత మందికి రేషన్ బియ్యం పంపిణీ చేయాల్సిందేనని స్పష్టం చేశారు. మెదక్ కు నీళ్లు వచ్చే కాళేశ్వరం ప్యాకేజీ 19 పనులను ప్రభుత్వం నిలిపివేడయం దారుణమని అన్నారు. కేసీఆర్ పై కోపాన్ని మెదక్ ప్రజలపై తీర్చుకుంటే ఏమొస్తుందని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్యాకేజీ 19 పనులను కొనసాగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మరోవైపు, తెలంగాణకు తలమానికం మెదక్ చర్చి అని ఎమ్మెల్సీ కవిత అన్నారు. బీఆర్ఎస్ కేసీఆర్ కు క్రైస్తవులకు పేగుబంధం ఉందని, తెలంగాణ కోసం ప్రార్థన చేయని చర్చి లేదని గుర్తు చేశారు. మత సహనానికి నిదర్శనం మెదక్ అని స్పష్టం చేశారు. మెదక్ జిల్లాను కేసీఆర్ ఎంతో అభివృద్ధి చేశారని చెప్పారు. కేసీఆర్ గోదావరి జలాలతో సింగూరును నింపారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీలు శేరి శుభాష్ రెడ్డి, యాదవ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మెన్ లు మఠం భిక్షపతి, మేడే రాజీవ్ సాగర్, జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు ఏం లావణ్య రెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్ లు కృష్ణ రెడ్డి, మామిళ్ళ ఆంజనేయులు వంజరి. జయరాజ్ ఆర్కే.శ్రీనివాస్ భీమరి కిషోర్, మెదక్ మండల పార్టీ అధ్యక్షులు అంజ గౌడ్, పట్టణ పార్టీ కో కన్వీనర్లు లింగ రెడ్డి, కృష్ణ గౌడ్, జుబేర్ అహ్మద్, బిఆర్ఎస్ శ్రేణులు నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్ పెయి జయంతి వేడుకలు



వెంకటాపురం (తెలంగాణ పత్రిక ) డిసెంబర్ 25 ములుగు జిల్లా వెంకటాపురం మండలం మాజీ ప్రధానమంత్రి భారతరత్న అటల్ బిహారీ వాజ్పేయి శతజయంతిని పురస్కరించుకొని యావత్ దేశం సుపరిపాలన దినోత్సవం జరుపుకుంటుంది ఈ సందర్భంగా వెంకటాపురం మండల కేంద్రంలో గవర్నమెంట్ హాస్పిటల్ నందు డాక్టర్ శ్రేష్ట చేతుల మీదుగా పండ్లు ఫలాలు బ్రెడ్స్ పేషెంట్లకు పంచడం జరిగింది ఈ సందర్భంగా వెంకటాపురం మండలం ప్రధాన కార్యదర్శి సాధన పల్లి విజయ్ కుమార్ మాట్లాడుతూ భారతదేశ ఖ్యాతిని ప్రపంచాలకు వెలుగు చూపిన వ్యక్తి దేశంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చిన మహా మేధావి, కార్య అధ్యక్షులు అనేక రంగాలలో దేశాన్ని ముందుకు తీసుకెళ్లిన వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మరికల మాజీ ఎంపిటిసి లక్ష్మీ శేఖర్,మండల ఉపాధ్యక్షులు చిత్తం ఈశ్వరరావు, ఎస్సీ మోర్చా అధ్యక్షులు కోకిల శ్రీను, యువమోర్చా అధ్యక్షులు శ్రీ కిషన్, మహిళా మోర్చా అధ్యక్షురాలు అంకాల దుర్గా, జల్లి గంపల లక్ష్మీపతి మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు

## సీఎం కప్ పోటీల్లో జిల్లా స్థాయికి ఎంపికైన వెంకట్రావుపేట విద్యార్థులు



మల్లాపూర్: డిసెంబర్ 25 (తెలంగాణ పత్రిక) ఇటీవల జరిగిన %జవీ% కప్ పోటీలలో మంచి ప్రదర్శన కనబర్చి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన వెంకట్రావు పెట్ గ్రామ క్రీడాకారులు బొండ్ల ప్రవీణ్ మరియు ముత్యేల నితిన్ లకు బైన ప్రశాంత్ ఆధ్వర్యంలో చిరు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకట్రావు పెట్ గ్రామ నాయకులు మాచర్ల దశరెడ్డి, కోడీమ్యాల రవి, తోట శ్రీనివాస్, కోమటిరెడ్డి కృష్ణ రెడ్డి, బోగే శ్రీనివాస్, కొట్టాల శ్రీనివాస్, కనుముల వెంకటేష్, సర్ల రాజేష్,బోగే శ్రీనివాస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు!

## వంటకాల తయారీలో ప్రతిభ కనబరిచిన మహిళ...



మల్లాపూర్ డిసెంబర్ 25 (తెలంగాణ పత్రిక) మండల కేంద్రానికి చెందిన దూరిశెట్టి భారతి అను మహిళా హైద్రాబాద్ లో ఈ నెల 14 ప్రారంభం అయి పది రోజులపాటు జరిగిన వివిధ వంటకాల తయారీ లో శిక్షణ పొంది సర్టిఫికెట్ అందుకున్నారు (మహిళలను కోటిశ్వరూలుగా చూడనున్న ప్రభుత్వ పథకం లో క్యా%శీ%టిన్ నిర్వహణ పై శిక్షణ కు ఎంపిక అయిన ఉమ్మడి జిల్లా ఐదుగురిలో భారతి ఒకరు కావడం పట్ల మండలంలోని స్నేహితులు, బంధుమిత్రులు, పలువురు నాయకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు...

## మల్లాపూర్ మండల కేంద్రంలో కర్మెల్ చర్చ నందు క్రిస్టమస్ వేడుకలు...



మల్లాపూర్ డిసెంబర్ 25 (తెలంగాణ పత్రిక) మండల కేంద్రంలో కర్మెల్ చర్చ నందు క్రిస్టమస్ వేడుకలు ఘనంగా జరిగాయి పాస్టర్ అపోస్తల్ పాస్టరమ్మ అమృత, మరియు సుండే స్కూల్ పిల్లలు కేక్ కట్ చేసారు క్రిస్మస్ సందర్భముగా క్రీస్తు భక్తులు మరియు సమస్త మానవాళి ఆయురారోగ్యాలతో ఉండాలని పాస్టర్ గారు ప్రార్థనలు చేశారు ఇట్టి వేడుకలో కొమ్ము ప్రకాష్, సుద్దాల మహేష్,కృపవరం,గిద్యోను, తిమోతి,నఫ్తాలి, బెంజమిన్,ఏసుడాసు,దేవదాసు మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు..

## మాజీ ప్రధాని వాజ్ పాయ్ జయంతి కార్యక్రమం నిర్వహించిన బిజెపి జగిత్యాల జిల్లా శాఖ



జగిత్యాల పట్టణం డిసెంబర్ 25 (తెలంగాణ పత్రిక) భారతరత్న మాజీ ప్రధాని శ్రీ అటల్ బిహారి వాజ్ పాయ్ జయంతి సందర్భంగా బిజేపీ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించిన బిజెపి జగిత్యాల అసెంబ్లీ కన్వీనర్ చిలుకమర్రి మదన్ మోహన్, ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రాగిళ్ల సత్యనారాయణ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అనుమల్ల కృష్ణహరి, తదితరులు పాల్గొన్నారు.

## ఎ.బి వాజ్ పాయ్ నూరవ శత జయంతి సేవా దివస్ కార్యక్రమంలో పండ్ల పంపిణీ





పాలకుర్తి,డిసెంబర్ 25(తెలంగాణ పత్రిక): బుధవారం రోజు పాలకుర్తి మండల కేంద్రంలో మండల అధ్యక్షులు దుంపల సంపత్ ఆధ్వర్యంలో చౌరస్తాలో వాజ్పేయి జయంతి సందర్భంగా వారి ఫోటోకు పూలమాలవేసి నివాళులు అర్పించి అలాగే సేవా దివస్ కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రభుత్వ దవఖానలో పండ్లు పంపిణీ చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి కడుదుల నిరంజన్,జిల్లా నాయకులు కమ్మగాని శ్రీకాంత్,ప్రధాన కార్యదర్శులు మారం రవి, పెనుగొండ సోమేశ్వర్, వేల్పుల దేవరాజు,పట్టణ అధ్యక్షులు పబ్బసంతోష్.మండల ఉపాధ్య క్షులు బోనగిరి శ్రీను,బీజేవైఎం జిల్లాకార్యదర్శి రానా ప్రతాప చారినాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ వికలాంగుల వేదిక రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి వసీమ ఆధ్వర్యంలో నిరుపేదలకు చీరలు పంపిణీ



జహీరాబాద్ తెలంగాణ పత్రిక డిసెంబర్ 25 ఝరాసంఘం మండలం కుప్ప నగర్ గ్రామంలో తెలంగాణ వికలాంగుల వేదిక రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి వసీమ ఆధ్వర్యంలో నిరుపేదలకు చీరలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ వికలాంగుల వేదిక జిల్లా అధ్యక్షులు రాయకోటి నరసింహులు హాజరై మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ సందర్భంగా నిరుపేదలైన మహిళలకు చీరలు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఇలాంటి సేవ కార్యక్రమాలు మరెన్నో చేయాలని పేర్కొన్నారు. తనకు తోచిన విదంగా ఇతరులకు పంచిపెట్టడం లో చాలా తృప్తి ఉంటుందని అన్నారు. ఇలాంటి వాలకు దేవుని ఆశీర్వాదములు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమం లో కుటుంబ సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లా కేంద్రంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

- క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

జగిత్యాల ప్రతినిధి, డిసెంబర్ 25, (తెలంగాణ పత్రిక): జగిత్యాల పట్టణంలోని మిషన్ కంపౌండ్ దరూర్ క్యాంప్ లో గోవింద్ పల్లె చింతకుంట చర్చ్ లలో క్రిస్మస్ వేడుకలలో పాల్గొని పిల్లలతో కేక్ కట్ చేసి క్రైస్తవ సోదర సోదరీమనులకు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి క్రిస్మస్ పండగ శుభాకాంక్షలు తెలిపారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కౌన్సిలర్స్ మాజీ కౌన్సిలర్స్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితర హెూదాలో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

## మైనార్టీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..

- టీఎస్ మిస్స జిల్లా అధ్యక్షులు లాల్ మహమ్మద్.
- జిల్లా ప్రధాన కార్యదర్శి అసద్ మొయినుద్దీన.

ఏటూరునాగారం(ములుగు) డిసెంబర్15 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా బ్యూరో:ములుగు జిల్లా కేంద్రంలోని టీఎస్ మిస్స కార్యాలయం లో తెలంగాణ స్టేట్ మైనార్టీ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ ములుగు జిల్లా నూతన కమిటీ ఎన్నికలు జరిగాయి. ఎన్నికల అధికారిగా టీఎస్ మిస్స రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ సర్వర్ అహ్మద్ ఆధ్వర్యంలో జరిగింది .ఇట్టి కార్యక్రమానికి 9 మండలాలకు చెందిన ముస్లిం మైనార్టీ ఉద్యోగ ,ఉపాధ్యాయులు వివిధ శాఖలలో పనిచేస్తున్నటువంటి మైనారిటీ సోదర,సోదరీమణులు వచ్చి వారి యొక్క సమస్యలు వివరించి ,భవిష్యత్తు కార్యాచరణ గురించి చర్చించడం జరిగింది. అనంతరం నూతన కమిటీ ఎన్నిక 35 మందితో ఏర్పాటు చేయడం జరిగింది. నూతనంగా సయ్యద్ ఖాలీద్ హుస్సేన్ గౌరవ అధ్యక్షులు, సయ్యద్ ష ఫైసల్ హుస్సేన్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎండి రఫీక్ అడ్వైజర్ ,ఎండి లాల్ మహమ్మద్ జిల్లా అధ్యక్షులు, ఎండి మక్బూల్ పాషా జనరల్ సెక్రెటరీ, సయ్యద్ అసద్ మొయినుద్దీన్ అడిషనల్ జనరల్ సెక్రెటరీ, ఎండి తాజుద్దీన్ ట్రెజరర్, ఎండి నయీముద్దీన్ అసోసియేట్ ప్రెసిడెంట్, ఎండి నదీమ్ ఖాన్ వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ హర్షద్ వైస్ ప్రెసిడెంట్, ఎండి యూసుఫ్ పాషా ఆర్గనైజింగ్ సెక్రెటరీ, ఆసరా సుల్తానా వైస్ ప్రెసిడెంట్ , జీనత్ సుల్తానా సెక్రెటరీ, ఎండి అబ్దుల్ రహీం ఆర్గనైజేషన్ సెక్రెటరీ, లతోపాటు మిగతా వారిని ఎన్నుకోవడం జరిగింది, ఈ సందర్భంగా నూతనంగా జిల్లా అధ్యక్షులు లాల్ మహమ్మద్ మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు, ఈ సమావేశంలో తొమ్మిది మండలాల చెందిన ముస్లిం మైనార్టీ ఉద్యోగ, ఉపాధ్యాయులు వివిధ శాఖలలో పనిచేస్తున్నటువంటి అధికారులు పాల్గొనడం జరిగింది.

## కజకిస్తాన్‌లో కూలిన ప్రయాణికుల విమానం

# పదుల సంఖ్యలో మృతులు



తెలంగాణ పత్రిక: డిసెంబర్ 25: కజకిస్తాన్‌లో 67 మంది ప్రయాణీకులతో కూడిన విమానం బుధవారం కూలిపోయిందని స్థానిక అధికారులు తెలిపారు. ఘటనలో పదుల సంఖ్యలో ప్రయాణికులు మృతి చెందారు. అజర్‌బైజాన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన జే2-8243 విమానంలో అక్టౌ నగరానికి సమీపంలో మంటలు చెలరేగాయని, అయితే వాటిని ఆర్పివేశామని అధికారులు వెల్లడించారు. 25 మంది ప్రాణాలతో బయటపడినట్లు కజకిస్తాన్ ఎమర్జెన్సీ మినిస్ట్రీ తెలిపింది. విమానం అజర్‌బైజాన్ రాజధాని బాకు నుంచి రష్యాలోని గ్రోజ్నీకి వెళ్లాల్సి ఉంది. పొగమంచు కారణంగా విమానాన్ని దారి మళ్లించారని రిపోర్టులు చెబుతున్నాయి. విమానంలో ఎక్కువగా అజర్‌బైజాన్ జాతీయులు ఉన్నారు. అయితే రష్యా, కజకిస్తాన్,కిర్గిస్తాన్‌కు చెందిన కొందరు ప్రయాణికులు కూడా ఉన్నారు అని ఒక ప్రకటనలో తెలిపారు.

## నేడే మైసమ్మ ఆలయ చైర్మన్‌గా జగన్మోహన్ రెడ్డి

# ప్రమాణ స్వీకారం

## ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి పలువురు నేతలు హాజరు



తెలంగాణ పత్రిక ప్రతినిధి 26 మహబూబ్నగర్ జిల్లా: నవాబుపేట మండలంలోని ఫతేపూర్ మైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్గా జగన్మోహన్ రెడ్డి ఎన్నికైన విషయం తెలిసిందే. నేడు ప్రమాణస్వీకా ఉత్సవానికి జడ్చర్ల శాసనసభ్యు లు జనంపల్లి అనిరుద్ రెడ్డి మరియు జిల్లా నా యకులు మండల నాయకులు కాంగ్రెస్ నేతలు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొం టున్నారు. పర్వతాపూర్ మైసమ్మ ఆలయ కమిటీ సభ్యులుగా నియమిస్తూ ఎండోమెంట్ కమిషనర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. జగన్మోహన్ రెడ్డి చైర్మన్ తో పాటు పాలకవర్గ సభ్యులు 13 మందిని నియమించారు. వారిలో పాశంరామస్వామి గడ్డమీది మల్లయ్య కేతావత్ మేఘ్య పాశం శివరాజు బొప్పటిరవీందర్, వల్కే ఆంజనేయులు పిచ్చకుంట్ల శాంతయ్య అంకం రమాదేవి మురుగని బాలకృష్ణయ్య కట్ట బాలస్వామి బక్క నర్సింలు బండెంకి రవి మంగలి రామచంద్రయ్య సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

# గోదారిగట్టు ప్రేమకథ

సుమంత్ ప్రభాస్ కథానాయకుడిగా ఓ చిత్రం రూపొందుతున్నది. ఇంకా పేరు నిర్ణయించని ఈ చిత్రానికి సుభాష్‌చంద్ర దర్శకుడు. రెడ్ పప్పెట్ ప్రొడక్షన్స్ పతాకంపై రూపొందుతు న్న ఈ చిత్రం తొలి షెడ్యూల్‌ని పూర్తి చేసుకు న్నది. పశ్చిమగోదావరి జిల్లాలోని రేలంగి, భీమవరం ప్రాంతాల్లో చిత్రీకరణ జరిపారు. యూత్‌ఫుల్ మ్యూజికల్ రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్‌గా ఈ సినిమా రూపొందుతున్న దని మేకర్స్ చెబుతున్నారు. నిధి ప్రదీప్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో జగపతి బాబు కీలక పాత్ర పోషిస్తున్నారు. రాజీవ్ కనకాల, హర్షవర్ధన్, సుదర్శన్, రాజ్‌కుమార్ కసిరెడ్డి తదితరులు ఇతర పాత్రధారులు. ఈ చిత్రానికి కెమెరా: సాయి సంతోష్, సంగీతం: నాగవంశీకృష్ణ



## సలార్ పార్ట్ - 2

# రిలీజ్ ఎప్పుడంటే...?

పాన్-ఇండియా రెబల్ స్టార్ ప్రభాస్ ప్రధాన పాత్రలో నటించిన మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'సలార్: పార్ట్ 1 %-% సీజ్ ఫైర్' విడుదలై నేటితో (డిసెంబర్ 22) ఏడాది పూర్తి చేసుకుంది. బాక్సాఫీస్ వద్ద ఓ భారీ సెన్సేషన్‌గా నిలిచిన ఈ సినిమా, ప్రేక్షకుల నుండి బ్రహ్మరథం అందుకుని రికార్డు స్థాయిలో కలెక్షన్లు సాధించింది. ఈ సినిమా తన విభిన్నత, భారీ యాక్షన్ సన్నివేశాలు, అద్భుతమైన కథనంతో యాక్షన్ జానర్‌లో సరికొత్త ట్రెండ్‌ను సృష్టించింది. ప్రభాస్ మాస్ అప్పీల్, పృథ్వీరాజ్ సుకుమారన్ అభినయం, మరియు శ్రుతీ హాసన్, జగపతి బాబు వంటి తారాగణం సినిమా విజయానికి పెద్ద ప్లస్ అయ్యాయి. దీంతో 'సలార్' కేవలం ఓ సినిమా కాకుండా, అభిమానుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయే కల్ట్ మూవీగా ముద్ర వేసుకుంది. సినిమా థియేటర్లలో విజయం సాధించినప్పటికీ, సలార్ విజయానికి సాంకేతిక ప్రపంచంలోనూ పెద్ద గుర్తింపు లభించింది. ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫారమ్‌లో 300 రోజుల పాటు ట్రాప్ ట్రెండింగ్‌లో నిలవడం ఒక గొప్ప రికార్డుగా చెప్పుకోవచ్చు. ఈ సినిమా మాత్రమే కాదు,ఈ కథను అభిమానుల మదిలో మరింత ఇమిడిపోయేలా చేసింది.ప్రభాస్ పుట్టినరోజు సందర్భంగా 'సలార్: పార్ట్ 1 - సీజ్ ఫైర్'రీ-రిలీజ్ అవగా, అది కూడా అభిమానుల నుండి అద్భుత స్పందనను అందుకుంది. ఈ రీ-రిలీజ్ సమయంలో కొత్త రికార్డులు కూడా నమోదు కావడం విశేషం.'సలార్: పార్ట్ 1- సీజ్ ఫైర్' ఒక ఆసక్తికర ముగింపుతో, ప్రేక్షకులను రెండో భాగంపై ఆసక్తిగా ఎదురు చూపిస్తోంది. 'సలార్ పార్ట్ 2: శౌర్యాంగ పర్వం'అనే టైటిల్‌తో సీక్వెల్ రానుండటాన్ని హెూంబలే ఫిల్మ్స్ అధికారికంగా ప్రకటించింది.



రెండో భాగం షూటింగ్ త్వరలోనే ప్రారంభమవు తుందని సమాచారం. ఈ చిత్రానికి ప్రశాంత్ నీల్ దర్శకత్వం వహించగా, హెూంబలే ఫిల్మ్స్ బ్యానర్‌పై విజయ్ కిరగందూర్ నిర్మా తగా వ్యవహరించారు. రెండో భాగంలో కథ మరింత ఉద్విగ్నంగా ఉండబోతుందని సినీ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

## తండ్రీ కొడుకులిద్దరి పేర్లు తీస్తూ,

# నయనతార వివాదం..




దక్షిణాది సినీపరిశ్రమలో ఈ మధ్య కాలంలో హాట్ టాపిక్‌గా మారిన వివాదం కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్, లేడీ సూపర్‌స్టార్ నయనతారల మధ్య జరుగుతోంది. ఈవివాదం మొదటగా నయనతార తన పెళ్లి డాక్యుమెంటరీ కోసం 3 సెకన్ల క్లిప్ వాడుకోవాలని ధనుష్‌కు అభ్యర్థన చేసిన నేపథ్యంలో మొదలైంది. అయితే, ధనుష్ పెళ్లి డాక్యుమెంటరీలో తమ క్లిప్ వాడడానికి రూ. 10కోట్లు డిమాండ్ చేశాడని నయనతార బయటపెట్టారు. ఈ వివాదం మరింత గందరగోళం అవ్వడంతో కోర్టులో కేసులు కూడా పెరిగాయి. నయ నతార, దర్శకుడు విఘ్నేశ్ శివన్‌తో 2022లో ఘనంగా పెళ్లి చేసుకు న్నారు. ఈ ప్రత్యేకమైన దృశ్యాలను తన పెళ్లి డాక్యుమెంటరీ "బియాండ్ ది ఫెయిరీటేల్"లో చూపించాలని నిర్ణయించుకున్నారు. ఈ డాక్యుమెంటరీని ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్‌కు విక్రయించారు. నవంబర్ 18న ఈ డాక్యుమెంటరీ విడుదల కావాలని అనుకున్నారు, కానీ కొన్ని కారణాల వల్ల ఈ ప్రాజెక్టు ఆలస్యమైంది. నయనతార తన పెళ్లి డాక్యుమెంటరీ విడుదలకు ఆలస్యం కారణంగా ధనుష్‌ను తప్పుబట్టారు. నయనతార తెలిపిన ప్రకారం, "నానుమ్ రౌడీ దాన్" సినిమాలో తన జీవితంలో కీలకమైన పాటలు, దృశ్యాలను వాడుకోవ డానికిధనుష్ అవకాశం ఇవ్వకపోవడం వివాదాస్పదమైంది. ఈ సి నిమా దర్శకుడు విఘ్నేశ్ శివన్ కాగా, ధనుష్ ఈ చిత్రానికి నిర్మాత. అయితే,తనక్లిప్ వాడకపోవడంతో నయనతార మూడు సెకన్ల వ్యక్తిగత ఫుటేజ్‌నుఉపయోగించి ఈ డాక్యుమెంటరీని రూపొందించారు. ఈ విషయంపై ధనుష్‌తీవ్ర అభ్యంతరాలను వ్యక్తంచేస్తూ కాపీ రైట్ నోటీసు ఇచ్చి, రూ. 10 కోట్లు నష్టపరిహారం డిమాండ్ చేశారు.

## పీఎంజే జ్యూవెల్స్‌కు

# బ్రాండ్ అంబాసిడర్ గా సితార

పీఎంజే జ్యూవెల్స్ మరో సరికొత్త క్యాంపెయిన్‌ను ఆవిష్కరించింది. పీఎంజే జ్యూవెల్స్‌కు సూపర్ స్టార్ మహేశ్ బాబు గారాల పట్టి ఘట్టమనేని సితార బ్రాండ్ అంబాసిడర్ గా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. మోడర్న్ లిటిల్ ప్రిన్సెస్ సితార పీఎంజే జ్యూవెల్స్ విశిష్టతను, ప్రత్యేకతను ప్రతిబింబిస్తూ మరో క్యాంపెయిన్ కు శ్రీకారం చుట్టారు. ఈ క్యాంపెయిన్ లోని సరికొత్త కలెక్షన్ ఆభరణాలు భారతీయ వారసత్వాన్ని, నైపుణ్యాన్ని కళ్లకు కట్టినట్టు చూపిస్తున్నాయి. పచ్చలు, వజ్రాలు, కెంపులతో అద్దిన, అత్యాధునికంగా,కళాత్మకంగా తయారైన ఎన్నోరకాలు డిజైన్ల కలెక్షన్ అందుబాటులో తీసుకు వచ్చారు పీఎంజే జ్యూవెల్స్. పెళ్లి నగలతోసహా రకాల వేడుకల్లో ధరించేందుకు అనువుగా ఈ ఆభరణాలు తయారయ్యాయి. ఆభరణాలు ధరించిన సితార ఫొటోలను టైమ్స్‌స్క్వేర్ వద్ద ఆవిష్కరించారు. ఈ లేటెస్ట్ క్యాంపెయిన్ ద్వారా భారతీయ నగల విశిష్టత, ప్రత్యేకత ప్రపంచ వ్యాప్తంగా ప్రజలు తెలుసుకోబోతున్నా రు. కళాత్మకమైన ఆభరణాల ప్రత్యేకతను చాటిచెప్పడమే కాకుండా భారతీయ వారసత్వాన్ని, నైపుణ్యాన్ని విశ్వవ్యాప్తం చేసేందుకే ఈ క్యాంపెయిన్ అని పేర్కొన్నారు పీఎంజే జ్యూవెల్స్. అన్నట్టు ఈ బ్రాండ్స్ ద్వారా తానూ సంపాదించిన మొత్తాన్ని మహేశ్ బాబు ఛారిటబుల్ ట్రస్ట్ కు డొనేట్ చేస్తానని ఘట్టమనేని సితార ఓఇంటర్వ్యూ లో తెలిపింది ఘట్టమనేని వారసురాలు.



# ఆ హీరోలతో సినిమాలు చేయాలనుకున్న డైరెక్టర్



తమిళ సూపర్ హిట్ చిత్రాలతో సెన్సేషన్ క్రియేట్ చేసిన డైరెక్టర్ శంకర్,ఇప్పుడు తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గరయ్యేందుకు సిద్ధమయ్యారు.మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా తెరకెక్కుతున్న "గేమ్ ఛేంజర్" సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.ఈ సినిమా టీజర్, పాటలు ఇప్పటికే ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్నాయి. మరింత ఆసక్తిని పెంచుతూ జనవరి 10,2024 న సంక్రాంతి కానుకగా ఈ సినిమా విడుదల కాబోతోంది.రామ్ చరణ్ జోడీగా కియారా అద్వానీ నటిస్తుండగా, అంజలి,శ్రీకాంత్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు.ఈ చిత్ర కథ రాజకీయ నేతలూ, ప్రభుత్వ అధికారుల మధ్య ఘర్షణలపై నడుస్తుంది.శంకర్ చెప్పినట్లుగా, రామ్ చరణ్ ఈ సినిమాలో తన పాత్రలో చాలా సీరియస్ మరియు సెటిల్డ్ యాక్టింగ్ చేశారని తెలుస్తోంది.ఇది తెలుగు సినీ పరిశ్రమలో శంకర్ దర్శకత్వం వహించిన తొలి సినిమా కావడం విశేషం. చిత్ర ప్రమోషన్లలో భాగంగా డల్లాస్‌లో గ్రాండ్ ప్రీ రిలీజ్ ఈవెంట్ జరిగింది.ఈ వేడుకకు ప్రముఖ డైరెక్టర్లు సుకుమార్, బుచ్చి బాబు హాజరై సందడి చేశారు.ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ, "ఇంతవరకు చిరంజీవి, మహేష్ బాబు, ప్రభాస్ వంటి హీరోలతో సినిమా చేయాలని అనుకున్నాను.
కానీ అది కార్యరూపం దాల్చలేదు. రామ్ చరణ్‌తో చేయడం నాకిష్టమైన విషయం. ఈ కథా నేపథ్యానికి ఆయన చాలా తగ్గోడు," అని అన్నారు. ఇక, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సినీ పరిశ్రమపై కీలక వ్యాఖ్యలు చేశారు."సినిమాలు ఎక్కువగా విదేశాల్లోనే చిత్రీకరణ జరుగుతోంది.
కానీ షూటింగ్‌లు ఇక్కడే చేస్తే మా ప్రాంత అభివృద్ధికి ఉపయోగపడుతుంది," అని తెలిపారు. టూరిజం అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని కూడా పేర్కొన్నారు.సంధ్య థియేటర్ ఘటనపై తెలుగుదేశం పార్టీ నేత పల్లా శ్రీనివాస్ స్పందిస్తూ, "ఇంటెలిజెన్స్ విభాగం తగిన చర్యలు తీసుకో వాలి. ఫిల్మ్ స్టార్లు పరిస్థితిని అంచనా వేసి బాధ్య తగా ఉండాలి," అని సూచించారు. అల్లు అర్జున్ ఘటనపై కూడా పల్లా వ్యాఖ్యలు చేశారు.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

## జిఎం ను కలిసిన కృష్ణ కాలనీ కాంగ్రెస్ నాయకులు



నస్పూర్, డిసెంబర్ 25 (తెలంగాణ పత్రిక): నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరాంపూర్ సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ ఎల్.వి సూ ర్యనారాయణ ను కృష్ణ కాలనీలోని మూడవ, నాలుగవ వార్డుకు చెందిన కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ కార్యక్రమంలో చిందం మల్లేష్, ఆయిడపు శ్యామల, ఆయిడపు విజయ్ కుమార్, ఎండి రహీం, ఎండి రహీం పాషా, జనగామ రమేష్ తదితరులు కలిసి క్రిస్టమస్ పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



నర్సంపేట డిసెంబర్ 25( తెలంగాణ పత్రిక ప్రతినిధి)దుగ్గొండి మండలం గిర్నిబావి వందన గార్డెన్స్ లో జరిగిన సంహిత సాయి- సాయి కిరణ్ లా వివాహ మహోత్సవానికి ముఖ్య అతిథిగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డా. రాణా ప్రతాప్ రెడ్డి



నర్సంపేట డిసెంబర్ 25( తెలంగాణ పత్రిక ప్రతినిధి)హనుమకొండ లో జరిగిన నర్సంపేట పట్టణానికి చెందిన గోస్కుల కుమారస్వామి, లక్ష్మి కుమారుడు సందీప్-నికిత ల వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి . ఈ కార్యక్రమంలో కొంకిస విఘ్నేష్, ఆకుల హేమంత్, అబ్బరబోయిన రాజు, మణిదీప్, అచ్చ దయాకర్, బాణోత్ రాజేందర్, సుజిత్, తేజ, శబరిష్, భాస్కర్, నవీన్, నరేష్, సాయిచంద్ స్నేహితులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో ఘనంగా క్రిస్మస్ వేడుకలు..





(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి డిసెంబర్ 25: మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం చిన్న ముప్పారం లో దహించు అగ్ని చర్చిలో రెవరెండ్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో భక్తులకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు.సామూహిక విందు ఆరగించారు,భక్తి గీతాలు ఆలపించారు. జోసెఫ్ రెడ్డి,కొప్పుల అంజిరెడ్డి,మట్ట సుజాత,యాకయ్య, ఎల్లయ్య పాల్గొన్నారు. ఫాస్టర్ అల్వాల థామస్ ఆధ్వర్యంలోవేడుకలు జరుపుకున్నారు. ఇనుగుర్తిలో శేకీనా చర్చిలో పాస్టర్ థామస్ రెడ్డి ఆధ్వర్యంలో క్రిస్మస్ ఉత్సవాలు జరుపుకున్నారు. 2025 క్యాలెండర్ ఆవిష్కరించారు. సంఘ పెద్దలు నాగేల్లి అమరేందర్,వెంకన్న,సురేష్, సమ్మయ్య, నాయకులు గుండ్రపల్లి దేవేందర్,బేతమల్ల చంద్రయ్య,గండు నాగయ్య గౌడ్, పప్పుల వెంకన్న టీచర్ తోపాటు పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఉత్సవమూర్తుల కళ్యాణం

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 25:మార్గశిర బహుళ దశమి శుభదినం సందర్భంగా బుధవారం మాచారెడ్డి మండలం చుక్కాపూర్ గ్రామంలో గల శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఉత్సవమూర్తుల కళ్యాణం జగిత్యాల, కామారెడ్డి జిల్లాల లోనుండి వచ్చిన భక్తుల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించరు. గతంలో వారు ఉద్యోగము, ఇతర పనులు కావాలని స్వామివారిని మొక్కుకొని వెళ్లారు వారికి ఉద్యోగము వచ్చిన వారు, అనుకున్న పనులు కావడం వలన స్వామివారిని మొక్కుబడిగా కళ్యాణోత్సవంలో పాల్గొని వారి మొక్కు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీధర్ రావు, జూనియర్ అసిస్టెంట్ సంతోష్, ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



# క్రిస్మస్ పండుగ శాంతి క్షమా గుణాన్ని నేర్పుతుంది...

### - మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు





సిద్దిపేట, డిసెంబర్ 25 (తెలంగాణ పత్రిక): క్రిస్మస్ పండుగ శాంతిని, సౌభ్రాతృత్వాన్ని, సహనాన్ని, క్షమా గుణాన్ని నేర్పుతుంది అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు పేర్కొన్నారు. బుధవారం సిద్దిపేటలో హరీశ్ రావు క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఏసుక్రీస్తు జన్మించిన డిసెంబర్ మాసం క్రైస్తవులందరికీ సంతోషం కలిగిస్తుందన్నారు. ఎదుటివారి పట్ల జాలి, దయ, క్షమాగుణం కలిగి ఉండాలని ఏసుక్రీస్తు ప్రబోధించారు అని చెప్పారు. తోటివారిని ప్రేమించండి, తోటి వారికి ఉపకారం చేయండి, పది మందికి సహాయం చేసినపుడే న జన్మ ధన్యం అవుతుంది అని ఏసు ప్రభువు చెప్పారని తెలిపారు. తనను శిలువ వేసి, నానా మాటలు అన్న వారి పట్ల కరుణను చూపిన గొప్ప దయామయుడు ఏసు క్రీస్తు అని పేర్కొన్నారు. అందుకే ఏసుక్రీస్తు గొప్పతనాన్ని ప్రపంచమంతా గుర్తించిందన్నారు. దేశంలో క్రిస్టమస్ పండుగను రాష్ట్ర పండుగగా జరిపిన ఒకే ఒక్క ముఖ్యమంత్రి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అని పేర్కొన్నారు. క్రిస్మస్ తెల్లవారి బాక్సింగ్ డే రోజు కూడా సెలవు దినంగా కేసీఆర్ ప్రకటించారు అని పేర్కొన్నారు. బతుకమ్మ పండుగకు హిందువులు, రంజాన్ పండుగకు ముస్లింలు, క్రిస్మస్ పండుగకు క్రైస్తవులు కొత్త బట్టలతో ఉండాలని కేసీఆర్ పదేళ్లపాటు తోఫాను అందించారని గుర్తు చేశారు. దురదృష్టవశాత్తు కాంగ్రెస్ ప్రభుత్వం ఆ తోఫాలను ఆపేసింది అని చెప్పారు.క్రిస్మస్ పండుగ ప్రజల జీవితాల్లో ఆనందోత్సాహాలు నింపి కలలను నిజం కావాలని ఆకాంక్షించారు.

ప్రజల భవిష్యత్తు బంగారు మయం అయి, ఉజ్వలంగా ఉండాలని ఆ ఏసు ప్రభువును మనసారా ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. ఏసు ప్రభువు చెప్పిన విషయాలను మనం జీవితంలో ఆచరించినపుడే ఆయన పట్ల మనం నిజమైన భక్తి చూపిన వారమవుతాం అని అన్నారు.పగ, ప్రతీకారాలతో సమాజం దెబ్బతినే ప్రమాదం ఉన్నది అని పేర్కొన్నారు. నేడు కులాల మధ్య చిచ్చు రేగుతున్నది, మతాల మధ్య కలహాలు పెరుగుతున్నయి, దేశాల మధ్య యుద్ధాలు జరుగుతున్నయి, కులమేదైనా, మతమేదైనా, దేశమేదైనా అందరూ సమానమే అని పేర్కొన్నారు. భగవద్గీతలో అయినా, ఖురాన్ లో అయినా, బైబిల్ లో అయినా అదే చెప్పారని వివరించారు. బాబాసాహెబ్ అంబేడ్కర్ భారత రాజ్యాంగంలో మనందరికీ సమానమైన హక్కుల్ని కల్పించారు అని పేర్కొన్నారు. కొన్ని శక్తులు, కొందరు వ్యక్తులు మతాల మధ్య చిచ్చు పెట్టి ప్రజలను విభజించి పాలించాలని చూస్తున్నారు అని చెప్పారు. ప్రజలం తా ఒక్కటై ఆ కుట్రలను తిప్పికొట్టాలి అని పేర్కొన్నారు. ప్రజల అభివృద్ధిలో రాష్ట్ర అభివృద్ధి, దేశ అభివృద్ధి ఉన్నదని గుర్తుంచుకొని నడవాలి అని సూచించారు.

# - అగమ్యగోచరంగా ప్రజారోగ్యం..

### - ప్రభుత్వ ఆసుపత్రి సేవలు నిర్వీర్యం...- కెసిఆర్ ప్రభుత్వం లో ప్రజారోగ్యానికి ప్రాధాన్యత...- సిద్దిపేట నియోజకవర్గం లో 143మందికి 31లక్షల 67 వేలు సీఎం సహాయ నిది చెక్కులు పంపిణి...- రూ.2లక్షల ఎల్ వో సి ని అందజేసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్ రావు

సిద్దిపేట, డిసెంబర్ 25 (తెలంగాణ పత్రిక):ప్రభుత్వ ఆసుపత్రి లో వైద్య సేవలు అస్తవ్యస్తంగా ఉన్నాయని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. సిద్దిపేట క్యాంప్ కార్యాలయం లో సీఎం సహాయ నిది చెక్కులు బుధవారం పంపిణి చేశారు. రూ.2లక్షల రూపాయల ఎల్ వో సి ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వంలో ప్రజా ఆరోగ్యానికి పెద్ద పీట వేశామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో ప్రభుత్వ ఆసుపత్రి లో వైద్య సేవలు అస్తవ్యస్తం అయ్యాయని ఆవేదన చెందారు. కెసిఆర్ కిట్ న్యూట్రిషన్ కిట్లు బంద్ చేసారని, ప్రజా ఆరోగ్యం పడకేసిందన్నారు. ఏ ఆపద వచ్చిన తాను అందుబాటులో ఉంటానని, ప్రయివేట్ ఆసుపత్రి లో ఆర్థిక స్థోమత లేని నిరుపేదలకు సీఎం ఆర్ ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తామని చెప్పారు. వివిధ ఆసుపత్రి లో చికిత్స పొందిన వారికి సీఎంఆర్ ఎఫ్ చెక్కులు అందిస్తున్నామని చెప్పారు. సిద్దిపేట నియోజకవర్గంలో 143 మందికి 31 లక్ష 67 వెల



రూపాయల చెక్కులని పంపిణి చేశారు. ఎన్సాన్ పల్లి గ్రామానికి చెందిన కేమ్మసారం లక్ష్మికి నిమ్స్ ఆసుపత్రి లో చికిత్స కోసం రెండు లక్షల రూపాయల ఎల్ వో సినీ హరీశ్ రావు అందజేశారు.

# ఆటో కార్మికులకు అండగ ఆటో కో ఆపరేట్ సోసైటీ...

### - సిద్దిపేట నియోజకవర్గం లోని 18 మంది ఆటో కార్మికుల కు బాసటగా సోసైటీ.. - మృతి చెందిన ఆటో కార్మికునికి కుటుంబానికి 2 లక్షల రూపాయల చెక్ ను అందించిన హరీష్ రావు...



సిద్దిపేట, డిసెంబర్ 25 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట నియోజకవర్గం లోని ఆటో కార్మికుల కుటుంబానికి ఆటో కో ఆపరేట్ సోసైటి అండగా నిలుస్తుందని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ఆటో కార్మికుల కోసం ఈ సోసైటిని ఏర్పాటు చేసామని అన్నారు. సోసైటికి ద్వారా ప్రతి సంవత్సరం ఆటో కార్మికుల జీవిత బీమా కోసం డబ్బులు చెల్లిస్తామని చెప్పారు. కార్మికులు చనిపోయినా, ప్రమాదం జరిగిన వారికి వారి కుటుంబానికి సోసైటీ అండగ ఉంటుందన్నారు. ఇప్పటికి 18మంది కుటుంబాలకు సోసైటీ అండగ నిలిచిందని పేర్కొన్నారు. ఇటీవల నంగునూరు మండల కేంద్రానికిక చెందిన మోతె రాజు మృతి చెందగా వారి కుటుంబానికి రూ. 2 లక్షలు ఇన్సూరెన్స్ సోసైటీ ద్వారా మంజూరు అయిందని అన్నారు. బాధిత కుటుంబానికి చెక్ ను బుధవారం అందజేశారు. కుటుంబానికి అన్ని విధాలుగా అండగ ఉంటానని భరోసానిచ్చారు.

# మను ధర్మ శాస్త్రాన్ని డిబిఎఫ్ ఆద్వర్యంలో దగ్ధం

### -కులాన్ని కూకటి వెళ్ళతో పెకిలిద్దాం.-భారత రాజ్యాంగాన్ని మనువాధుల చెర నుండి రక్షించుకుందాం.- అమీత్ షాను వెంటనే అరెస్టు చేయాలి.- డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్.

హన్మకొండ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 25(తెలంగాణ పత్రిక)మనిషిని మనిషిగా చూడ నిరాకరించిన ఈ మనువును నవ భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ 1927 లోనే మను అధర్మ శాస్త్రాన్ని దగ్ధం చేశాడని నాటి నుండి నేటి వరకు డిసెంబరు 25 న దేశంలో ఉన్న అంబేద్కర్ వాధులు, సామాజిక శక్తులు మను ధర్మ స్మృతిని దగ్ధం చేయడం జరుగుతుందని, ఏ దేశంలో లేని కుల వ్యవస్థ మన దేశంలో పెట్రేగి పోతుందని కుల వ్యవస్థను కుకటి వెళ్ళతో పెకిలేయ్యాలని, మను వాధుల చెర నుండి భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని, నిండు పార్లమెంటులో అంబేద్కర్ ను అవమానకర మాటలు మాట్లాడిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమీత్ షా ను వెంటనే అరెస్టు చేయాలని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ డిమాండ్ చేశారు. దేవన్నపేట గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద డిబిఎఫ్ ఆద్వర్యంలో మను ధర్మ శాస్త్రాన్ని మంటల్లో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా చుంచు రాజేందర్ మాట్లాడుతూ పార్లమెంటు లో అమీత్ షా మాట్లాడిన తీరు మనువును



పెంచి పోషించే విధంగా ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి చుంచు నరేష్ డిబిఎఫ్ నాయకులు చుంచు కృష్ణ, సుందరయ్య, ప్రవీణ్, నందిపాక సంపత్, రమేష్, చంటి, రాజయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్తాబాద్ లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు







ముస్తాబాద్,డిసెంబర్ 25 (తెలంగాణ పత్రిక) ముస్తాబాద్ మండలం లో గల అన్ని చర్చిల్లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరిగాయి.మండలం లోని గూడెం చర్చ్ లో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న కరీంనగర్ పార్లమెంట్ కో కన్వీనర్ కనమేని చెక్రధర్ రెడ్డి కుల,మతాలకు అతీతంగా అందరూ సంతోషంగా క్రిస్మస్ వేడుకలు జరుపుకోవడం ఆనందదాయకమని, అందరూ సుఖ సంతోషాల తో ఉండాలని ఏసు క్రీస్తును కోరుకున్నట్లు కరీంనగర్ పార్లమెంట్ కో కన్వీనర్ కనమేని చెక్రధర్ రెడ్డి తెలియజేశారు.

## గంజాయి స్వాధీనం వ్యక్తి అరెస్ట్

గొల్లపెల్లి, డిసెంబర్ 25 (తెలంగాణ పత్రిక )మండలంలోని గొల్లపెల్లి గ్రామ శివారు వెనుగుమట్ల ఏక్స్ రోడ్డు వద్ద వాహన తనిఖీలు చేపట్టగా తనిఖీల్లో లొత్తునూరు గ్రామానికి చెందిన లక్క%శీ% అజయ్ వద్ద రెండు వందల గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు గొల్లపెల్లి ఎస్సై చిర్ర సతీష్ తెలిపారు పట్టున్నకున్న గంజాయిని సీజ్ చేసినట్లు తెలిపారు.ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఆయుష్ విభాగం ఉద్యోగి కుటుంబానికి 22,000 ఆర్థిక సహాయం



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 25:నిజామాబాద్ జిల్లాలో ఆయుష్ విభాగం లో ఆర్మూర్ నివాసి గడ్డమీది గిరిరాజ్ పిహెచ్సి నందిపేట్, నిజామాబాద్ లో ఎస్ ఎన్ ఓ గా విధులు నిర్వహిస్తున్న అతను కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబానికి కామారెడ్డి హోయ్ సువ్వి వేగ ఉద్యోగులు 22 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ పది రోజుల క్రితం అతను గుండె పోటు తో అకాల మరణం చెందడంతో వారి కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయారు. వారికి కామారెడ్డి జిల్లా ఆయుష్ విభాగం లో విధులు నిర్వర్తిస్తున్న వారు వారి కుటుంబానికి రూ - 22000 /- ఆర్థిక సాయం అందజేశారు. ఈ రూపాయలను బుధవారం దోమల శ్రీధర్,ప్రసాద్ లు కామారెడ్డి జిల్లా నుండి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు అందించరు.

## క్రిస్మస్ సందర్భంగా మొక్కలకు నీళ్లు పోస్తున్న వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య



నర్సంపేట డిసెంబర్ 25( తెలంగాణ పత్రిక ప్రతినిధి)వరంగల్ జిల్లా నెక్కొండ మండలం గుండ్రపల్లి గ్రామ వాస్తవ్యులు వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య మాట్లాడుతూ ఈరోజు ఏసుక్రీస్తు జన్మించిన శుభదినం. నేను నాటిన మొక్కలు భవిష్యత్తులో మహా వృక్షాలు కావాలని ప్రజలందరికీ శాంతి సౌభాగ్యాలు కలగాలని భగవంతున్ని వేడుకొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## మృతదేహాన్ని సందర్శించి, బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ప్రతాపరెడ్డి

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 25, (తెలంగాణ పత్రిక):గజ్వేల్ మండల ఎంపీపీ దాసరి అమరావతి శ్యామ్‌మనోహర్ గార్ల అత్తమ్మ దాసరి పోచమ్మ బుధవారం స్వర్గస్తులయ్యారు.విషయం తెలుసుకున్న గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జ్ వంటేరు ప్రతాపరెడ్డి పోచమ్మ మృతదేహాన్ని సందర్శించి, ఎంపీపీ అమరావతి శ్యాం మనోహర్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రఘాడ సానుభూతిని తెలిపారు. పోచమ్మ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతునితో కోరుకున్నారు. ప్రతాపరెడ్డి వెంట గజ్వేల్ మున్సిపల్ కౌన్సిలర్ బొగ్గుల చందు ఉన్నారు.



## రాష్ట్ర స్థాయికి ఎంపికైన క్రీడాకారులు రిపోర్టు చేయాలి

**- జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి కీర్తి రాజ్ వీరు**

నస్పూర్ కలెక్టరేట్, డిసెంబర్ 25 (తెలంగాణ పత్రిక): సి.ఎం. కప్ – 2024 లో భాగంగా రాష్ట్రస్థాయిలో జరగనున్న క్రీడా పోటీలకు జిల్లా స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు రిపోర్ట్ చేయాలని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి కీర్తి రాజ్ వీరు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో నిర్వహించిన పోటీలలో భాగంగా గ్రామ, మండల, మున్సిపల్ స్థాయిలను దాటుకుని జిల్లా స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఈ నెల 27వ తేదీ నుండి రాష్ట్రస్థాయిలో జరగనున్న పోటీలకు ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 26వ తేదీన ఉదయం 9 గంటలకు జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో రిపోర్టు చేయాలని తెలిపారు. జూడో, కబడ్డీ, వాలీబాల్, కిక్ బాక్సింగ్, బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, ఉష, సైక్లింగ్, ఫుట్బాల్ ఉమెన్, హ్యాండ్ బాల్, బాస్కెట్బాల్ క్రీడాంశాలలో జిల్లాస్థాయిలో పాల్గొని రాష్ట్రస్థాయికి ఎంపికైన బాల బాలికలు రిపోర్ట్ చేయాలని, వివిధ క్రీడా సంఘాల కార్యదర్శులు, పి.డి.లు, తల్లిదండ్రులు గమనించాలని, ఇతర వివరములకు 9963539234 నంబర్ లో సంప్రదించాలని తెలిపారు.

## గజ్వేల్ పట్టణంలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ప్రతాపరెడ్డి



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 25, (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో క్రిస్మస్ వేడుకలు బుధవారం వివిధ ప్రాంతాల్లో ఘనంగా జరిగాయి. గజ్వేల్ పట్టణంలో పలుచోట్ల జరిగిన క్రిస్మస్ పండుగ సంబరాలలో ముఖ్య అతిథిగా గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాపరెడ్డి పాల్గొని కేక్ కట్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ ఎన్సీ రాజమౌళి, గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, గజ్వేల్ ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి నాయకులు పాల రమేష్ గౌడ్, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయికి ఎంపికైన క్రీడాకారులు రిపోర్టు చేయాలి

**- జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి కీర్తి రాజ్ వీరు**

నస్పూర్ కలెక్టరేట్, డిసెంబర్ 25 (తెలంగాణ పత్రిక): సి.ఎం. కప్ – 2024 లో భాగంగా రాష్ట్రస్థాయిలో జరగనున్న క్రీడా పోటీలకు జిల్లా స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు రిపోర్ట్ చేయాలని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి కీర్తి రాజ్ వీరు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో నిర్వహించిన పోటీలలో భాగంగా గ్రామ, మండల, మున్సిపల్ స్థాయిలను దాటుకుని జిల్లా స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఈ నెల 27వ తేదీ నుండి రాష్ట్రస్థాయిలో జరగనున్న పోటీలకు ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 26వ తేదీన ఉదయం 9 గంటలకు జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో రిపోర్టు చేయాలని తెలిపారు. జూడో, కబడ్డీ, వాలీబాల్, కిక్ బాక్సింగ్, బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, ఉష, సైక్లింగ్, ఫుట్బాల్ ఉమెన్, హ్యాండ్ బాల్, బాస్కెట్బాల్ క్రీడాంశాలలో జిల్లాస్థాయిలో పాల్గొని రాష్ట్రస్థాయికి ఎంపికైన బాల బాలికలు రిపోర్ట్ చేయాలని, వివిధ క్రీడా సంఘాల కార్యదర్శులు, పి.డి.లు, తల్లిదండ్రులు గమనించాలని, ఇతర వివరములకు 9963539234 నంబర్ లో సంప్రదించాలని తెలిపారు.

## ఇసుక టిప్పర్ పట్టివేత



పోతంగల్ (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 25పోతంగల్ మండలంలోని అక్రమ ఇసుక రవాణా అరికట్టేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందం పెట్రోలింగ్ చేస్తుండగా పోతంగల్ మండల కేంద్రంలోని టీఎస్ 12 యుసి 1197 నంబర్ గల టిప్పర్ ఇసుకతో వెళ్తుండగా పెట్రోలింగ్ ప్రత్యేక బృందం పట్టుకొని కోటగిరి పోలీస్ స్టేషన్ కు భద్రత నిమిత్తం టిప్పర్ తరలించారు.అక్రమ ఇసుక రవాణా చేపడుతున్న టిప్పర్ ట్రాక్టర్ యజమానులను పై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## భక్తిశ్రద్ధలతో ఘనంగా క్రిస్టమస్ వేడుకలు

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 25, (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం మర్కుక్ మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో బుధవారం ఏసుప్రభు జన్మదినంను పురస్కరించుకొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఇండియన్ క్రిస్టియన్ కృసైడ్ చర్చ్ మర్కుక్ లో వేలుగులు విరజిమ్మి, క్రొవ్వొత్తుల కాంతులు, క్రిస్మస్ చెట్లు బాలయేసు జన్మవృత్తాన్ని తెలిపేలా అలంకరించిన పాకలు, సర్వాంగ సుందరంగా ముస్తాబైన చర్చిలు విశ్వాసులతో కిటకిటలాడాయి. గ్రామాలలో చర్చిలలో క్రైస్తవ సోదర సోదరీమనులు క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు.ఏసుప్రభు నామస్మరణతో కేకులు కట్ చేస్తూ ప్రార్థనలు నిర్వహించారు. శాంతి సందేశాలను అందించారు. దీపాల కాంతుల ఆలయ అలంకరణలో చర్చిలు దగదగా మెరిసి పోయాయి. ఈ కార్యక్రమంలో పాస్టర్ మధు సంఘ పెద్దలు బాబు, సత్తయ్య పాల్గొన్నారు.



# వాహనాలకు నిప్పుఅంటించిన గుర్తు తెలియని దుండగులు

**- పిర్యాదు మేరకు ఎస్ఐ హరీష్ కేసు నమోదు చేశారు**





దుబ్బాకప్రతినిధి, డిసెంబర్25(తెలంగాణ పత్రిక):గుర్తు తెలియని వ్యక్తులు వాహనాలకు నిప్పంటించి.. ఆనందం దగ్ధం చేసిన ఘటన అక్బర్ పేట భూంపల్లి మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఉన్నాయి..అక్బర్ పేట భూంపల్లి మండలం వీరరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఆగుల రవి తండ్రి వీరమల్లు వయసు(34) కులము బలిజ వృత్తి ప్రైవేటు టీచర్ గా జీవనం సాగిస్తున్నారు. వారికి టాటా మ్యాజిక్, మారుతి ఈకో కారు కలవు.వాహనాలను రోజు మాదిరిగా ఇంటి పక్కన ఉన్న సీసీ రోడ్డుపై పార్కు చేశారు. మంగళవారం రాత్రి 11 గంటల సమయంలో అట్టి వాహనాలు అక్కడే ఉన్నాయి...అదే రాత్రి 2.30 గంటల ప్రాంతంలో ఫిర్యాది ఇంటి పక్కన వ్యక్తి అమరం రాజు చౌదరి తండ్రి ముత్తయ్య గౌడ్ గట్టిగా అరువగా అట్టి అరుపులు విన్న ఆగులరవి బయటికి వచ్చి చూడగా అతని రెండు వాహనాలు మంటల్లో కాలిపోయాయి. సంఘటనలో టాటా మ్యాజిక్ వాహనం పూర్తిగా కాలిపోగా, మారుతి ఈకో కారు వెనుక భాగం పూర్తిగా కాలిపోయి ఉంది. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు రాత్రి సమయంలో ఆ రెండు వాహనాలకు నిప్పు అంటించవచ్చు అని ఫిర్యాదిదారుడు అనుమానం వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ హరీష్ తెలిపారు.

## ముఖ్యమంత్రిని కలిసిన పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు

## - పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని వినతి.

దుబ్బాక ప్రతినిధి,డిసెంబర్25(తెలంగాణ పత్రిక):పాపన్నపేట మండలం ఏడుపాయల ఆలయానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డికి బుదవారం మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు స్వాగతం పలికి పలు అభివృద్ధి పనులకు రేవంత్ రెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ సంధర్భంగా రఘునందన్ రావు మాట్లాడుతూ మెదక్ అసెంబ్లీకి మంజూరైన మెడికల్ కాలేజీ నిర్మాణానికి 20 ఎకరాల భూమి,రూ. 250 కోట్ల నిధుల మంజూరు చేయాలని, దుబ్బాక నియోజకవర్గంలోని హబ్సిపూర్ చౌరస్తా నుండి దుబ్బాక అంబేద్కర్ చౌరస్తా వరకు 4వేలైన్ రోడ్ నిర్మాణానికి రూ.20 కోట్ల నిధుల మంజూరు చేయాలని శిలాజినగర్ నుండి ఏనుగుర్తి వరకు బొప్పాపూర్ మీదుగా వెళ్ళే రహదారి నిర్మాణానికి రూ. 40 కోట్ల నిధుల మంజూరు చేయాలని ఈ అభివృద్ధి కార్యక్రమాలను త్వరగా అమలు చేయాలని పార్లమెంట్ సభ్యులు ముఖ్యమంత్రిని కోరారు.




## నవోదయ పాఠశాల ఏర్పాటు చెయ్యాలన్న పిఓవైఎన్ సిప తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులు షేక్. జానీ



తుంగతుర్తి నియోజకవర్గ : ప్రతినిధి తెలంగాణ పత్రిక డిసెంబర్ 25: తుంగతుర్తి మండల కేంద్రంలో బుధవారం రోజున పవర్ ఆఫ్ యూట్యూబ్ న్యూస్ చానల్స్ అసోసియేషన్ ఆల్ ఇండియా.. తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులు షేక్ జానీ విలేకరుల సమక్షంలో వారు మాట్లాడుతూ. ఎలాంటి అభివృద్ధికి నోచుకోని మారుమూల ప్రాంతమైన తుంగతుర్తిని అభివృద్ధికి దూరం చేయడం అన్నం పెట్టిన కన్నతల్లిని మోసం చేసినవారు అనిపించుకుంటారని ప్రభుత్వాలు మారినకొద్దీ ఎంతోకొంత ఊరు అభివృద్ధి జరుగుతదని ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్నారని. తుంగతుర్తి గ్రామ ప్రజలు. బతుకు తెరువుకు తమిళనాడు, హైదరాబాదు, పెద్ద పెద్ద పట్టణాలకు ఇంటి కూరగాయలకు సరిపోయే పదివేల జీతాల కొరకు కట్టుకున్న ఇంటిని భార్య పిల్లలను వదిలిపెట్టి వలస వెళుతున్నారు. ఏదో ప్రభుత్వం వచ్చేసి ఊరును బాగు చేస్తదని ఉన్న ఊర్లో భార్య పిల్లలను చూసుకుంటూ బతకవచ్చని నమ్ముకుంటూ ఓట్లు వేసి గెలిపిస్తూ ఉంటే వాళ్లేమో, సంవత్సరాలుగా పింఛన్లు, రైతుబంధు, నీరు, రోడ్లు అనుకుంటూ నిత్యవసరాలు తీర్చుతున్నారే తప్ప గ్రామంలో జీవనోపాధికి ఉపయోగపడే సౌకర్యాలు కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పార్టీలు వీటి మీదనే సంవత్సరాలుగా రాజకీయాలు చేసుకుంటూ వెళుతూ ఉన్నారు. ఊరు బాగుపడాలి అంటే ఒక బస్టాండ్ ఉండాలి, ఒక మార్కెట్ ఉండాలి, మంచి హాస్పిటల్ ఉండాలి, మంచి కాలేజీ ఉండాలి, ప్రతి విద్యార్థి చదువుకోవాలి అనడం కాదు, ప్రతి స్థానిక పౌరుడు ఉన్న ఊరులో బతకాలి అన్నది కావాలి. పదివేల జీతాలకు వలస వెళ్లి కుటుంబాన్ని పోషించి పిల్లలను చదివించడం అన్నది చాలా కష్టం చాలా బాధాకరం, అందుకు తగినట్టుగా ఊరిని అభివృద్ధి పరచాలి అప్పుడే వలస తగ్గుతుంది ఈ విషయం దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన జవహర్ నవోదయ పాఠశాలను తుంగతుర్తికి మంజూర్ చేసినట్లయితే ఒక్క నవోదయ పాఠశాల వలన తుంగతుర్తిలో ఒక పది కుటుంబాలకు ఉపాధి కలుగుతుంది, అంతేకాదు ఆటో వాళ్లకి గిరాకి, ఒక బస్సు ఎగస్ట్రా వస్తుంది, 20 మందికి రూమ్ రెంట్లు కిరాయి మీద జీవనోపాధి కలుగుతుంది, ఇలా చెప్పుకుంటూ పోతే చాలా మందికి ఉపాధి కలుగుతుంది. కాబట్టి ఇక్కడి ప్రాంత ప్రజల నిరుపేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించ గలరని విజ్ఞప్తి చేసుకుంటున్నారు.

## దేశం గర్వించదగ్గ నాయకుడు

# అటల్ బిహారి వాజ్ పేయి..





నిజామాబాద్ (తెలంగాణ పత్రిక)జిల్లా ప్రతినిధి డిసెంబర్: 25 భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన అటల్ బిహారి వాజ్ పేయి శతజయంతి ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొనడం జరిగింది. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతు భారతరత్న స్వతంత్ర సమరయోధులు, క్విట్ ఇండియా ఉద్యమంలో కీలక పాత్ర వహించిన వ్యక్తి అటల్ జీ అని జాతీయ పునరనిర్మాణం కోసం దేశభక్తి పెంపొందించడం కోసం రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ లొ క్రియాశీలకంగా పనిచేసిన వ్యక్తి అని అన్నారు రాజకీయంగా ప్రజల్లో చైతన్యం కోసం దేశ అభివృద్దే లక్షంగా ప్రజా సేవే మార్గంగా ఏర్పాటు చేసిన జన్ సంఘ పార్టీ అధ్యక్షులుగా, తరువాత భారతీయ జనతా పార్టీ ఏర్పాటులో కీలక పాత్ర పోషించి పార్టీ అధ్యక్షులుగా పని చేసి,రెండు ఎంపీ స్థానాలకె పరిమితం ఉన్న పార్టీని ప్రభుత్వం స్వాతహాగా ఏర్పాటు చేసేలాగా కృషి చేసిన గొప్ప రాజనీతి పరుడు అటల్ జీ అని కొనియాడారు. 3 సార్లు భారత ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసి సూపరిపాలన అందించి చరిత్రలో ఎక్కిన నాయకుడు, రాజకీయ భీష్మ పితామహుడు అటల్ జీ అన్నారు. రాజకీయ పార్టీలకు అతితంగా అందరు మెచ్చిన నాయకుడు అటల్ బిహారీ వాజ్‌పేయి గారని అతని నాయకత్వంలో భారతదేశంలో విద్య, వైద్యం మౌలిక సదుపాయాల కల్పనకు బాటలు వేసారని అన్నారు. ఆర్థిక వ్యవస్థ పటిష్టకు ఆనాడు వేసిన పునాది నేడు ఐదవ స్థానంలో భారత్ నిలిచిందని,విదేశాంగా విధానంతో సహా అన్ని రంగాలలో గణనియమైన సంస్కరణలు చూసిందన్నారు పోక్రాన్ –2 అనుపరీక్ష, లాహెూర్ డిక్లరేషన్ వంటి దౌత్య కార్యక్రమాల ద్వారా శాంతిని పెంపొందించడం జరిగిందన్నారు. అటల్ జీ సేవలు గుర్తించిన కేంద్ర ప్రభుత్వం ఆయన జన్మదినం సందర్భంగా సూపరిపాలన దినంగా మనం అధికారికంగా జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు,దింతో ప్రభుత్వం జవాబుతారి తనంతో వ్యవహరించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వాలు, అధికారం వస్తుంటాయి పోతుంటాయి దేశమే మాకు ప్రధానం అన్న అటల్ జీ వ్యాఖ్యలు ఎంతగానో ప్రేరేపించాయి అన్నారు. నేటి యువ తరం, రాజకీయ నాయకులు అందరు అటల్ జీ ని ఆదర్శంగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడిచి, అటల్ జి, అద్వానీ లు కలలు కన్నా జాతీయ పునరనిర్మాణం కోసం అందరు కలిసి పని చేయాలనీ ఆ మహనీయుని జన్మదిననా దేశ పౌరులందరు ఒక ప్రతిజ్ఞ (దీక్ష )తీసుకోవాలన్నారు. అటల్ జీ చిత్రపటానికి ఘనమైన నివాళులు అర్పించడం జరిగింది అనంతరం ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో స్వచ్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది కార్యక్రమంలో భాగంగా మున్సిపాల్ శానిటేషన్ సిబ్బందికి సన్మానం చేసారు అలాగే ఎస్సి మోర్చా ఆధ్వర్యంలో గౌతమ్ నగర్ లోని స్నేహ సొసైటీలో పిల్లలకు పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండల లక్ష్మీనారాయణ, న్యాలం రాజు బిజెపి కార్పొరేటర్లు, మండల అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయికి ఎంపికైన క్రీడాకారులు రిపోర్టు చేయాలి

నస్పూర్ కలెక్టరేట్, డిసెంబర్ 25 (తెలంగాణ పత్రిక): సి.ఎం. కప్ – 2024 లో భాగంగా రాష్ట్రస్థాయిలో జరగనున్న క్రీడా పోటీలకు జిల్లా స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు రిపోర్ట్ చేయాలని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి కీర్తి రాజ్ వీరు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో నిర్వహించిన పోటీలలో భాగంగా గ్రామ, మండల, మున్సిపల్ స్థాయిలను దాటుకుని జిల్లా స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఈ నెల 27వ తేదీ నుండి రాష్ట్రస్థాయిలో జరగనున్న పోటీలకు ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 26వ తేదీన ఉదయం 9 గంటలకు జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో రిపోర్టు చేయాలని తెలిపారు. జూడో, కబడ్డీ, వాలీబాల్, కిక్ బాక్సింగ్, బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, ఉష, సైక్లింగ్, ఫుట్బాల్ ఉమెన్, హ్యాండ్ బాల్, బాస్కెట్బాల్ క్రీడాంశాలలో జిల్లాస్థాయిలో పాల్గొని రాష్ట్రస్థాయికి ఎంపికైన బాల బాలికలు రిపోర్ట్ చేయాలని, వివిధ క్రీడా సంఘాల కార్యదర్శులు, పి.డి.లు, తల్లిదండ్రులు గమనించాలని, ఇతర వివరములకు 9963539234 నంబర్ లో సంప్రదించాలని తెలిపారు.

## యాచారం మండలంలో మాల మహానాడు నూతన కమిటీ ఎన్నిక



యాచారం డిసెంబర్ 25 (తెలంగాణ పత్రిక):–రంగారెడ్డి జిల్లా యాచారం మండల కేంద్రంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు చిక్కుడు గుండాలు,కన్వీనర్ మారయ్య ఆధ్వర్యంలో యాచారం మండల కమిటీ ఎన్నుకోవడం జరిగింది.రాబోవు రోజుల్లో మాలలకు జరగాల్సిన న్యాయం జరగకపోతే ఎస్సీ వర్గీకరణపై తప్పుడు తీర్పులు వెలువడితే సహించేది లేదని,మాలలు అన్ని రంగాలలో ప్రాతినిధ్యం వహించాలని అన్నారు. యాచారం మండల నూతన అధ్యక్షులుగా మండల గోపాల్,కార్యదర్శిగా లకుమాళ్ళ కృష్ణ ను మండలంలోని అన్ని గ్రామాల నాయకుల సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది.ఈ కమిటీ ఎన్నుకున్నందుకు బాధ్యతగా తన యొక్క కర్తవ్యాన్ని నెరవేరుస్తానని అన్ని సమయాల్లో మాలలకు అన్యాయం జరిగితే ముందుండి పోరాడతానని గోపాల్ తెలియజేశారు.ఈ యొక్క కార్యక్రమంలో కో కన్వీనర్లు మల్లేశం,భానుచందర్, రాములు, కృష్ణ,కాశముల యాదయ్య,ధనరాజ్,స్వరూప,శశికళ,సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షునిగా జక్కడి శివ చరణ్ రెడ్డి...



రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, డిసెంబర్ 25,(తెలంగాణ పత్రిక)శేరిలింగంపల్లి : యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికైన జక్కడి శివ చరణ్ రెడ్డి కి హార్దిక శుభాకాంక్షలు తెలియజేసిన శేరిలింగంపల్లి నియోజకవర్గం యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ దొంతిసాయి కిషోర్ ముదిరాజ్..

## మానేపల్లి గ్రామంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



వెల్దుర్తి మండలం డిసెంబర్ 25తెలంగాణ పత్రికమెదక్ జిల్లా వెల్దుర్తి మండలం మానేపల్లి గ్రామంలో బుధవారం క్రిస్మస్ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఏసుక్రీస్తు జన్మదిన సందర్భంగా స్థానిక చర్చి ఆవరణలో ఉదయం నుండి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు, భక్తులకు పాస్టర్లు దినకర్ పాల్, ఆశీర్వచనాలు అందజేశారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి, కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. క్రైస్తవులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారుఈ కార్యక్రమంలో కాసాల పోతిరెడ్డి అందుగులపల్లి శ్రీనివాస్ గౌడ్ ,సుదర్శన్, నవీన్ కుమార్, పాల్గొన్నారు

## సిపిఐ పార్టీ వందేళ్ల ఆవిర్భావ వేడుకలు జయప్రదం చేయండి తొట్ల ప్రభాకర్ గౌడ్

నూతనకల్ డిసెంబర్ 25 (తెలంగాణ పత్రిక)1925 డిసెంబర్ 26 ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని కాన్పూర్ లో ఆవిర్భవించిన సిపిఐ పార్టీ 20 25 డిసెంబర్ 26 నాటికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకోనున్న సిపిఐ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా భూస్వామ్య పెట్టుబడి దారి విధానానికి వ్యతిరేకంగా పోరాటం నిర్వహిస్తున్న సిపిఐ పార్టీ 100 సంవత్సరాలు ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జయప్రదం చేయాలని సిపిఐ మండల పార్టీ కార్యదర్శి తొట్ల ప్రభాకర్ గౌడ్ బుధవారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టజీవుల పక్షాన కార్మిక రైతాంగ హక్కుల కోసం తెలంగాణ సాయుధ పోరాటాలు నిర్వహిస్తూ ఆర్థిక అసమానతలు లేని సోషలిస్టు సమాజం కోసం అనేక త్యాగాలతో నిర్మితమైందని ఆయన అన్నారు. నేడు మండల కేంద్రంలో సిపిఐ 100 సంవత్సరాలు ఆవిర్భావ దినోత్సవం వేడుకలను సందర్భంగా జెండా ఆవిష్కరించనున్నట్లు ఆయన తెలిపారు.

# నిరుపేద తల్లిదండ్రులకు కొంత అండగా

## శ్రీ భక్త మార్కండేయ యువజన స్వచ్ఛంద సేవా సమితి

జగిత్యాల ప్రతినిధి, డిసెంబర్ 25, (తెలంగాణ పత్రిక): ఓదార్చే సాయం కన్నా .. సాయం చేసే చేతులే మిన్న' సూక్తిని ఆదర్శంగా తీసుకొని త్రికరణశుద్ధిగా ఆచరిస్తున్నారు. సేవా కార్యక్రమాలతో పేదల హృదయాల్లో నిలిచిపోతున్నారు. నలుగురికీ స్ఫూర్తినిస్తున్నారు. శ్రీ భక్త మార్కండేయ యువజన స్వచ్ఛంద సేవా సమితి ట్రస్ట్ నిర్వాహకులు. సేవా కార్యక్రమములో భాగంగా ఆడపిల్లల పెండ్లి విషయములో నిరుపేద తల్లిదండ్రులకు అండగా నిలిచి వివాహ కార్యక్రమములో కొంత ఆర్థిక సహాయమును అందించుటకై ఈ స్వచ్ఛంద సేవాసంస్థను నెలకొల్పినామన్నారు. గత కొన్ని సంవత్సరాల నుంచి ఈ సేవ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఇలాగే కొనసాగుతదని నిరుపేదలకు కొంత అండగా ఉంటామని అన్నారు. సేవా కార్యక్రమాలలో భాగంగా బుదవారం రోజున నిరుపేద కుటుంబానికి పెంబట్ల- కొనపూర్ గ్రామం కు చెందిన అంకం భూమయ్య- పద్మల కనిష్ట పుత్రిక వివాహము సందర్భముగాశ్రీ భక్త మార్కండేయ. యువజన స్వచ్ఛంద. సేవా సమితి ద్వారా (10,000) పదివేలు ఆర్థిక సహాయం అందించినారు. గీతా సిల్క్ హౌజ్ అధినేత కస్తూరి జగదీశ్వర్



జ్ఞాపకార్ధము వారి కుమారుడు కస్తూరి శశిధర్ పెండ్లిపట్టుచీరను బహుకరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ భక్త మార్కండేయ. యువజన స్వచ్ఛంద సేవాసమితి వ్యవస్థాపకుడు అకుబత్తిని గౌరీ శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు పద్మ శాలి సేవా సంఘం మాజీ కోశాధికారి మానపురి శ్రీనివాస్, కొక్కుల సుదర్శన్, సంగీత శ్రీనివాస్ కోమాకుల సుదర్శన్, వేముల శంకర్ (పొలాస), పద్మశాలి సేవా సంఘం డైరెక్టర్ జోగ మల్లేశం, మాచర్ల శంకర్, అలుసా దయాకర్, తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ పండుగ సందర్భంగా అయ్యవారిపేట, అపోస్తులకా ప్రార్ధన మందిరంలో పేద కుటుంబాలకు చీరలు స్పాన్సర్ చేసిన. - పాస్టర్ చెరుకూరి జెస్ బాబు, బాపట్ల జిల్లా, ఆంధ్రప్రదేశ్

వాజేడు తెలంగాణ పత్రిక డిసెంబర్ 25.. వాజేడు మండల కేంద్రంలో అయ్యవారిపేట గ్రామంలో ఉన్న అపోస్తులిక ప్రార్ధన మందిరానికి వస్తున్న పేద కుటుంబాలకు బాపట్ల జిల్లా గ్రామ వాసులు పాస్టర్ చెరుకూరి జెసి బాబు గారు క్రిస్మస్ సందర్భంగా పేద కుటుంబాలకు చీరలు స్పాన్సర్ చేయడం జరిగింది. ఈ చీరల పంపిణీ అపోస్తులగా ప్రార్ధన మందిర పాస్టర్ జాన్ మార్క్ గారు శాలి గార్ల ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ. చేరి వచ్చిన ప్రతి ఒక్కరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమానికి సంఘ పెద్దలు విశ్వాసులు పాల్గొనడం జరిగింది



# శక్తిని ప్రసాదించేలా క్రీస్తును ప్రార్థించండి..

## ధరావత్ తండకు రోడ్డు మంజూరు చేయిస్తా.. క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే మురళీ నాయక్



( తెలంగాణ పత్రిక) నెల్లికుదురు డిసెంబర్ 25: మానుకోట నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు తనకు తగిన శక్తిని ప్రసాదించేలా ఏసుక్రీస్తుకు ప్రార్ధన చేయాలని ఎమ్మెల్యే డా. భూక్య మురళి నాయక్ క్రైస్తవుల కు సూచించారు. మండల కేంద్రం నెల్లికుదురు సేయింట్ పీటర్ ఇంటీరియర్ జాప్టిస్ట్ చర్చ్,ధర్మ తండాక్రిస్టమస్ వేడుకల్లో బుధవారం ఎమ్మెల్యే పాల్గొన్నారు. క్రిస్మస్ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ త్వరలోనే ధరావత్ తండాకు రోడ్డు మంజూరు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై చిర్ర రమేష్ బాబు, పాస్టర్లు రాజేంద్ర కుమార్, వాచ్.మహేందర్,కాంగ్రెస్ నాయకులు ప్రభాకర్ గౌడ్,యాదవ రెడ్డి, సత్యపాల్ రెడ్డి,లక్మారెడ్డి,బాలాజీ నాయక్,వెంకటేష్,రాజేష్,అశోక్ ధరావత్ ఆనంద్ క్రైస్తవ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ జిల్లా నేత ఏపూరికి కన్నీటి వీడ్కోలు

## ఘన నివాళులర్పించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి,కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని.



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి డిసెంబర్ 25 (తెలంగాణ పత్రిక) ఇల్లందు : సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గ సభ్యులు, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయసంఘం రాష్ట్ర నాయకులు ఏపూరి బ్రహ్మం (68) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ భుధవారం అయన స్వగృహం ఇల్లందులో మృతిచెందారు. మృతివార్త తెలుసుకున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, ఏఐటియుసి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పశ్య పద్మ తదితరులు ఇల్లందుకు చేరుకున్నారు. పార్టీ కార్యకర్తల సందర్శనార్ధం నియోజకవర్గ కార్యాలయం 'విఠల్ రావు భవన్'లో ఉంచారు. మృతదేహంపై పార్టీ జెండాను, పూలమాలను ఉంచి ఘన నివాళులర్పించిన అనంతరం అంతిమ యాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ ఇల్లందు నియోజకవర్గంలో బలమైన నాయకున్ని కోల్పోయామని, అయన మృతి, ప్రజా, రైతు ఉద్యమాలకు తీరని లోటని అన్నారు. బ్రహ్మం ఆశయాల సాధనకు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తపర్చారు అంతమ యాత్రలో పాల్గొన్న వారిలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సారయ్య, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు మిర్యాల రంగయ్య, బ్రాంచ్ సెక్రెటరీ నజీర్ అహ్మద్,పట్టణ మండల కార్యదర్శిలు బంధం నాగయ్య ఉడత ఐలయ్య, కౌన్సిలర్ రవీందర్,కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండే హనుమంతరావు, ఇల్లందు మున్సిపల్ చైర్మన్ ధమ్మల పాటి వెంకటేశ్వర్లు. వివిధ రాజకీయ పార్టీల నేతలు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కార్యకర్తలు పలువురు సంఘీభావంగా పాల్గొన్నారు.

# భారతరత్న మాజీ ప్రధాని అటల్ బిహారి వాజపేయి శత జయంతి

యాచారం డిసెంబర్ 25 (తెలంగాణ పత్రిక):-భారతీయ జనతా పార్టీ అగ్ర నాయకులు భారత మాజీ ప్రధాని భారతరత్న అటల్ బిహారి వాజపేయి శత జయంతి ఉత్సవాల్లో భాగంగా భారతీయ జనతా యువ మోర్చా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్ వన్నవాడ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో యాచారం మండల కేంద్రంలో ఘనంగా నివాళులర్పించడం జరిగింది. అనంతరం యాచారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి బ్రెడ్ ప్యాకెట్లు,పండ్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ పగడాల శ్రీశైలం,రాష్ట్ర నాయకులు శాంతి కుమార్,జిల్లా ఉపాధ్యక్షులు బీరప్ప,బిజెపి మండల ప్రధాన కార్యదర్శి



నడికుడి కృష్ణ, బి జె వై ఎమ్ మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు,నాయకులు విజయ్ కుమార్,శ్రీధర్ గౌడ్,నరేష్,మల్లేష్,నందు తదితర నాయకులు పాల్గొన్నారు.

# కమ్మ గూడెంలో లూర్దు మాతచర్చిలో ఘనంగా.క్రిస్మస్ వేడుకలు

## ఏసు అనుగ్రహం ప్రజలందరిపై ఉండాలి..ఎమ్మెల్యే కుంభం అనిల్ రెడ్డి



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం. డిసెంబర్ 25 : భువనగిరి నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆకాంక్షించారు. బుధవారం మండల పరిధిలోని కమ్మగూడెం లూర్దమాత చర్చిలో ఫాదర్ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మానవవాళికి ప్రేమ,శాంతిమార్గం చూపిన మహనీయుడు ఏసుక్రీస్తుని,అతడి అనుగ్రహం అందరిపైనా ఉండాలని ప్రార్ధించారు. క్రైస్తవ మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.

అనంతరం క్రైస్తవ సోదరులు ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజు చెరుకు శివయ్య గౌడ్ నాగారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు బెలిదే నాగేశ్వర్ కొండూరు సాయి బత్తిని సహదేవ్ కొండూరుభాస్కర్ ఐటిపాముల రవీందర్ కొంపెల్లి సత్యనారాయణ చలకుర్తి బ్రహ్మచారి ఏం శౌరి ఏం సాగర్ పి అలెగ్జాండర్ పి కార్తిక్ . మాదాసు ఆందోని. స్వరూపరాణి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ప్రదీప్,క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

# సిఎస్ఐ చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు...

## హాజరైన మూడో చైర్మన్ కేశ వేణు...

నిజామాబాద్ ( తెలంగాణ పత్రిక ) జిల్లా ప్రతినిధిడిసెంబర్: 25 ఏసు ప్రభువు బోధనలు ఆయన చూపిన శాంతి, ప్రేమ,సౌభ్రాతృత్వం, సహనమనే గొప్ప లక్షణాలు ఎప్పటికీ ఆచరణీయమని సిఎస్ఐ చర్చ్ రెవరెండ్ సిహెచ్. జార్జ్ అన్నారు. ఈ మేరకు బుధవారం క్రిస్మస్ను పురస్కరించుకొని సి ఎస్ ఐ చర్చి ఆవరణంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలను చేశారు. ఒకరినొకరు కలుసుకొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. చర్చిలో పాల్గొని భక్తిశ్రద్ధలతో ఏసుప్రభు బోధనలను ఫాదర్లు వినిపించగా ఆలకించారు. ఈ సందర్భంగా సిఎస్ఐ చర్చ్ రెవరెండ్ సిహెచ్ జార్జ్ మాట్లాడుతూ.. యేసు క్రీస్తు పుట్టిన రోజును ప్రపంచ ప్రజలు జరుపుకునే ప్రత్యేకమైన పండుగని,యేసు క్రీస్తు పుట్టిన రోజు ప్రజలందరికీ సంతోషం కలగజేసే ప్రపంచ పండగ అని అన్నారు. నుడా చైర్మన్ కేశవేణు క్రిస్మస్ వేడుకల సందర్భంగా మొదటి సర్వీస్కు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రేమ భావాన్ని, సేవా, క్షమా గుణాన్ని బోధించిన ఏసుక్రీస్తు జన్మదినం క్రైస్తవులకు పవిత్ర దినంతో పాటు ప్రపంచవ్యాప్తంగా సంతోషక రంగా నిర్వహిం చుకునే పండుగ క్రిస్మస్ అని తెలియజేశారు. ఏసుక్రీస్తు సూచించిన మంచి మార్గంలో ప్రజలు నడవాలని సుఖ సంతోషాలతో జీవించాలని కలిసిమెలిసి పండుగలు చేసుకోవాలని సూచించారు. అందుకే ఏసుక్రీస్తు అందరికీ ప్రభువు అని బోధ చేశారు. అనంతరం సిఎస్ఐ చర్చి పాస్టర్లు, చర్చి కమిటీ సభ్యులు, నుడా చైర్మన్ కేశవేణు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రత్నాకర్ లు కలిసి చర్చ్ ఆవరణంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి జిల్లా ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఎస్ఐ చర్చ్ పాస్టర్లు రెవరెండ్ ప్రకాష్, రెవరెండ్ కృపాకర్, పాస్టరేట్ సెక్రటరీ సుధీర్ ప్రకాష రావు, పాస్టరేట్



స్టీవార్డ్ జయప్రసాద్, పాస్టర్ ఎయిట్ ట్రెజరర్ పవన్ కుమార్, పాస్టరేట్ ప్రాపర్టీ సెక్రటరీ సంజు జార్జ్, పాస్టర్ రేట్ ఉమెన్ సెక్రటరీ మేరీ జార్జ్, పాస్టర్ ఎయిట్ యూత్ సెక్రటరీ ప్రసన్న కుమార్,కేశవేణు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రత్నాకర్ లు కలిసి చర్చ్ ఆవరణంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి జిల్లా ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఎస్ఐ చర్చ్ పాస్టర్లు రెవరెండ్ ప్రకాష్, రెవరెండ్ కృపాకర్, పాస్టరేట్ సెక్రటరీ సుధీర్ ప్రకాష రావు, పాస్టరేట్ స్టీవార్డ్ జయప్రసాద్, పాస్టర్ ఎయిట్ ట్రెజరర్ పవన్ కుమార్, పాస్టరేట్ ప్రాపర్టీ సెక్రటరీ సంజు జార్జ్, పాస్టర్ రేట్ ఉమెన్ సెక్రటరీ మేరీ జార్జ్, పాస్టర్ ఎయిట్ యూత్ సెక్రటరీ ప్రసన్న కుమార్, చర్చ్ స్టీవార్డ్ ప్రశాంత్ వినోద్ కుమార్, పాస్టరేట్ సండే స్కూల్ సెక్రటరీ రవి జవన్ తోపాటు చర్చి కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో క్రిస్టియన్ సోదరీ సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీస్తు ఆశించిన శాంతియుత లోక నిర్మాణంకోసం కృషి చేద్దాం

## రామవరం సిఎస్ఐ చర్చిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూనంనేని



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి డిసెంబర్ 25 (తెలంగాణ పత్రిక):కొత్తగూడెం: అహింసా, నీతి, సత్యం, ధర్మ గుణాలతో జీవించాలనే యేసుక్రీస్తు బోధనలు సర్వమానవాళికి ఆచరణీయమని, అయన ఆశించిన లోక నిర్మాణంకోసం అందరూ పాటుపడాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. యేసుక్రీస్తు జన్మదినం క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని బుధవారం కొత్తగూడెం పట్టణం, పరిసర గ్రామాల్లోని సీఎస్ఐ, ఆర్సిఎమ్, బెతానీయ, పెంతికోస్తు తదితర చర్చీల్లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో అయన పాల్గొన్నారు. క్రిస్మస్ కేక్కు కట్ చేసి క్రైస్తవ కుటుంబాలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ సర్వమతాలు మంచినే బోధిస్తాయని, అన్ని మతాల గమ్యం సమాజంలో శాంతిని నెలకొల్పడం, మానవ సంబంధాలను మెరుగుపర్చడం కోసమేనని అన్నారు. పండుగ సందర్భంగా క్రైస్తవ కుటుంబాలు పేదలకు తమవంతు సహకారం అందించి పండుగ ఉత్సవాల్లో భాగస్వామ్యం చేయడం, కులమతాలకతీతంగా అందరికి చర్చీలకు ఆహ్వానించి మతసామరస్యాన్ని చాటడం అభినందనీయమని ఇలాంటి ఆచారాన్ని భవిష్యత్తులో కొనసాగించాలని కోరారు. కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టి పబ్బం గడుపుకోవాలని ప్రయత్నిస్తున్న రాజాకీయ అసాంఘిక శక్తులపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సమాజంలో శాంతిని నెలకొల్పేందుకు దోహదపడుతున్న చర్చీల అభివృద్ధికోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా నిధులు మంజూరు చేసేవిదంగా కృషి చేస్తానని తెలిపారు. చర్చీల పాస్టర్ల సంక్షేమ కోసం ప్రత్యేక సంక్షేమ పథకాలు ప్రకటించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉత్సవాలకు ఆహ్వానించిన చర్చికమిటీ సభ్యులకు ఆయన అభినందనలు తెలిపారు. కూనంనేని వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, సిపిఐ నాయకులు కంచర్ల జమలయ్య, మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యులు యాకూబ్, నేరెళ్ల రమేష్, రామవరం సిఎస్ఐ చర్చి కమిటీ సభ్యులు ఉర్సు సుదర్శన్,భాస్కర్, కొచ్చర్ల ప్రసాద్, సుధాకర్, శశికాంత్ తదితరులు పాల్గొన్నారు.

# యువత యేసు చూపిన సన్మార్గం లో నడవాలి

హన్మకొండ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 25(తెలంగాణ పత్రిక)పశ్చిమ నియోజకవర్గం కాజిపేట్ మండలం 47వ డివిజన్ డీజిల్ కాలనీ భవాని నగర్ లో ఇమ్మానియేల్ ప్రేయర్ గాస్పల్ చర్చ్ పాస్టర్ శ్రవణ్ కుమార్ వర కుమారి ఆవరణలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరిగాయి. ఏసుక్రీస్తు లోక రక్షకుడని మోక్షమునకు ఏకైక మార్గమని దైవ జనులు ప్రబోధించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి ప్రసంగిస్తూ ఈనాటి యువత మద్య పానానికి బానిసలై జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని ఫేస్ బుక్, వాట్సప్, ట్విట్టర్లలో మాని బాధ్యత కలిగిన పౌరులుగా భక్తులుగా తయారవ్వాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ మందిరానికి వచ్చి శాంతితో ఉండాలని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. మాజీ కౌన్సిలర్ చించు చంద్రయ్య, మాజీ కార్పొరేటర్ తొట్ల రాజు యాదవ్, 47 డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ సందెల విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావుల




విద్యాసాగర్ చిన్న, కుర్ల మోహన్, వస్కుల శీను, అర్జున్ బిల్లా రవి, డివిజన్ అధ్యక్షులు వసు కుల నాగరాజు, మాచర్ల శేఖర్, మరియు చర్చి కమిటీ సభ్యులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప మహాపడి పూజ



గంగాధర డిసెంబర్ 25 (తెలంగాణ పత్రిక) :గంగాధర మండలం గర్శకుర్తి గ్రాము%శీ%లో కల్వకోట సవిత శ్రీనివాస్ రావు గురుస్వామి 33 వ శభరిమళ యాత్ర సందర్భంగా బ్రహ్మ శ్రీ సంకేసుల భరత్ శర్మ గురుస్వామీ వారి ఆధ్వర్యంలో అయ్యప్ప మహాపడి పూజ ను వారి గృహం నందు ఘనంగా నిర్వహించారు. అష్టోత్తర నామాలతో పంచాఅమృతాలతో స్వామి వారికీ అభిషేకం చేసారు. దివ్య పాడునేట్టబడికి శాస్త్రో పెతంగా పూజలు నిర్వహించి శ్రీ స్వామియే శరణం అయ్యప్ప శరణు గోస తో కన్నెస్వాముల పెటయీతుల్లి ఆడుతూ గురుస్వాముల భజన పాటల మధ్య మహా పడి పూజను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో అయ్యప్ప స్వాములు భక్తులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఏసుక్రీస్తు బోధనలు సకల మానవాళికి మార్గదర్శకం

## రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల

భద్రాద్రికొత్తగూడెం ప్రతినిధి డిసెంబర్ 25 (తెలంగాణ పత్రిక) పాల్వంచ : ఏసుక్రీస్తు చేసిన బోధనలే ప్రపంచంలోని సకల మానవాళికి మార్గదర్శకమని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. క్రిస్టమస్ పర్వదినం సందర్భంగా క్రైస్తవ సోదరులకు కొత్వాల శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం పాల్వంచ మండల పరిధిలోని అంబేద్కర్ నగర్ ఫాస్టర్ జాన్ విల్సన్ మెర్సీ సువార్త చర్చిలో క్రైస్తవులను కలుసుకొని శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా చర్చి ఫాస్టర్ దయాకర్ ఆధ్వర్యంలో కొత్వాల ను శాలువాతో సన్మానించి, కేక్ కట్ చేయించారు. శనగ నాగయ్య, వాడపల్లి సంజీవరావు, ప్రభాకర్, సుష్మ పాల్గొన్నారు. ఆర్ సి ఎం చర్చి ఆధ్వర్యంలో.. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీనివాస కాలనీలో గల చర్చిలో లిఫాదర్ విజయరావు, సిస్టర్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహింవచ్చారు. ఈ సందర్భంగా కొత్వాల ను శాలువాతో సత్కరించి, కేక్ కట్ చేయించారు. చర్చి ఆధ్వర్యంలో.. కేటీపీ ఎస్ కాలనీలోని సి ఎస్ ఐ చర్చిలో ఫాదర్ సేనం రాజు ఆధ్వర్యంలో



జరిగిన ప్రార్థనల్లో కొత్వాల ఆశీర్వాదం పొందారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ ఎన్ని కష్టాలు ఎదురైనా శాంతి మార్గంలోనే పయనించాలని క్రీస్తు బోధించారన్నారు. ప్రేమ, కరుణ, దయ వంటి విషయాలను ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో అలవర్చుకోవాలన్నారు. ఏసు ప్రభువు దీవెనలు ప్రతి ఒక్కరికి లభించాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వై .వెంకటేశ్వర్లు, పైడిపల్లి మహేష్, కందుకూరి రాము, దారా చిరంజీవి, మహ్మద్ అబ్దుల్, అజిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ యూత్ క్లబ్ నూతన భవనాన్ని
# ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక డిసెంబర్ 25 తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ఆదర్శ యూత్ క్లబ్ నూతన భవనాన్ని బుధవారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు.అనంతరం నూతన క్లబ్ లో ఉన్నటువంటి వివేకానందుని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వివేకానందుని ఆదర్శంగా తీసుకుని పనిచేస్తే అక్రమాలకు చెక్ పెట్టవచ్చని తెలియజేశారు.గత ప్రభుత్వం మండలంలో ఉన్న ప్రభుత్వ భూమిని బిఆర్ఎస్ పార్టీ లీడర్లు అలాగే పేదల భూములను రాబందులుగా లాక్కున్నారని గత పది సంవత్సరాలు గంజాయి, అక్రమ భూ దందాలు ఎక్కువ దోపిడి జరిగిందని, తంగళ్ళపల్లి మండలంలో ఇందిరమ్మ ఇండ్లను ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీలోనే భూ పంపిణీ జరిగిందని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షాన పనిచేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాసులు ప్రభుత్వ భూముల సర్వేకు శ్రీకారం చుట్టారని ప్రభుత్వ భూములు తీసుకున్నట్లయితే ప్రభుత్వ పథకాలు ఇంప్లిమెంట్ చేయడానికి వీలుంటుందని గత పది సంవత్సరాల్లో బిఆర్ఎస్ నాయకులు చట్టాలను తమ చుట్టాలుగా మార్చుకుని ప్రభుత్వ భూములు దోచుకున్నారని లావన్ అసెండ్డ్ భూములన్ని బిఆర్ఎస్ ఖాతాలోకి వెళ్ళాయని రైతుబంధు డబ్బులను రాబందుల దోచుకున్నారని కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల పక్షాన నిలబడి వారికి అండగా ఉంటుందని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో గ్రంధాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వేముల స్వరూప తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ (టోని), క్లబ్బు పాలకవర్గం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీస్తు మార్గంలో పయనించాలి

## సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ అసోసియేషన్ అధ్యక్షులుపంతంగి వీరాస్వామి గౌడ్



సూర్యాపేట,డిసెంబర్25 (తెలంగాణ పత్రిక) ప్రతి ఒక్కరు సమాజంలో శాంతి, ప్రేమ, కరుణ స్థాపన కు ప్రభువైన ఏసుక్రీస్తు మార్గంలో పయనించాలని సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్ర%శీ%లో ఆ యూనియన్ పట్టణ అధ్యక్షులు జలగం సత్యం గౌడ్ నివాసం లో జరిగిన క్రిస్మస్ వేడుకలకు హాజరై జలగం సత్యం గౌడ్ కు సాల్వతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్టింగ్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడా రు. క్రీస్తు మార్గాన్ని అనుసరించేదు%శీ%కు ప్రపంచంలో ఎన్నో దేశాల్లో ప్రజలు క్రిస్మస్ వేడుకలు జరుపుతున్నారని వివరించారు. ప్రతి ఒక్కరు క్రీస్తు ను ఆదర్శం గా తీసుకొని ఆకలితో ఉన్నా పేదల ఆకలి తీర్చేలా ప్రేమ కరుణ తో సేవ కార్యక్రమాలు చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో రియల్ ఎస్టేట్ పట్టణ అధ్యక్షుడు జలగల సత్యం గౌడ్ జిల్లా గౌరవ సలహాదారుడు దేవత కిషన్ నాయక్ జిల్లా జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాసరెడ్డి జిల్లా కోశాధికారి పాల సైదులు పట్టణ గౌరవ సలహాదారుడు మాది రెడ్డి గోపాల్ రెడ్డి పట్టణ ఉపాధ్యక్షుడు కదారి అంజయ్య గౌడ్ పట్టణ కార్యదర్శి పట్టేటి కిరణ్ ఆకుల మారయ్య గౌడ్ ఐతగాని మల్లయ్య గౌడ్ జిల్లా కార్యదర్శి మండాది గోవర్ధన్ గౌడ్ బుర్ర శ్రీనివాస్ గౌడ్ బుర్ర సరస్వతి జలగం రజిని జలగం స్రవంతి జలగం రమేష్ జలగం కిరణ్ గుణగంటి శారద రాపర్తి జానయ్య దండి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ భారత్ మిషన్ 2.0 లో పీర్జాదిగూడ
# మున్సిపల్ కార్పొరేషన్‌కు అరుదైన అవార్డ్


AAETI
CERTIFICATE
OF APPRECIATION
THE CHANGEMAKERS' CONCLAVE 2024
India Habitat Centre, New Delhi | 19th December 2024
This is to recognize the commitment demonstrated by
Peerzadiguda Municipal Corporation
Telangana
to promote sustainable Solid Waste Management practices under Swachh Bharat Mission (SBM) 2.0 with capacity building support from Centre for Science and Environment (CSE) at the Anil Agrawal Environment Training Institute (AAETI) as THE CHANGEMAKER in building sustainable environment.
with best wishes
Sunita Narain
Director General

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 25 (తెలంగాణ పత్రిక):మేయర్ డా. అమర్ సింగ్ నేతృత్వంలోని పీర్జాదిగూడ మునిసిపల్ కార్పొరేషన్‌కు స్వచ్ఛ్ భారత్ మిషన్ 2.0లో మరో అవార్డ్ సుస్థిర సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ పద్ధతులను ప్రోత్సహించి,సుస్థిర వాతావరణాన్ని నిర్మించడంలో గేమ్ ఛేంజర్ గా నిలిచిన పీర్జాదిగూడ మున్సిపాలిటీ స్థిరమైన ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ పద్ధతులను ప్రోత్సహించడంలో పీఎంసీ గొప్ప పనితీరుని కనబరిచింది పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని ఏర్పాటు చెయ్యడంలో ఇటువంటి కార్యక్రమాలు కీలకమైనవి స్వచ్ఛమైన ప్రకృతి నిర్మాణాన్ని ఏర్పాటు చెయ్యడానికి ఇతర మునిసిపాలిటీలు కూడా అనుసరించడానికి ఒక నమూనాగా పీర్జాదిగూడ మున్సిపాల్ కార్పొరేషన్ నిలిచింది ఈ క్లీన్ ఇండియా మిషన్ అనేది దేశవ్యాప్తంగా పారిశుద్ధ్యం, పరిశుభ్రతను మెరుగుపరచడానికి భారత ప్రభుత్వం ప్రారంభించిన కార్యక్రమం. స్థిరమైన ఘన వ్యర్థాల నిర్వహణపై దృష్టి పెట్టడం చాలా ముఖ్యం, ఎందుకంటే ఇది వ్యర్థాలను పారవేసే సమస్యలను పరిష్కరించడమే కాకుండా పర్యావరణ స్థిరత్వంతో పాటు ప్రజారోగ్యాన్ని మెరుగుపరచడానికి ఎంతగానో ఉపయోగపడుతుంది. ఇలాంటి ప్రయత్నాలు మెరుగైన వ్యర్థాల విభజన, కంపోస్టింగ్, రీసైక్లింగ్, పల్లపు వ్యర్థాల తగ్గింపుకు దారితీస్తాయి, ఇలాంటి కార్యక్రమాలు వల్ల స్థిరమైన పట్టణ వాతావరణానికి ఏర్పాటుకు దోహదం చేస్తుంది. ఇలాటి గుర్తింపు పొందిన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్‌కు పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు అభినందనలు తెలియజేశారు ప్రజా ఆరోగ్యం మరియు ప్రకృతి పరిరక్షణ విషయంలో మేయర్ అమర్ సింగ్ కృషి అభినందనీయం మేయర్ అమర్ సింగ్:– ఈ అవార్డు సాధించడం లో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది పనితీరుని ప్రశంసించిన మేయర్ అమర్ సింగ్ ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ%ొ% ఇది కేవలం నా ఒక్కరి కృషి వల్ల మాత్రమే వచ్చిన గుర్తింపు కాదని ఇందులో మా మున్సిపాలిటీ సిబ్బంది, అధికారుల పనితీరు ఉందన్నారు ముఖ్యంగా మా పీర్జాదిగూడ ప్రజల సహకారం మరువలేనిదన్నారు

## ఆర్మూర్ మండలంలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి..






నిజామాబాద్ తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి డిసెంబర్: 25: క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం ఆర్మూర్ నియోజకవర్గంలో పలు చర్చీల్లో జరిగిన వేడుకల్లో బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ పాల్గొన్నారు. నందిపేట్ మండలం వెల్మల్ గ్రామంలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని క్రైస్తవ సోదర, సోదరీమణులందరికీ క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపడమేకాక క్రైస్తవ సోదరులతో కలిసి పర్వదినాన్ని పంచుకున్నారు. ఆలూర్ మండల కేంద్రంలో ఆలూర్ మినిస్ట్రీస్ చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని క్రైస్తవ సోదర, సోదరీమణులందరికీ క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆర్మూర్ మండలం ఖానాపూర్ శివారులో గల దహించు అగ్ని చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని క్రైస్తవ సోదర, సోదరీమణులతో కలిసి క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. ఆత్మీయులు ఆనంద్ పాస్టర్ పెర్కిట్ బైపాస్ లో నూతనంగా నిర్మించిన రూపాంతర ప్రార్థన మందిరం చర్చి లో జరిగిన క్రిస్మస్ వేడుకలకు జీవన్ రెడ్డి హాజరయ్యారు. నందిపేట్ మండల కేంద్రంలో జుడా చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని క్రైస్తవ సోదర, సోదరీమణులందరికీ క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు నందిపేట్ మండల కేంద్రంలో సీయోను చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని క్రైస్తవ సోదర, సోదరీమణులందరికీ క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు

## భారతరత్న అటుల్ బిహారి వాజ్ పేయి శత జయంతి వేడుకలు



నూతనకల్ డిసెంబర్ 25(తెలంగాణ పత్రిక )నూతనకల్ మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ భారతరత్న అటల్ బిహారీ వాజ్పేయి గారి శతాజయంతి ఉత్సవాలు మరియు జన్మదినం శుభాకాంక్షలు కేక్ కట్ చేసి అనంతరం వారు చేసిన సేవలను స్మరించు కొన్నారు.దేశంలో సుపరిపాలన జరిపిన నాయకుడు వాజ్పేయి, దేశ రాజకీయాలు, మరియు నైతిక విలువలకు పట్టం కట్టారు.కావున ప్రభుత్వం వారికి భారతరత్న బిరుదు ప్రభుత్వం సత్కరించింది.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుని ఆధ్వర్యంలో కేక్ కట్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాదిరి మధుసూదన్ రెడ్డి, కప్పల హనుమంతు గౌడ్,మారగాని ముత్తయ్య, బండపల్లి సురేందర్, చందుపట్ల సుధాకర్, సూరారపు సురేందర్,జక్కుల ఉప్పలయ్య,గుణగంటి లింగయ్య గౌడ్ ఉడుగుల దశరథ, జిల్లా శ్రీనివాస్ కొత్తపెల్లి అనంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులు ఆధ్వర్యంలో క్రీస్తు జన్మదిన వేడుకలు



అశ్వారావుపేట టౌన్ డిసెంబర్ 25 (తెలంగాణ పత్రిక )నారాయణపురం పంచాయతీలోఉన్న గ్రామాల్లో నారాయణపురం ఎస్సీ కాలనీ పెంచుకులపాడు నెమలి పేట 6 గ్రామాల్లో ఉన్న పాస్టర్లకు శాలువాతో సత్కరించి పాస్టర్లని వారి కుటుంబాల సత్కరించి క్రీస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నా మడకం ఆంధ్రయ్య కుటుంబ సభ్యులు. మరియు కాంగ్రెస్ కార్యకర్తలు పరిటాల సందీప్ చందా సతీష్ మరియు పెద్దపూడి సత్యవతి చంద మహేష్ కుకటి రామారావు యాదగిరి రామారావు కురెళ్ళ ఎల్లేసు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో అతిపెద్ద అండర్‌పాస్

హైదరాబాద్, : ప్రపంచ పటంలో హైదరాబాద్‌కు ఉన్న స్థానం ప్రత్యేకం. హైదరాబాద్ కూడా రోజురోజుకూ అదే స్థాయిలో పేరుప్రఖ్యాతలు సాధిస్తోంది. అలాగే.. అదే స్థాయిలో విస్తరిస్తోంది కూడా. పల్లెల నుంచి నిత్యం మహానగరానికి వలసలు పెరుగుతూనే ఉన్నాయి. సిటీ జనాభా ఏటా అమాంతం పెరుగుతోంది. అయితే.. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా జీహెచ్ఎంసీ సైతం సదుపాయాలు కల్పిస్తోంది. సరికొత్త పద్ధతులను అవలంబిస్తోంది. ప్రజలకు ఇబ్బందులు రాకుండా వినూత్న ప్రయోగాలకు దిగుతోంది. ఇప్పటికే నగర ప్రజల కోసం మెట్రోను, ఫ్లై ఓవర్లను అందుబాటులోకి తీసుకు రాగా.. మరో కొత్త ఆలోచనకు తెరతీసింది.హైదరాబాద్ అంటేనే ట్రాఫిక్ కష్టాలు. ఇక వర్షాకాలం వచ్చిందంటే ఆఫీసు నుంచి ఇంటికి వెళ్లాలంటే పెద్ద టాస్క్. రోజురోజుకూ పెరుగుతున్న జనాభాతోపాటే వాహనాల సంఖ్య కూడా పెరుగుతూనే ఉంది. గంటల తరబడి వాహనదారులు ట్రాఫిక్‌లో చుక్కలు చూస్తునారు. ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టేందుకు ఇప్పటికే మెట్రోను అందుబాటులోకి తీసుకొచ్చారు. పలు కొత్త ఫ్లై ఓవర్లను సైతం నిర్మించారు. అయినప్పటికీ ప్రజలకు ఇంకా పూర్తిస్థాయిలో ట్రాఫిక్ కష్టాలు తొలగలేదు. ఇంకా పెరుగుతూనే ఉన్నాయి తప్పితే ఏమాత్రం తగ్గలేదు.నగర ప్రజలకు శాశ్వత ఉపశమనం కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం మరో కొత్త ఆలోచన చేసింది. ఓఆర్ఆర్ అవతల వైపు అభివృద్ధి పరుగులు పెడుతున్న మహానగరంలో ట్రాఫిక్ బాధలు లేకుండా చేయడానికి రేవంత్ సర్కార్ ఈ దిశగా అద్భుత ఆలోచన చేసింది. అందులో భాగంగా హైదరాబాద్‌లో అతిపెద్ద అండర్‌పాస్ నిర్మించాలని నిర్ణయించింది. ట్రాఫిక్ ఎక్కువగా ఉండే ఏరియాల్లో ఈ అండర్‌పాస్‌లు నిర్మించాలని సంకల్పించింది. ఇందులో భాగంగా కేబీఆర్ పార్క్ సమీపంలో నిర్మించనున్నారు. అలాగే.. ఐటీ కారిడార్‌ను, ఇటు సికింద్రాబాద్‌ను కలిపే ఈ ప్రాంతంలో నిత్యం వేలాది సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. దీంతో ఇక్కడ ఫుల్ ట్రాఫిక్ జామ్ ఏర్పడుతోంది.హైదరాబాద్‌లోనే అతిపెద్ద అండర్‌పాస్‌గా దీనిని నిర్మించనున్నారు. దీని నిర్మాణం వల్ల కేబీఆర్ పార్క్ చుట్టూ సిగ్నల్ అనేది లేకుండా ప్రయాణం సాగించవచ్చు. జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 45 నుంచి కేబీఆర్ పార్క్ మెయిన్ గేటు వైపు సుమారు 740 మీటర్ల వరకు అతిపెద్ద అండర్ పాస్ నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఈ అండర్ పాస్ కనుక అందుబాటులోకి వస్తే ఐటీ కారిడార్, ఫిల్మ్‌నగర్ వైపు నుంచి వచ్చే వాహనాలకు ప్రయాణం ఈజీ కానుంది. ఇలా కేబీఆర్ చుట్టూ 7 అండర్ పాస్‌లు నిర్మించాలని నిర్ణయం తీసుకున్నారు. కేబీఆర్ పార్క్ మెయిన్ గేట్ చౌరస్తా వద్ద రూ.192 కోట్లతో రెండు అండర్ పాస్‌లు, ఓ ఫ్లైఓవర్ నిర్మాణాన్ని ప్రతిపాదించారు. దీని వల్ల యూసుఫ్‌గూడ నుంచి వచ్చే వాహనాలు జూబ్లీ చెక్ పోస్ట్ వైపు మళ్లింపబడుతాయి. అదేవిధంగా జూబ్లీ చెక్ పోస్టు నుంచి వచ్చే వాహనాలు ఫ్రీ లెఫ్ట్ ద్వారా యూసుఫ్ గూడ, క్యాన్సర్ హాస్పిటల్ వైపు వెళ్లాల్సిన వాహనాలు అండర్ పాస్ ద్వారా వెళ్లొచ్చు.

# మచ్చర్ల లిఫ్టు కేసీఆర్ గిఫ్ట్

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి డిసెంబర్: 25 మందికి పుట్టినోళ్లు మావోళ్లు అన్నట్లుంది కాంగ్రెస్ తీరు కాంగ్రెస్, బీజేపీలు ఆర్మూర్ పాలిట అష్టదరిద్రాలు గెలిచిన బీజేపీ ఎమ్మెల్యే తెచ్చిన నిధులు నిల్ ఓడిన కాంగ్రెస్ నేత అవినీతి ఫుల్ ఆర్మూర్ నియోజకవర్గ అభివృద్ధి నిల్ బీఆర్ఎస్ హయాంలోనే లిఫ్టుల మంజూరు. కాంగ్రెస్, బీజేపీ చేసింది శూన్యం. లిఫ్టుల పనులు వేగవంతం చేయాలి. లేకుంటే మేమే వెంటాడి చేయిస్తాం మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డ రైతుల చిరకాల వాంఛ అయిన మచ్చర్ల లిఫ్టు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన గిఫ్ట్ అని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు,ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి అన్నారు. మచ్చర్ల లిఫ్టు పనులను బుధవారం పరిశీలించిన జీవన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఆర్మూర్ నియోజక వర్గానికి మంజూరైన మూడు కొత్త లిఫ్టులు బీఆర్ఎస్ ఇచ్చినవేనని స్పష్టం చేశారు. మచ్చర్ల, జోధ్ పూర్, కుద్వాన్ పూర్ గ్రామాల రైతులకు చెందిన 2,860 ఎకరాల భూమిని సాగులోకి తెచ్చేందుకు మచ్చర్ల లిఫ్టుకు రూ.40కోట్లు, ఫత్తేపూర్, చేపూర్, సుర్బిర్యాల్ లిఫ్టుకు రూ.110కోట్లు, చిక్లీ–గుంజిలీ లిఫ్టుకు రూ.89కోట్లను తానే మంజూరు చేయించానని జీవన్ రెడ్డి తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో మంజూరైందనే అక్కసుతో మచ్చర్ల లిఫ్ట్ పనులను గత ఏడాదిగా చేపట్టడం లేదని ఆయన ఆరోపించారు. పైగా కాంగ్రెస్ నాయకులు మందికి పుట్టినోళ్లు మావాళ్లే అన్న చందంగా బీఆర్ఎస్ హయాంలో మంజూరైన లిఫ్టులను కూడా తామే మంజూరు చేయించామని చెప్పుకుంటూ తిరుగుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. తాను రెండవ దఫా ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే మచ్చర్ల లిఫ్టుకు రూ.40కోట్లు మంజూరు అయ్యాయని, నిధులకు సంబంధించిన జీవో కూడా వచ్చి టెండర్ల ప్రక్రియ కూడా పూర్తయి కాంట్రాక్టర్ తో అగ్రిమెంట్ కూడా జరిగిందని జీవన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ లిఫ్ట్ బీఆర్ఎస్ హయాంలో వచ్చిందనే అక్కసుతో ఏడాది కాలంగా పనులు చేపట్టకపోవడం విచారకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బీజేపీలు ఆర్మూర్ పాలిట అష్టదరిద్రాలుగా మారాయని ఆయన మండిపడ్డారు. గెలిచిన బీజేపీ ఎమ్మెల్యే తెచ్చిన నిధులు నిల్ అని, ఓడిన కాంగ్రెస్ నేత అవినీతి ఫుల్ అని, ఈ రెండు పార్టీల పుణ్యమా అని ఆర్మూర్ నియోజకవర్గ అభివృద్ధి కిల్ అని ఆయన ధ్వజమెత్తారు. ఆర్మూర్ నియోజకవర్గానికి బీఆర్ఎస్ హయాం స్వర్ణ యుగమని, కాంగ్రెస్, బీజేపీ లు రాతి యుగం తెచ్చాయని ఆయన విమర్శించారు. కాంగ్రెస్, బీజేపీ చేసింది శూన్యమన్నారు. ఇప్పటికైనా ఆర్మూర్ నియోజకవర్గ అభివృద్ధి పట్ల శ్రద్ధ పెట్టాలని,లిఫ్టుల పనులు వేగవంతం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.లేకుంటే తామే వెంటాడి చేయిస్తామని హెచ్చరించారు. ఆర్మూర్ నియోజకవర్గ అభివృద్ధి విషయంలో రాజీ పడే ప్రసక్తేలేదని, కాంగ్రెస్,బీజేపీ లని వెంటాడి తీరుతామని జీవన్ రెడ్డి స్పష్టం చేశారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు



జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి(డిసెంబర్ 25) జహీరాబాద్ నియోజకవర్గంలోని కుప్పనగర్ గ్రామంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు ఈ వేడుకల్లో చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ పాల్గొన్నారు కలిసి దేవుని ప్రార్థనలో పాల్గొన్నారు క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని బ్రదర్ సామెల్ గారు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు

## నిధులు మంజూరు చేయాలి


భువనగిరి :గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అసంపూర్తిగా నిలిచిపోయి న మూసీ కాల్వలకు నిధులు మంజూరు చేసి భువనగిరి నియోజకవర్గానికి సాగునీరు అందించాలని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డిని కోరారు. నియోజకవర్గ పరిధిలో అసంపూర్తిగా నిలిచిన బునాదిగాని, పిలాయిపల్లి, ధర్మారెడ్డి కాల్వలకు నిధులు మంజూరు చేసి ఈ ప్రాంత రైతులకు సాగు నీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా చిన్నేరు వాగుపై వడపర్తి, అనాజీపురం, బొల్లేపల్లి, మాదారం వద్ద నాలుగు చెక్‌డ్యాంల నిర్మాణాలకు కూడా నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా మైన ర్ ఇరిగేషన్ ఈఎన్‌సీ చంద్రశేఖర్, డిప్యూటీ ఈఎన్‌సీ శ్రీ నివాసను ఎమ్మెల్యే కుంభం కలిసి బొల్లేపల్లి, బీమలింగం, అలినగర్ కాల్వల అభివృద్ధిపై చర్చించారు.

## అధికార పార్టీ నాయకుడి భూ బాగోతం
## ఎకరంన్నర భూమి కబ్జాకు యత్నం



ఎల్లారెడ్డి పేట మండలం తెలంగాణ పత్రిక డిసెంబర్ 25: మండలంలోనిరాచర్ల బొప్పపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రచర్ల గొల్లపల్లి గ్రామానికి చెందిన మర్రి నారాయణ రెడ్డి అనే మార్కెట్ కమిటీ డైరెక్టర్ అదే గ్రామం లో గల సంఘం చెరువులో గల ఎకరం ముప్పై గుంటల భూమి అక్రమిస్తున్నా దని తెలిసింది.గత ఏడాది వేసవి కాలంలో సంఘం చెరువులో నీళ్ళు ఎండిపోవడంతో ఫ్రంట్ బ్లేడ్ సహాయంతో మడ్లు అచ్చు కట్టుకుని చెరువులోకి ప్రస్తుతం నీళ్ళు రావడంతో సేద్యం చేయాలని మార్కెట్ కమిటీ డైరెక్టర్ మర్రి నారాయణ రెడ్డి సాగు చేసి నాటు వేయాలని చూస్తున్నాడని రైతులు దిశకు తెలిపారు.గొల్లపల్లి గ్రామం లో గల గాలం చెరువును అక్రమిస్తున్నాడని తనను నానా దుర్భష లాడాడని మర్రి దేవా రెడ్డి అనే రైతు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గోగురి శ్రీనివాస్ రెడ్డి పై మంగళవారం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ కు మర్రి దేవారెడ్డి పిర్యాదు చేశారు.ఆయన పిర్యాదు మేరకు బుదవారం స్థానిక ఎస్.ఐ రమాకాంత్ ను విచారణ చేయాలని ఆదేశించగా స్థానిక ఎస్.ఐ రమాకాంత్ గోగురి శ్రీనివాస్ రెడ్డి నీ పోలీస్ స్టేషన్ కు పిలిపించి పెద్దూరి సాలయ్య,జిల్లా కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మర్రి శ్రీనివాస్ రెడ్డి,బుగ్గ కృష్ణ మూర్తి శర్మ సమక్షంలో ఎస్.ఐ విచారణ జరిపినట్లు సమాచారం.ఓ అధికార పార్టీ నాయకుడు బూ కబ్జా ఆరోపణలు ఎల్లారెడ్డి పేట మండలంలో తెరపైకి రావడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## 2025 నూతన సంవత్సర ఎల్ఐసి డైరీ మరియు క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కూనంనేని



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి డిసెంబర్ 25 (తెలంగాణ పత్రిక)కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం శేషగిరి భవన్ లో 2025 నూతన సంవత్సర (లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్) ఎల్ఐసి డైరీ మరియు క్యాలెండర్ ను ఆవిష్కరించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, సిపిఐ మహిళా సమైక్య జిల్లా కోశాధికారి,ఎల్ఐసి అడ్వైసర్ ఎస్.కె షాహిన్, సిపిఐ జిల్లా నాయకులు మునిగడప వెంకన్న, గనిగల వీరస్వామి, మహమ్మద్ జహీద్, జానీ బాయ్ , చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.